

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

రాజమహేంద్రవరం f : fb.com/vaartha

PUBLISHED FROM RAJAHMUNDRY, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

23-10-2022 ఆదివారం సంపుటి : 28 సంచిక : 263, పేజీలు : 10+4 వెల : 8.00


ఇటలీ మొదటి మహిళా ప్రధానిగా జార్జియామెలోని

సునాక్‌కు 100 మంది ఎంపీల మద్దతు

5లో



## నింగిలోకి మార్క్-3

### ఒకేసారి 36 యుకె ఉపగ్రహాల ప్రయోగం

### ప్రపంచ అంతరిక్ష వాణిజ్యరంగంలోకి భారత్

**పర్వతరెడ్డి శ్రీనివాసులురెడ్డి / శ్రీహరికోట**

సాధారణంగా ఉదయం పూట సూర్యుడు ఉదయిస్తాడు. అయితే ఆదివారం అర్ధరాత్రి ఈ దృశ్యం ఆవిష్కృతమైంది. భారత కాలమానం ప్రకారం 12 గంటల 7 నిమిషాల 40 సెకన్లకు మన తెలుగునేల శ్రీహరికోట నుంచి అతి బరువైన ఉపగ్రహ వాహక ప్రయోగ నౌక అంతరిక్షానికి దూసుకెళ్లింది. షార్‌లోని సెకండ్ లాంచ్ ప్యాడ్ నుంచి శాస్త్రవేత్తలు దీన్ని ప్రయోగించారు. సరిగ్గా 24 గంటల కౌంట్‌డౌన్ నిర్విఘ్నంగా పూర్తి చేసుకుంది. ప్రపంచ వాణిజ్య తీరాలకు భారత్ విజయగర్వంతో మెరిసి పోయేలా ఈ రాకెట్ ప్రయాణం కొనసాగింది. భూమికి 601 కిలోమీటర్ల లోఎర్త్‌ఆర్బిట్‌లో లండన్‌కుచెందిన వన్‌వెబ్‌కంపెనీవారి 36 కమ్యూనికేషన్ ≫2

# సంక్షేమంపై అప్రమత్తం

### క్షేత్ర స్థాయిలో అధికారుల పర్యటనలు

### 'గడపగడపకు'లో పనుల పూర్తికి చర్యలు

### వ్యవసాయ సంస్కరణలపై నిరంతర పర్యవేక్షణ: సిఎం జగన్



**విజయవాడ, అక్టోబరు22, ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రజాసంక్షేమ పథకాలు అమలు విషయంలో అధికారుల నిరంతర పర్యవేక్షణ కచ్చితంగా ఉండాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి కీలకాదేశాలు జారీ చేసారు. అర్హులైన లబ్దిదారులకు సంక్షేమ పథకాలు అందుకుంటే, అందుబాటులోకి తేవాలన్నారు. వార్డు, గ్రామ సచివాలయాలకు రూ. 20లక్షలు నిధులు కేటాయిస్తున్నట్లు తెలిపారు. గడప, గడపకు కార్యక్రమం ద్వారా ప్రజలనుంచి లభించిన ఫీడ్ బ్యాక్ ద్వారా అభివృద్ధి పనులకు ఈనిధులు వ్యయం చేయాలన్నారు. మురుగునీటి పారుదల వ్యవస్థ మెరుగుదల, ప్రతి ఇంటి మంచినీటి సరఫరా సదుపాయాలను కల్పించాలన్నారు. గ్రామ సచివాలయ వ్యవస్థలో అలసత్వం, అవినీతికి తావివ్వకూడదన్నారు. ప్రభుత్వ వ్యవస్థలో పనితీరుపై జిల్లా కలెక్టర్లు నిరంతరం పర్యవేక్షించాలన్నారు. కచ్చితంగా అధికారులు క్షేత్రస్థాయిలో ప్రభుత్వ వ్యవస్థలపై పర్యవేక్షణ కలిగివుండాలన్నారు.

ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలపై సీఎం జగన్ నిరంతరం అధికారులను ఆరా తీసుకున్నారు. సమాచారశాఖ ద్వారా లభించిన సమాచారాన్ని అనుసరించి సీఎం జగన్ అధికారులనుంచి అప్డేట్ సమాచారాన్ని తీసుకుంటున్నారు. ఈ సందర్భంగా ఆయన అధికారులకు మార్గదర్శనం చేస్తూ ప్రజలకు అందించే సేవలకు సంబంధించి ఇచ్చిన టైం లైన్‌లోనే పనిచేయాలన్నారు. వారానికి రెండు సార్లు కలెక్టరు, నాలుగు సార్లు జాయింట్ కలెక్టర్లు గ్రామ సచివాలయాలను సందర్శించాలన్నారు. నెలకు రెండు పార్లు హెచ్‌వోడీలు, సెక్రటరీలు, గ్రామ సచివాలయాలకు వెళ్లాలన్నారు. 200మందితో ఇప్పటికే కాల్‌సెంటరు ఏర్పాటు చేసామన్నారు.

ఎప్పటి కప్పుడు గ్రామ సచివాలయాల్లో సేవలను ఈ కాల్‌సెంటరు పర్యవేక్షిస్తుందని సిఎం జగన్ స్పష్టంచేసారు. నాడు, నేడు పాఠశాలల్లో తొమ్మిది అంశాలతో పాటు కిచెన్‌ను కుడా జత చేసామన్నారు. ఈ పది అంశాలకు సంబంధించి ఇకపై స్కూళ్లు తెరిచే సమయానికి అప్రమత్తంగా ఉండాలన్నారు. రెండో మన బడి. నాడు, నేడు పనుల్లో నాణ్యతపైన కలెక్టర్లు, జెసీలు పర్యవేక్షించాలన్నారు. 1085 టాయిలెట్లుపై స్లాబులు వేయాల్సి వుందన్నారు. వాటిని కుడా పూర్తి చేయాలని సూచించారు. 55,607 అంగన్‌వాడీ కేంద్రాల్లో కుడా కుడా నాడు, నేడు కింద వసతులు ఏర్పాట్లు వేగంగా ఏర్పాటు చేయాలన్నారు. అద్దెభవానాల్లోఉన్న అంగన్‌వాడీ కేంద్రాలను సొంత భవనాల్లో మార్చే విషయంలో శ్రద్ధ ≫2



## 75 వేలమందికి నియామక పత్రాలు

### 10 లక్షల పోస్టుల మేళాను ప్రారంభించిన ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ:** ప్రధానమంత్రి నరేంద్రమోడీ శనివారం 'రోజ్‌గార్ మేళ్లాను ప్రారంభించారు. ఈ మేళాలో భాగంగా 10 లక్షల పోస్టులను భర్తీ చేస్తామని ప్రధాని ప్రకటించిన విషయం తెలిసిందే. అందులో భాగంగా దేశవ్యాప్తంగా ప్రభుత్వ ఉద్యోగాలకు ఎంపికైన 75 వేలమందికి ప్రధాని నియామక పత్రాలను ఎలక్ట్రానిక్ విధానంలో అందజేశారు. ఈ సందర్భంగా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రధాని ప్రసంగించారు.

ఉపాధి కల్పన, స్వయం ఉపాధి కోసం కేంద్ర ప్రభుత్వం చేపట్టిన చర్యల్లో ఇదో కీలక మైలురాయి అని ప్రధాని అన్నారు. యువతకు అత్యధిక ఉద్యోగాల కల్పనకు కేంద్ర ప్రభుత్వం అనేక విధాలుగా కృషిచేస్తోందని ప్రధాని అన్నారు. యువతను దేశానికి గొప్ప బలంగా తన ≫2

### ప్రపంచ వారసత్వ సంపదగా

# ధవళేశ్వరం

### బ్యారేజీ గుర్తింపు మనందరికీ గర్వకారణం

### ఐసిఐడి అవార్డు స్వీకరణ బహిరంగ సభలో రాష్ట్ర జలవనరులశాఖ మంత్రి అంబటి రాంబాబు, మంత్రి తానేటి వనిత, ఎంపి భరత్, ఎమ్మెల్యే జక్కంపూడి రాజా



శనివారం ధవళేశ్వరం బ్యారేజి వద్ద జరిగిన బహిరంగసభలో ప్రసంగిస్తున్న మంత్రి అంబటి

**ధవళేశ్వరం, అక్టోబరు 22, ప్రభాతవార్త :** ప్రపంచ వారసత్వ సంపదగా ధవళేశ్వరం బ్యారేజీ గుర్తింపు మనందరికీ గర్వకారణమని రాష్ట్ర జలవనరులశాఖా మంత్రి అంబటి రాంబాబు, జిల్లా ఇంచార్జి మంత్రి సిహెచ్ వేణుగోపాల్, హోంమంత్రి తానేటి వనితలు పేర్కొన్నారు. శనివారం స్థానిక ధవళేశ్వరం బ్యారేజీ ప్రాంతంలో ఐసిఐడి అవార్డు స్వీకరణ అనంతరం బహిరంగ సభను ఏర్పాటు చేశారు. ఈ సభకు ఎమ్మెల్యే జక్కంపూడి రాజా అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా మంత్రులు అంబటి, సిహెచ్ వేణుగోపాల్, తానేటి వనిత, స్పెషల్ కలెక్టర్ పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు ప్రవీణ్ ఆదిత్య, ఇతర అధికారులు, రైతులు హాజరయ్యారు. ముందుగా మంత్రులు స్థానిక ప్రజా ప్రతినిధులు స్థానిక బ్యారేజీవద్ద ఉన్న సర్ ఆర్థర్ కాటన్ దొర, స్వర్గీయ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం గోదావరి నదికి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర జలవనరులశాఖా మంత్రి అంబటి రాంబాబు మాట్లాడారు.

కరువు కాటకాలతో ఈ ప్రాంతం అల్లాడుతుంటే 1847లో బ్రిటీష్ ప్రభుత్వం కాటన్ దొరను ఇక్కడ అధ్యయనం చెయ్యడం కోసం పంపించడం జరిగిందన్నారు. ఆనాడు సర్ ఆర్థర్ కాటన్ దొర బ్యారేజీ నిర్మాణం పనులు చేపట్టి పూర్తి చెయ్యడం ద్వారా నేడు కూడా ఇక్కడి ప్రజలు గుండెల్లో చిరస్థాయిగా నిలిచారన్నారు. ఇదే సందర్భంలో మరో వ్యక్తిని గుర్తు చేసుకోవాల్సి ఉందన్నారు. ఆయన డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి అని పోలవరం ప్రాజెక్టు పనులు ప్రారంభించడం జరిగిందన్నారు. ఆనాడు కాటన్ మహాశయుడు నిర్మించిన ప్రాజెక్టు 100 ఏళ్లు దాటి ఇక్కడి ప్రాంతం సస్యశ్యామలం అవ్వడంతో ప్రపంచ వారసత్వ సంపదగా గుర్తింపు రావడం జరిగిందని తెలిపారు. వైఎస్ రాజశేఖరరెడ్డి పులిచింతల ప్రాజెక్టు నిర్మాణం చేపట్టి పూర్తి చేశారన్నారు. రెండు కోట్ల సిఎస్ఆర్ నిధులతో కాటన్ బ్యారేజీ రహదారి పనులు పూర్తి చెయ్యడం జరుగుతుందన్నారు. కాటన్ మ్యూజియంను కూడా అభివృద్ధి చేసే చర్యలు తీసుకుంటామన్నారు. ఐసిఐడి ఆధ్వర్యంలో ప్రపంచ హెరిటేజ్ స్ట్రక్చర్ కార్యక్రమం భారతదేశంలో జరుగుతుండగా, ఆ కార్యక్రమం విశాఖపట్నంలో నిర్వహించడం జరుగుతోందని మంత్రిఅన్నారు.

మంత్రి తానేటి వనిత మాట్లాడుతూ కాటన్ బ్యారేజీ నిర్మాణం వల్ల ఉభయ గోదావరి జిల్లాలు అన్నపూర్ణగా ప్రత్యేక గుర్తింపు పొందడం జరిగిందన్నారు. రెండు పంటలు పండే దిశగా బ్యారేజీ నిర్మాణం చేపట్టడం జరిగిందన్నారు. బ్యారేజీపై రహదారిని పూర్తి స్థాయిలో అభివృద్ధి చేసేందుకు మరిన్ని నిధులు ఇవ్వాలని కోరారు. కాటన్ బ్యారేజీ గొప్పతనం గుర్తించి అవార్డు రావడం ప్రపంచ వ్యాప్తంగా మరింత ఆనందంగా ≫2

## కేంద్రాన్ని ప్రశ్నించే దమ్ము జగన్ సర్కార్‌కు లేదు

### ఎపిలో బిజెపికి నూకలైనా రావు: పిసిసి చీఫ్ శైలజానాథ్

**అనంతపురం, అక్టోబర్ 22 ప్రభాతవార్త బ్యూరో:** రాష్ట్ర సమస్యలపై కేంద్ర ప్రభుత్వంని ప్రశ్నించే దమ్ము, ధైర్యం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వానికిలేదని ఏపిసిసిఅధ్యక్షుడు డా.సాకే శైలజానాథ్ ధ్వజమెత్తారు. శనివారం అనంతపురం జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ప్రెస్‌మీట్‌నిర్వహించారు. ఈ కార్యక్రమం డిసిసి అధ్యక్షులు బండ్లపల్లి ప్రతాప్‌రెడ్డి అధ్యక్షతన జరిగింది. పిసిసిఅధ్యక్షులు శైలజానాథ్ మాట్లాడుతూ.. రాహుల్ గాంధీ పాదయాత్ర మనకు నాలుగు విషయాన్ని సూచిస్తుందన్నారు. గమనించండి ఈ దేశం ప్రమాదంలో పడింది. ఈదేశ రాజ్యాంగం ప్రమాదంలో పడింది. ప్రభుత్వ సంస్థలు ప్రమాదంలో పడ్డాయి. దేశ ప్రజల ఆస్తులు కూడా తమవి కాకుండా పోయిన రోజు చూస్తున్నాం. ఈ రాష్ట్రాన్ని పరిపాలిస్తున్నది బిజెపి పార్టీ అని మా నాయకుడు రాహుల్ గాంధీ స్పష్టంగా చెప్పారన్నారు. అధికార, ప్రతిపక్ష పార్టీలు రాష్ట్రానికి జరిగిన అన్యాయాన్ని అడిగే ధైర్యం కూడా చేయటం లేదన్నారు. రాజరిక వ్యవస్థ అంతానికి కాంగ్రెస్ పార్టీ పోరాడింది. కానీ ఈరోజు ఢిల్లీలో ఒక రాజు రాష్ట్రంలో ఒక రాజు వారి చెప్పింది పోలీసు వారికి వేదం. రాష్ట్రానికి జరిగిన అన్యాయాన్ని కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించే ధైర్యం వీరికి లేదు. ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా 10 సంవత్సరాలు కావాలని ఇస్తామని చెప్పిన బిజెపి పెద్దమనుషులు ఎక్కడికి పోయారు సిగ్గు లేకుండా ఏ మొహం పెట్టుకుని మాట్లాడుతారు. ఈ రాష్ట్రంలో బిజెపి పార్టీకి నూకలు కాదు కదా మంచి నీళ్లు కూడా ముట్టవు. ఈ రాష్ట్ర బిజెపి నాయకులకు అంత యోగ్యత ఉంటే విశాఖపట్నం ఉక్కు కర్మాగారాన్ని ప్రైవేటీకరణ చేయకుండా ఆపమనిచెప్పండి. అమరావతి రాజధాని ప్రకటించమని చెప్పండన్నారు.



శనివారం మీడియాతో మాట్లాడుతున్న శైలజానాథ్



## కాంగ్రెస్‌కు పూర్వ వైభవం తథ్యం

### కర్నూలు జిల్లాలో రాహుల్ పాదయాత్రలో పాల్గొన్న టిఎస్ఆర్

**కర్నూలు, అక్టోబరు 22, ప్రభాతవార్త బ్యూరో :** భారత్ జోడోయాత్రలో భాగంగా జాతీయ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు రాహుల్‌గాంధీని కేంద్ర మాజీ మంత్రి డా.టి సుబ్బరామిరెడ్డి కలిశారు. భారత్ జోడో యాత్ర ఏపిలోని కర్నూలు జిల్లాలో ఇటీవల దిగ్విజయంగా పూర్తి చేసుకుని కర్ణాటకలో అడుగు పెట్టారు. కర్నూల్‌లో పర్యటించిన సందర్భంగా ఆయనను కేంద్ర మాజీ మంత్రి, కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ శాశ్వత ఆహ్వానితులు డా.టి సుబ్బరామిరెడ్డి కలిశారు.

ఈ సందర్భంగా టిఎస్సార్ మాట్లాడుతూ భారత్ జోడో యాత్రలో రాహుల్‌గాంధీకి జనం బ్రహ్మరథం పడుతున్నారని అన్నారు. కర్నూల్ జిల్లాలోకూడా విశేష స్పందన కనిపించిందన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో కీలక అభివృద్ధి అంశాలపై కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉన్నందున రాష్ట్రంలో కాంగ్రెస్‌కు పూర్వవైభవం వస్తుందనే ఆశాభావాన్ని టిఎస్సార్ వ్యక్తం చేశారు. మర్యాదపూర్వకంగా కలుసుకున్న టిఎస్సార్ శాలువాతో రాహుల్‌ని సత్కరించారు. పార్టీలో సీనియర్ నాయకుడిగా తనకంటూ ఓ ప్రత్యేకత కలిగిఉన్న సుబ్బరామిరెడ్డిని రాహుల్‌గాంధీ ఈ సందర్భంగా ఆప్యాయంగా పలకరించారు.

## అమరావతే గెలుస్తుంది

### - చంద్రబాబు నాయుడు



**మంగళగిరి, అక్టోబరు 22, ప్రభాతవార్త :** ఏడేళ్ల క్రితం ఇదే రోజున ఉద్దండ్రాయునిపాలెంలో ప్రధాని నరేంద్ర మోడీ చేతుల మీదుగా ప్రజా రాజధాని అమరావతికి శంకుస్థాపన జరిగింది. కనీసం వెయ్యేళ్ల పాటు తెలుగుజాతి గుండెచప్పుడుగా అమరావతి నగరం నిలుస్తుందని ఆనాడు అందరం ఆకాంక్షించాం, పాలకుల తుగ్లక్ ఆలో చనల కారణంగా అంతా నాశనం అయ్యింది. అమరావతి అంటే 28వేలమంది రైతుల త్యాగం, కోట్లమంది సంకల్పం ప్రాంతాలకు అతీతంగా ఆంధ్రులు అమరావతిని తమకు గర్వకారణంగా భావించారు. ఎన్నికల ముందు అమరావతిని స్వాగతించిన వ్యక్తి...అధికారంలోనికి రాగానే మాట మార్చి మోసం చేశాడు. అమరావతి రైతుల మహాపాదయాత్రపై వైఎస్సార్సీ కుతంత్రాలు సాగవు, ఆంధ్రుల రాజధాని అమరాతే. అమరావతి మళ్లీ ఊపిరి పోసుకుంటుంది. 5కోట్ల ఆంధ్రుల ఆకాంక్ష నెరవేరుతుంది. నిజం, న్యాయం, త్యాగం, సంకల్పం ఉన్న అమరావతే నిలుస్తుంది, అమరావతే గెలుస్తుంది. ఇదే ఫైనల్, అని నారా చంద్రబాబు నాయుడు ట్విట్టర్ ద్వారా ప్రకటించారు.

## ఇద్దరు మావోయిస్టు దళ సభ్యులు అరెస్ట్

**చింతూరు, అక్టోబరు 22, ప్రభాతవార్త :** అల్లూరి సీతారామరాజు జిల్లా చింతూరు మండలం పోలీస్ స్టేషన్ పరిధిలో పుంగ్ గుట్ట శివారు అటవీ ప్రాంతంలో మావోయిస్టు పార్టీకి చెందిన ఏరియా కమిటీ సభ్యుడు మరియు శబరి ఏరియాల మిలిషియా కమాండర్ అయిన ముచ్చిక బుద్ర అలియాస్ సంతోష్, సంతు మరియు కొవ్వాసి, మణికుమార్‌లను పోలీసులు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా శనివారం చింతూరు పోలీస్ సబ్ డివిజన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఓఎస్‌డీ కృష్ణకాంత్ మాట్లాడుతూ మావోయిస్టు కార్యకలాపాలు అరికట్టడంలో భాగంగా స్టేట్ స్పెషల్ పోలీస్ పార్టీ మరియు సిఆర్పీఎఫ్ సిబ్బంది ముందస్తు సమాచారం మేరకు పొంగుట గ్రామ శివారు అటవీప్రాంతంలో నిర్వహిస్తు ండగా అనుమానితులుగా అడవిలో తిరుగుతూ ముందు పాతరలు అమర్చేందుకు ప్రయత్నిస్తున్నారు.

## ఇక్కట్లు దాటి గట్టెక్కుతున్న ధాన్యం



### ఇక వర్షాలు రాకపోతే కష్టం ఫలించినట్లే

### నవంబర్ 3 నుండి ధాన్యం కొనుగోలు

### ఖరీఫ్‌లో 6.11 లక్షల మెట్రిక్ టన్నుల సేకరణ

**నరసాపురం- ప్రభాతవార్త :** మూడు వరదలు ముప్పుతిప్పలు పెట్టిన వర్షాలు పొంగి ప్రవహించిన మురుగు కాలువలు గట్లు తెగి మీదపడ్డ పంటకాలువలు మురుగుకాలువలు వీటన్నిటిని తట్టుకుని రైతు కష్టానికి అండగా నిలవాలని ఎంతోకొంత ధాన్యలక్ష్మి కరుణించింది. ఉమ్మడి పశ్చిమగోదావరిజిల్లాల్లో దాదాపు 10 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని ఈ ఖరీఫ్‌లో సేకరించాలని సర్కారు లక్ష్యంగాపెట్టుకుంది. ఇందుకోసం గోనెసంచులు సిద్ధంచేస్తోంది. గతంలోవలె కాకుండా ఎంతోకొంత దళారులను తగ్గించి రైతు భరోసా కేంద్రాల ద్వారా ధాన్యాన్ని సేకరించాలని ఈ రెండు జిల్లాల్లోనూ దాదాపు 500 కొనుగోలు కేంద్రాలను కూడా ఏర్పాటుచేస్తోంది. తీరప్రాంతంలో కాకుండా ఎగువప్రాంతంలో ధాన్యం ఇప్పటికే నెమ్మదిగా గట్టుకుచేరుతోంది. ముదురు ఆకుమడులు ముగ్గడంతో బరకానికి చేరింది. పలుమండలాల్లో ఎగరపోతలు ప్రారంభించారు. పశ్చిమగోదావరి జిల్లాలో 2022 ఖరీఫ్ సీజన్‌లో 5.41 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం ఉత్పత్తి చేయడానికి అంచనా వేసారు. అయితే వాతావరణం అనుకూలించకపోవడంతో 3.61 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించడానికి లక్ష్యంగా పెట్టుకున్నారు. జిల్లాలో 90 లక్షల గోనె సంచులు అవసరం కాగా ఎంఎల్ఎస్ పాయింట్ల వద్ద 5లక్షల 30 వేలు, మిల్లర్ల వద్ద 35 లక్షలు గోనె సంచులను అందుబాటులో ఉంచారు.

ఆర్‌బికెలకు అనుసంధానంగా తూకం కేంద్రాలను గుర్తించి ఇప్పటికే మ్యాపింగ్ పూర్తిచేసారు. 296 ఆర్‌బికెలకు 204 మిల్లులను అనుసంధానం చేస్తూ మ్యాపింగ్ పూర్తిచేయడం జరిగింది. ధాన్యం రవాణాకు 236 వాహనాలు అవసరం అవుతాయని అంచనావేసారు. ఖరీఫ్ సీజన్‌లో రైతుల నుండి ధాన్యం కొనుగోలుకు ఎటువంటి ఇబ్బంది లేకుండా తగిన కార్యాచరణను చేపట్టారు. మద్దత్తు ధర సాధారణ రకం క్వింటాకు రూ.2040లు, ఎ-గ్రేడ్ ధాన్యానికి రూ.2060లుగా రేటును నిర్ధారించారు.

కేవలం ధాన్యం కొనుగోలు చేయడమే కాకుండా బియ్యాన్ని కూడా ఇతర ప్రాంతాలకు ఎగుమతి చేయడానికి తగిన మార్గాలను కూడా ఈసారి అన్వేషిస్తున్నారు. ధాన్యం కొనుగోలు విషయంలో ఇప్పటికే జిల్లాకలెక్టర్ పి. ప్రశాంతి, పౌర సరఫరాల శాఖ మేనేజింగ్ డైరెక్టర్ జి. వీరపాండ్యన్ పర్యటించి అటు అధికారులకు ఇటు మిల్లర్లతోనూ అవగాహన సదస్సులు కూడా జరుపుతున్నారు.

## పవన్ కళ్యాణ్‌పై మహిళా కమిషన్ అసహనం


### చర్యలు తీసుకొంటామన్న చైర్‌పర్సన్

3లో

# జిఎస్ఎల్‌వి మార్క్3 రాకెట్ ప్రయోగం ఎంతో ప్రత్యేకం

## భవిష్యత్‌లో భారత్ నుంచి మరిన్ని కమర్షియల్ ప్రయోగాలు: ఇస్రో ఛైర్మన్ ఎస్.సోమనాథ్

**శ్రీహరికోట (తడ), అక్టోబరు 22 ప్రభాతవార్త:** శ్రీహరికోట నుంచి ప్రయోగిస్తున్న జీఎస్ఎల్‌వీ మార్క్3 రాకెట్ ప్రయోగం ఎంతో ప్రత్యేకత కలిగి ఉందని, ఇది ప్రతిష్టాత్మకమని భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ ఛైర్మన్ ఎస్.సోమనాథ్ పేర్కొన్నారు. శనివారం అర్ధరాత్రి రాకెట్ ప్రయోగానికి ముందు సమీపంలోని సూళ్లూరుపేటలో ఉన్న శ్రీచెంగాళమ్మ ఆలయంలో ఆయన రాకెట్ ప్రయోగం విజయవంతం కావాలని కోరుతూ పూజలు చేశారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ ఇస్రో ఇప్పటిదాకా ప్రయోగించిన అన్ని తరహా రాకెట్లలోనూ మార్క్3 అతిపెద్ద రాకెట్‌గా చెప్పారు. యూకేకు చెందిన వన్‌వెబ్ ఇండియా వారి 36 ఉపగ్రహాలను అంతరిక్షంలోకి మోసుకెళ్లనున్న జీఎస్ఎల్‌వీ మార్క్3ని ఎల్‌వీఎం3 ఎం2గా ప్రయోగిస్తున్నామన్నారు. ఈ తరహా రాకెట్‌ను 2004నుంచి ఇస్రో అభివృద్ధి చేసిందని చెప్పారు. పీఎస్ఎల్‌వీ, జీఎస్ఎల్‌వీ రాకెట్ల కన్నా భిన్నమైన మార్క్3 రాకెట్‌లో ఇప్పటికి జరిపిన నాలుగు ప్రయోగాలు సక్సెస్ సాధించాయని సోమనాథ్ గుర్తు చేశారు. అందులో చంద్రయాన్2 కూడా ఉందని ఆయన అన్నారు. శనివారం అర్ధరాత్రి 12 గంటల 7 నిమిషాల 40 సెకన్లకు జరిగే రాకెట్ ప్రయోగం ద్వారా ఒకేసారి 36 విదేశీ ఉపగ్రహాలను ప్రయోగిస్తున్నామని, ఇదే విధంగా మరో రాకెట్‌ను రూపొందించి వన్‌వెబ్ ఇండియా వారివే ఇంకో 36 ఉపగ్రహాలను వచ్చే ఏడాది ప్రథమార్థంలో ప్రయోగిస్తామని ఆయన చెప్పారు. కమర్షియల్ శాటిలైట్ల ప్రయోగాల వల్ల ఇస్రోకు ఏమాత్రం ఆదాయం వస్తోందని ప్రశ్నించగా, అది కమర్షియల్ అరేంజ్‌మెంట్ అంటూ నవ్వుతూ సమాధానం దాటవేశారు.



సూళ్లూరుపేటలో శ్రీచెంగాళమ్మకు పూజలు చేస్తున్న ఇస్రో ఛైర్మన్ సోమనాథ్

**వచ్చే నెలలోనే పీఎస్ఎల్‌వీ ప్రయోగం**

నవంబర్ నెలలో పిఎస్ఎల్‌వి సీ-54 రాకెట్ ప్రయోగం షార్ నుంచి జరుపుతున్నామని ఇస్రో ఛైర్మన్ సోమనాథ్ వెల్లడించారు. ఈ రాకెట్ ద్వారా నావిగేషన్ అవసరాల కోసం ఓషన్ శాట్-3 ఉపగ్రహంతో పాటు భూటాన్, ఇస్రో సంయుక్తంగా తయారు చేసిన ఇంకో ఉపగ్రహం, మరో నాలుగు కమర్షియల్ శాటిలైట్లను ప్రయోగిస్తున్నట్లు ఆయన చెప్పారు. పిఎస్ఎల్‌వీ రాకెట్‌కు సంబంధించి షార్‌లో చివరి ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. డిసెంబర్‌లో ఎస్ఎస్ఎల్‌వీ రాకెట్ ప్రయోగం ఉంటుందని సోమనాథ్ చెప్పారు. ఇటీవల ప్రయోగించిన తొలి ఎస్ఎస్ఎల్‌వీ ఆశించిన విధంగా విజయవంతం కాలేదని, ఇదే తరహా మరో రాకెట్‌ను రూపొందించి డిసెంబర్‌లో ప్రయోగిస్తున్నామన్నారు. భవిష్యత్‌లో అతిపెద్ద ప్రయోగాలకు, కమర్షియల్ లాభాలకు జీఎస్ఎల్‌వీ మార్క్3 రాకెట్ ప్రయోగపడుతుందని, చంద్రయాన్-3, మానవ రహిత, మానవ సహిత గగన్‌యాన్‌ల ప్రయోగానికి ఈతరహా రాకెట్లనే ఉపయోగిస్తామన్నారు. అయితే ఆదిత్య ఎల్-1 ఉపగ్రహ ప్రయోగానికి మాత్రం పీఎస్ఎల్‌వీ రాకెట్‌ను ఎంచుకున్నట్లు ఇస్రో ఛైర్మన్ తెలిపారు.

**శ్రీహరికోటలో అందరూ ఆసక్తిగా...**

అర్ధరాత్రి రాకెట్ ప్రయోగం కావడంతో షార్ అంతా సందడి నెలకొంది. శ్రీహరికోటలోని రెండవ ప్రయోగ వేదిక నుంచి 36 కమ్యూనికేషన్ శాటిలైట్లను మోసుకెళ్లే జీఎస్ఎల్‌వీ మార్క్3 (ఎల్‌వీఎం3-ఎం2) రాకెట్ ప్రయోగం కోసం దేశం మొత్తం ఆసక్తిగా ఎదురు చూస్తోంది. ఇక ఈ రాకెట్ ప్రయోగం జరుగుతున్న ప్రదేశంలో ఉత్సాహం చెప్పనక్కరలేదు. బాహుబలిగా పేరున్న ఈ అతిపెద్ద రాకెట్ రాత్రి పూట దూసుకెళితే ఆ వెలుగులు అత్యంత స్పష్టంగా కనిపిస్తాయని శ్రీహరికోటతో పాటు సమీప గ్రామాల ప్రజలు కూడా ఎదురు చూస్తూ కనిపించారు. దీనికితోడు షార్‌లో వీక్షకుల గ్యాలరీ సిద్ధం చేయడంతో శనివారం సాయంత్రం నుంచి ఆ పరిసర ప్రాంతాల్లో చిన్నారుల కేరింతలు సందడి నెలకొంది. షార్ అధికారులు సందర్శకుల కోసం కొన్ని ఏర్పాట్లు చేశారు. ప్రత్యేక వాహనాల్లో తరలివచ్చిన వీక్షకులు షార్ ప్రధాన గేటుకు సమీపం నుంచే పులికాట్ తీరంలో వేసిన రోడ్డుపై వీక్షకుల గ్యాలరీ చేరుకున్నారు. మరోవైపు మీడియా సెంటర్‌లో ఈ రాకెట్ ప్రయోగం కోసం ఉత్కంఠగా మీడియా ప్రతినిధులు ఎదురు చూశారు. ఇంకోవైపు మిషన్ కంట్రోల్ సెంటర్‌లో ఇస్రో శాస్త్రవేత్తలతో పాటు యూకేకి చెందిన ఈసా శాస్త్రవేత్తలు, న్యూస్పేస్ ఇండియా లిమిటెడ్ అధికారులు, వన్‌వెబ్ కంపెనీ ప్రతినిధులు ఆశీనులయ్యారు.





# ధవళేశ్వరం

>> ఉందన్నారు. రెండు పంటలకు బ్యారేజీ ద్వారా నీరు అందించేలా ఇరిగేషన్ అధికారులు కృషి అభినందనీయమన్నారు. గతంలో వైఎస్ రాజశేఖరరెడ్డి నేడు వైఎస్ జగన్ మరిన్ని జలవనరుల ప్రాజెక్టుల నిర్మాణం చేస్తూ వ్యవసాయాన్ని పండుగగా చెయ్యడం జరిగిందన్నారు. కాటన్ బ్యారేజీకి పూర్వ వైభవాన్ని తీసుకుని వచ్చే దిశలో నిధులు కేటాయించాలని కోరారు. రాజమహేంద్రవరం ఎంపి మార్గాని భరత్‌రామ్ మాట్లాడుతూ వంద సంవత్సరాల పాటు ఈ ప్రాంతం ప్రజలు ఉండటమే ఈ అవార్డు రావడానికి కారణమన్నారు. అందుకు కారణం వైఎస్ రాజశేఖరరెడ్డి అని కొనియాడారు. ధవళేశ్వరం బ్యారేజీ రోడ్డును పూర్తి స్థాయిలో అభివృద్ధి చెయ్యాలని కోరడం జరిగిందన్నారు. మనకు ఉన్న సంపదకు అంతర్జాతీయంగా గుర్తింపు పొందడం, దానిని పరిరక్షించడం కూడా అంతే ముఖ్యమన్నారు. ఎమ్మెల్యే జక్కంపూడి రాజా మాట్లాడుతూ తూర్పుగోదావరి జిల్లా వాసిగా ఈ రోజు ధవళేశ్వరం బ్యారేజీకి ప్రపంచ వారసత్వ సంపద గుర్తింపుపొందడం ఎంతో గర్వకారణమన్నారు. ఈ వేడుకలను రైతులు, మహిళలు, ఈ ప్రాంత ప్రజల మధ్య జరగడం చారిత్రాత్మకమైన ఘట్టంగా అభివర్ణించారు. జిల్లా పరిషత్ ఛైర్మన్, రిటైర్డ్ ఇరిగేషన్ ఎస్ఈ విప్పర్తి వేణుగోపాలరావు మాట్లాడుతూ రూ.3800 కోట్లు డెల్టా ఆధునీకరణకు నిధులు విడుదల చేసిన ఘనత వైఎస్ రాజశేఖరరెడ్డికే దక్కిందన్నారు. భావితరాలకు సర్ ఆర్థర్ కాటన్ గొప్పతనాన్ని తెలియజేసేలా కాటన్ మ్యూజియం ఆధునీకరించాలని కోరారు.

రాజమహేంద్ర వరం రూరల్ కోఆర్డినేటర్ చందన నాగేశ్వర్‌మాట్లాడుతూ ఈప్రాంతం ఎంతో సస్యశ్యామలంగా ఉందంటే దానికి గల ప్రధాన కారణం సర్‌ఆర్థర్ కాటన్ అని కొనియాడారు. కడియం మండలం నర్సరీ అభివృద్ధిచెందడానికి ఈ బ్యారేజీ ప్రధాన కారణమన్నారు. బ్యారేజీ ఉన్న ప్రాంతానికి రూరల్ కోఆర్డినేటర్‌గా నేను వ్యవహారించడం ఎంతో గర్వంగా ఉందన్నారు. తొలుత జ్యోతి ప్రజల్వనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం సర్ ఆర్థర్ కాటన్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా ఇరిగేషన్ శాఖ సహాయ ఇంజనీర్లుగా నియమించిన వారికి నియమాక పత్రాలు అందజేశారు.

# నియామక పత్రాలు

>> ప్రభుత్వం భావిస్తుందన్నారు. యువతలో నైపుణ్యాభివృద్ధిపై దృష్టి సారించామని ప్రధాని తెలిపారు. ప్రధానమంత్రి కౌశల్ వికాస్ యోజన కింద దేశంలోని పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా యువతకు శిక్షణ ఇచ్చేందుకు పెద్ద కార్యక్రమాన్ని చేపట్టినట్లు ప్రధాని గుర్తు చేశారు. కోటీ 25 లక్షలమందికి స్కిల్ ఇండియా అభియాన్ కింద శిక్షణ ఇచ్చినట్లు పేర్కొన్నారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా స్వయం ఉపాధి కార్యక్రమాల్ని చేపట్టినట్లు ప్రధాని గుర్తు చేశారు. అంతర్జాతీయంగా పరిస్థితి ఏమాత్రం బాగా లేకున్నా, ఆ ప్రభావం మన దేశంపై పడకుండా పలుచర్యలు చేపట్టినట్లు ప్రధానితెలిపారు. ఈ కార్యక్రమంలో దేశవ్యాప్తంగా పలురాష్ట్రాలనుంచి కేంద్రమంత్రులు, బిజెపిఎంపీలు పాల్గొన్నారు. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలకు ఎంపికైనవారికి నియామక పత్రాలు పంపించగా, వాటిని మంత్రులు, ఎంపీలు అందజేశారు. ఇప్పుడు కొత్తగా నియమితులైన 75 వేలమంది కేంద్ర ప్రభుత్వ పరిధిలోని 38 మంత్రిత్వ విభాగాల్లో చేరనున్నారు. కరోనా మహమ్మారి వల్ల వందేళ్లలోనే అతిపెద్ద సంక్షోభాన్ని ప్రపంచం ఎదుర్కొన్నదని ప్రధాని గుర్తు చేస్తూ..ప్రస్తుత ప్రపంచ పరిస్థితి ఏమీ బాగాలేదన్నారు. మహమ్మారి ప్రభావం ప్రపంచమంతటా ఉన్నదని, పెద్దపెద్ద ఆర్థిక వ్యవస్థలు కూడా సతమతమయ్యాయన్నారు. కరోనా ప్రభావం వల్ల చాలా దేశాల్లో నిరుద్యోగం, ద్రవ్యోల్బణం గరిష్ఠాలకు చేరుకున్నాయన్నారు. ఇలాంటి సమస్యలను కేవలం 100 రోజుల్లో పరిష్కరించలేమన్నారు. అందుకోసం కొన్ని సాహసాలు చేయకతప్పదన్నారు. అడ్డంకులు ఎదురైనా ప్రజల సహకారంతో దేశాన్ని ఆర్థికంగా కాపాడుకోగలుగుతున్నామన్నారు.

**SINGAM KUIL WHITE SATURDAY**
DrawDate on:22/10/22

DAY - SINGAM SERIES Dr No:157
1st Prize Rs.100000/- 486497
2nd Prize Rs.7000/- 66559
3rd Prize Rs.3500/-
12641 13833 21617 31091 59123
64662 73288 75433 77428 95083
4th Prize Rs.200/-
2450 2887 4026 4204 4311 4890 5196
7006 7957 8651
5th Prize Rs.100/-
1056 2314 5059 5451 5553 6281 6564
6874 8838 9373
6th Prize Rs.50/-
0034 2165 3397 4632 6518 8085 9339
0111 2194 3444 4718 6579 8092 9360
0157 2206 3587 4736 6585 8216 9393
0400 2350 3606 5133 6629 8277 9402
0420 2481 3614 5589 6787 8421 9429
0460 2540 3647 5851 7005 8501 9578
0893 2546 3662 5863 7046 8557 9599
0906 2551 3769 5882 7221 8562 9638
1183 2665 3809 5951 7365 8566 9662
1208 2687 3868 6122 7375 8704 9909
1291 2746 3948 6175 7538 8861
1584 2752 3954 6255 7665 8893
1732 2761 4059 6271 7762 8922
1754 2931 4260 6344 7988 9148
1973 3053 4417 6483 8063 9256

DAY - KUIL SERIES Dr No:157
1st Prize Rs.100000/- 857271
2nd Prize Rs.7000/- 59748
3rd Prize Rs.3500/-
05365 33676 52871 68278 71718
81864 82837 84203 86292 88935
4th Prize Rs.200/-
0662 0809 1546 1673 4382 5010 5212
6139 7452 8640
5th Prize Rs.100/-
0700 1428 1801 2816 4196 6485 6631
8997 9083 9883
6th Prize Rs.50/-
0110 1637 2752 4287 5845 7734 9155
0144 1762 3112 4302 5854 7833 9370
0186 1825 3233 4587 6003 7871 9497
0266 1866 3235 4657 6121 7952 9592
0318 1902 3344 4804 6127 7956 9678
0325 1969 3520 4836 6387 8009 9701
0513 2072 3556 4915 6395 8150 9734
0581 2144 3607 4936 6439 8513 9835
0636 2255 3744 5554 6500 8525 9930
0644 2291 3910 5601 6608 8584 9964
0854 2295 3929 5649 6839 8714
0895 2308 3997 5687 6999 8772
1269 2458 4040 5770 7274 8815
1486 2578 4180 5784 7321 8854
1498 2715 4218 5797 7509 8877

**ROSA DEER DIAMOND SATURDAY**
DrawDate on:22/10/22

DAY - ROSA SERIES Dr No:157
1st Prize Rs.100000/- 173825
2nd Prize Rs.7000/- 36470
3rd Prize Rs.3500/-
03338 13429 22504 28241 47631
53418 58812 64370 73764 99815
4th Prize Rs.200/-
0175 1000 3377 4134 4360 4415 5839
7266 8154 8187
5th Prize Rs.100/-
0853 1452 4465 4574 5543 5637 6222
7018 8338 8550
6th Prize Rs.50/-
0049 1545 3096 4585 6216 7608 9161
0397 1653 3104 4704 6289 7693 9210
0422 1668 3230 4864 6318 7836 9211
0610 1777 3324 4903 6376 7918 9454
0650 1859 3348 5020 6416 7935 9472
0666 1883 3433 5034 6555 8181 9506
0729 1906 3518 5278 6609 8399 9774
0792 2178 3886 5286 6693 8554 9777
1011 2187 3905 5357 6909 8634 9787
1120 2212 3991 5423 7250 8765 9956
1140 2710 4096 5503 7325 8807
1301 2978 4163 5739 7366 8821
1460 2986 4221 5794 7428 8903
1505 3038 4225 5909 7472 8997
1507 3043 4305 5960 7587 9128

DAY - DEER SERIES Dr No:157
1st Prize Rs.100000/- 785184
2nd Prize Rs.7000/- 21782
3rd Prize Rs.3500/-
11304 16636 25663 37629 45204
48447 72300 76917 83334 90152
4th Prize Rs.200/-
0919 0974 1161 1675 2533 2887 6256
7497 9320 9683
5th Prize Rs.100/-
0523 1531 2468 5782 6446 7270 8216
8589 8647 9821
6th Prize Rs.50/-
0010 2231 3722 5021 5999 7463 9326
0034 2305 3808 5066 6074 7480 9415
0119 2408 3813 5077 6080 7518 9541
0183 2530 4069 5109 6264 7775 9568
0411 2692 4323 5170 6335 7919 9779
0469 2858 4424 5207 6363 8206 9791
0554 2999 4475 5345 6412 8304 9806
0941 3130 4505 5362 6435 8306 9923
1087 3219 4606 5457 6477 8324 9960
1212 3550 4607 5475 6574 8488 9991
1325 3555 4755 5527 6867 8588
1363 3598 4756 5538 7032 8854
1648 3642 4789 5748 7156 8911
1660 3652 4858 5844 7356 8975
1818 3657 4960 5992 7362 9322

**THANGAM VAIRAM SKILL SATURDAY**
DrawDate on:22/10/22

DAY - THANGAM SERIES Dr No:157
1st Prize Rs.100000/- 375346
2nd Prize Rs.7000/- 12738
3rd Prize Rs.3500/-
04023 05590 10181 37080 44002
47141 68286 73375 79020 85738
4th Prize Rs.200/-
0037 2509 3398 4336 4631 5113 5290
7943 8273 8287
5th Prize Rs.100/-
0259 0696 1880 2361 3353 4379 4856
6035 6942 9175
6th Prize Rs.50/-
0097 1048 2529 4637 6509 8099 9468
0177 1117 2583 4640 6590 8261 9500
0211 1136 2612 5093 6600 8514 9513
0224 1289 2623 5196 6761 8516 9555
0257 1510 2805 5304 6915 8655 9580
0287 1535 2825 5311 6928 8664 9589
0339 1576 2971 5549 7061 8758 9678
0382 1610 3126 5825 7158 8931 9684
0479 1656 3531 5860 7210 9058 9924
0525 1709 3660 6114 7257 9060 9926
0723 1992 3663 6127 7469 9070
0799 2107 3847 6266 7490 9264
0880 2196 3938 6386 7909 9273
0913 2225 4141 6436 8002 9323
0988 2380 4542 6474 8088 9390

DAY - VAIRAM SERIES Dr No:16
1st Prize Rs.50000/- 299568
2nd Prize Rs.7000/- 25275
3rd Prize Rs.3500/-
07987 22679 23995 29526 36039
36323 51493 55593 60670 77271
4th Prize Rs.200/-
0362 0455 0813 1926 3068 5342 6558
8049 8863 9941
5th Prize Rs.100/-
0027 1741 2157 2786 5132 6327 7258
8184 8729 8797
6th Prize Rs.50/-
0074 1419 2858 4634 5933 7024 9166
0136 1453 2967 4771 5982 7176 9275
0137 1745 3006 4991 6062 7246 9573
0253 1760 3024 5058 6088 8155 9681
0416 1829 3033 5102 6197 8156 9774
0488 1954 3113 5141 6199 8541 9777
0506 2006 3145 5276 6259 8573 9840
0566 2185 3217 5389 6271 8650 9916
0580 2374 3259 5423 6288 8652 9967
0680 2414 3659 5459 6333 8671 9981
0839 2436 3708 5515 6512 8759
0965 2440 3959 5541 6534 8858
0991 2478 4243 5587 6680 8915
1128 2534 4250 5888 6779 9053
1351 2678 4302 5891 6829 9063

**NALLANERAM MANI SKILL SATURDAY**
DrawDate on:22/10/22

DAY - NALLANERAM SERIES Dr No:157
1st Prize Rs.50000/- 252316
2nd Prize Rs.7000/- 31014
3rd Prize Rs.3500/-
15138 16421 19476 33223 35209
37093 49826 54256 67023 99951
4th Prize Rs.200/-
1314 2397 3308 5595 6508 6962 7478
8009 9699 9865
5th Prize Rs.100/-
0429 0982 2259 3402 7168 7980 8386
8698 8734 9507
6th Prize Rs.50/-
0050 1619 3013 4792 6023 7737 9165
0292 1630 3062 4793 6110 7743 9176
0358 1665 3158 4806 6240 7787 9244
0921 1821 3207 4819 6521 7850 9247
0929 1887 3438 4897 6530 8439 9253
0956 2002 3625 4924 6578 8556 9526
1036 2012 3835 4943 6642 8661 9628
1099 2115 3948 5030 6948 8665 9696
1294 2337 4147 5218 6983 8779 9703
1351 2434 4175 5224 7199 8807 9750
1383 2471 4272 5282 7237 8891
1445 2522 4338 5483 7396 8960
1488 2528 4591 5519 7490 8993
1504 2635 4727 5525 7557 9044
1537 2993 4751 5723 7584 9139

DAY - MANI SERIES Dr No:16
1st Prize Rs.50000/- 751411
2nd Prize Rs.7000/- 63955
3rd Prize Rs.3500/-
06933 13456 33419 36696 56237
59860 67107 70013 78659 89508
4th Prize Rs.200/-
2148 2622 3927 4397 5745 6233 6794
7134 8477 9043
5th Prize Rs.100/-
0322 0810 1521 1605 1925 2175 4184
7353 7729 9053
6th Prize Rs.50/-
0214 1742 3401 4329 5758 6839 9064
0543 2030 3487 4367 5819 6863 9127
0678 2058 3489 4399 5884 6874 9175
0701 2425 3528 4556 5979 7069 9250
0725 2591 3608 4584 6292 7106 9328
0819 2780 3663 4646 6317 7295 9489
0868 2795 3673 4647 6335 7640 9728
0970 2921 3688 4771 6392 7891 9795
0992 3007 3824 5080 6442 8344 9825
1036 3009 3946 5092 6447 8412 9968
1064 3024 4090 5118 6517 8588
1071 3084 4210 5426 6617 8597
1210 3128 4279 5432 6618 8705
1548 3190 4302 5565 6619 8938
1568 3196 4322 5597 6754 8975

**KUMARAN VISHNU WAVE SATURDAY**
DrawDate on:22/10/22

DAY - KUMARAN SERIES Dr No:157
1st Prize Rs.50000/- 384838
2nd Prize Rs.7000/- 74604
3rd Prize Rs.3500/-
02688 09481 17781 25449 30882
37016 91181 92239 94572 98397
4th Prize Rs.200/-
1246 2487 2598 3165 4057 4619 5141
5290 6159 6861
5th Prize Rs.100/-
0381 1015 1335 1369 2633 4531 4728
5206 6851 7536
6th Prize Rs.50/-
0096 2294 3880 4864 6617 7520 8967
0165 2438 4019 4924 6658 7676 9061
0349 2509 4080 5171 6689 7844 9284
0355 2596 4084 5202 6782 7852 9313
0471 2609 4143 5240 6901 7880 9489
0520 2641 4230 5241 6908 7914 9495
1030 2950 4254 5666 7061 8058 9809
1324 3085 4284 5679 7116 8106 9816
1381 3261 4297 5730 7153 8113 9838
1450 3422 4425 5931 7323 8293 9977
1597 3570 4495 6104 7338 8302
1718 3610 4516 6140 7433 8357
1823 3776 4655 6436 7441 8364
1964 3838 4662 6505 7446 8486
2217 3861 4666 6587 7455 8857

DAY - VISHNU SERIES Dr No:157
1st Prize Rs.50000/- 936729
2nd Prize Rs.7000/- 67946
3rd Prize Rs.3500/-
05406 10400 16908 29645 35199
49433 58378 66015 81224 98965
4th Prize Rs.200/-
0018 0269 1280 2641 4260 5707 5763
6150 7110 9126
5th Prize Rs.100/-
4099 4191 5272 5661 6145 6680 7710
8357 8598 9599
6th Prize Rs.50/-
0030 1818 3366 4588 5828 7319 9047
0036 1827 3389 4594 5972 7575 9129
0159 1902 3450 4612 6055 7599 9161
1036 2123 3498 4681 6212 7717 9602
1065 2455 3556 4843 6230 7747 9635
1112 2462 3695 4879 6284 7837 9646
1143 2618 3791 4884 6395 7941 9844
1164 2650 3868 5045 6477 7961 9859
1273 2663 3941 5159 6560 8122 9909
1308 2753 3971 5242 6876 8160 9924
1321 2899 4043 5288 6906 8334
1518 2940 4108 5364 7146 8728
1599 3108 4185 5407 7197 8753
1627 3162 4306 5541 7232 8781
1811 3268 4495 5557 7259 8801

**SWARNALAXMI LION GOLD SATURDAY**
DrawDate on:22/10/22

SWARNALAXMI SERIES Dr No:157
1st Prize Rs.50000/- 281302
2nd Prize Rs.7000/- 46801
3rd Prize Rs.3500/-
13433 24309 24800 35962 46330
57670 68620 79436 81740 92229
4th Prize Rs.200/-
0029 0120 0809 1143 1608 1770 4632
5530 5661 6420
5th Prize Rs.100/-
0383 1141 4061 4577 5295 5971 7456
7750 7877 9882
6th Prize Rs.50/-
0060 1995 3667 4587 5574 7631 9116
0222 2201 3717 4673 5586 7778 9166
0239 2303 3718 4687 5611 7950 9237
0240 2445 3743 4698 5866 7964 9426
0244 2488 3746 4772 6023 8082 9613
0373 2540 3755 5043 6084 8221 9614
0553 2593 3784 5078 6115 8461 9673
0612 2641 3841 5145 6222 8560 9798
0831 2822 4034 5172 6229 8594 9867
0845 2917 4105 5292 6522 8655 9912
1411 2997 4164 5310 6561 8758
1499 3282 4197 5317 6703 8763
1628 3307 4202 5371 6862 8848
1808 3475 4215 5448 6989 8865
1872 3609 4585 5567 7491 9000

DAY - LION SERIES Dr No:16
1st Prize Rs.50000/- 256720
2nd Prize Rs.7000/- 91210
3rd Prize Rs.3500/-
12990 23795 34437 45530 56277
67175 67735 67930 78968 89450
4th Prize Rs.200/-
0486 1211 1691 2947 3327 5109 5600
6201 6860 7258
5th Prize Rs.100/-
0171 1720 1978 2212 3437 3723 4588
5576 6847 9809
6th Prize Rs.50/-
0173 1529 2935 4386 6389 8128 9071
0267 1660 3057 4416 6401 8137 9077
0599 1686 3138 4946 6533 8143 9082
0618 1727 3190 5093 6539 8169 9087
0674 1983 3228 5210 6619 8231 9125
0761 2121 3320 5247 6673 8306 9274
0877 2402 3333 5525 6696 8576 9495
0901 2442 3441 5713 6890 8598 9501
0950 2548 3447 5758 7050 8679 9843
1071 2549 3497 5897 7073 8846 9992
1337 2591 3515 5910 7265 8933
1367 2690 3604 6156 7828 9024
1370 2732 3712 6175 7861 9026
1477 2840 3848 6255 8068 9047
1478 2923 4351 6312 8094 9061

# సంక్షేమంపై అప్రమత్తం

>> పెట్టాలన్నారు. వాటిని వైఎస్సాఆర్ ప్రీపైమరీ స్కూల్స్ కింద తీసుకుని వచ్చిన నేపథ్యంలో అందుకు అనుగుణంఅ మౌళిక సదుపాయాలు,విద్యార్థులకు భాషజ్ఞానం, చదువు పట్ల అవగాహన కల్పించాలన్నారు. ఇంగ్లీషు మీడియంలో వారికి అన్ని చెప్పాలన్నారు.22979 కేంద్రాలు అద్దె భవనాల్లో ఉన్నాయని అధికారులు గతంలో నివేదిక ఇచ్చారు.వాటిలో ఇప్పటికి ఎన్నింటికి సొంత భవనాలు వచ్చాయో సమాచార నివేదికలు కావాలన్నారు.లేని వాటికి నూతన భవనాలను సమకూర్చాలన్నారు. ఎరువుల లభ్యతపై వ్యవసాయశాఖతో కలెక్టర్లు సమన్వయం చేసుకుని రైతులకు ఇబ్బంది లేకుండా అందించాలని సీఎం వైఎస్ జగన్ అన్నారు. మండల స్థాయిలో ఎంత అవసరమన్నారు.ఎంత లభ్యత ఉంది అనే అంశాలను పర్యవేక్షించాలని అధికారులను సూచించారు.ఈ నెలలో ఎరువులకు అధిక డిమాండ్ ఉంటుందని కలెక్టర్లు దానిపై దృష్టి సారించాలని సీఎం జగన్ సూచించారు. ఉపాధి హామీ పనులు(నరేగా)కు సంబంధించి ప్రతి జిల్లాలో రూ.10 కోట్లుకు సంబంధించిన మెటీరియల్ కాంపోనెంట్‌కు అవకాశం ఉందన్నారు.ప్రతి జిల్లాలో రూ.10కోట్లు ప్రతివారం మెటీరియల్ కాంపొనెంట్‌ను వినియోగించుకోవాలని లక్ష్యంగా పెట్టకుని పనులు చేపట్టాలన్నారు. గ్రామ సచివాలయాలు,రైతు భరోసా కేంద్రాలు,వైఎస్ఆర్ హెల్త్ క్లినిక్కులను పూర్తి చేయడం,అంగన్‌వాడీ కేంద్రాల నిర్మాణాలు,స్కూల్ కాంపౌండ్‌లను పూర్తి చేయడంపై దృష్టిపెట్టాలన్నారు.ఈ నెలాఖరు నాటికి ఈ నిర్మాణాలు పూర్తి చేయాలనే లక్ష్యంలో పనిచేయాలన్నారు.అక్టోబరు నుంచి డ్రైన్స్,గతంలో ఒక శాతం పనులు జరిగి,నిలిపివేసిన వాటికి కుడా అనుమతి ఇవ్వాలన్నారు...కొత్తగా 16 టీచింగ్ ఆస్పత్రులను నిర్మించబోతున్నామని తెలిపారు.వచ్చేనెలల్లో వీటికి టెండర్లు జరుగుతాయని చెప్పారు.ఇప్పటి వరకు మొత్తం పదకొండు టీచింగ్ ఆస్పత్రులున్నాయన్నారు. వాటికి కొత్తగా 16 కలిస్తే 27టీచింగ్ ఆస్పత్రులు అందుబాటులోకి వస్తాయని తెలిపారు. గ్రామ, వార్డు సచివాలయాల్లో బయోమెట్రిక్ అటెండెన్సులు ప్రవేశపెట్టాలన్నారు.ప్రతి సచివాలయ ఉద్యోగి సచివాలయంలో కూర్చుని విధులు నిర్వహించాల్సివుంది. వాలంటీర్లు వారంలో కనీసం మూడు రోజులు సచివాలయంలో అటెండెన్ ఇవ్వాలన్నారు.వాలంటీర్లు వారంలో కనీసం మూడు రోజులు సచివాలయంలో అటెండెన్స్ ఇవ్వాలన్నారు.ఖాళీగా ఉన్న వాలంటరీ పోస్టులను భర్తీ చేయాలన్నారు.రూ.రెండు వేల కోట్లు పనులు ఒక శాతం కన్నా ఎక్కువ ఖర్చు చేసినవి వున్నాయన్నారు.వాటికి అనుమతులు ఇస్తామన్నారు.ఆంధ్రప్రదేశ్ సహాకార బ్యాంకు ఆర్థిక సహాకారంతో ఈ సంఘాలు పరికరాలను సమకూర్చుకునే వెసులుబాటు కల్పించింది.రాష్ట్ర వ్యాప్తంగా ఏర్పాటయిన రైతు సంఘాలనుసంఘాలను గ్రామ స్థాయి కమిటీలు గుర్తిస్తాయి.వ్యవసాయ పరికరాలు కొనుగోలుకు దరఖాస్తు చేసుకునే సంఘాలు గతంఒ ఏ బ్యాంకులోను రుణం ఎగవేసి ఉండకూడదు. కనిష్టంగా రూ.12లక్షల నుంచి రూ.15లక్షలు,గరిష్టంగా రూ.1.20 కోట్లు నుంచి రూ.1,30కోట్లును ఆప్కాబ్ రుణంగా మంజూరు చేస్తారు.గ్రూపులకు పరికరాలను సరఫరా చేసిన తరువాతనే,ఉత్పత్తిదారులకు రాయితీ మొత్తాలను ప్రభుత్వం జమచేస్తుంది.ఈ విధానం అమలు తీరుపైన అధికారుల పర్యవేక్షణ అత్యవసరమన్నారు.ఏ సంక్షేమ పథకమైనా సరిగ్గా అమలవుతున్నది లేనిది తెలుసుకోవాలంటే క్షేత్రస్థాయికి వెళ్లాల్సిందేనన్నారు. తదనుగుణంగా లభించిన సమాచారాన్ని అనుసరించి ఆయా పథకాలను మరింతగా మెరుగుపర్చవచ్చునన్నారు.



మార్క్-3 గమనాన్ని ఉత్కంఠతో చూస్తున్న శాస్త్రజ్ఞులు

# నింగిలోకి మార్క్-3

>>ఉపగ్రహాలను 20 నిమిషాల వ్యవధిలో ప్రవేశపెట్టింది. ఈ దృశ్యాలను హిందూ మహాసముద్రంలో మన శాస్త్రవేత్తలు ప్రత్యేకంగా ఏర్పాటు చేసుకున్న గ్రౌండ్ స్టేషన్లకు సంకేతాలు అందాయి. అక్కడి నుంచి ఈ ప్రయోగాన్ని ఉత్కంఠగా వీక్షించిన ఇస్రో పెద్దలకు సమాచారం అందించారు. దీనితో భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ అమెరికా, రష్యా, చైనా దేశాలకు ఏమాత్రం తీసిపోని విధంగా సరికొత్త ఘటనలో మైలురాయిని చేరుకుంది. ఇప్పటిదాకా కేవలం పీఎస్ఎల్‌వీ రాకెట్ల ద్వారా మాత్రమే విదేశీ ఉపగ్రహాలను ప్రయోగించిన ఇస్రో ఇక నుంచి అత్యంత బరువైన విదేశీ ఉపగ్రహాలను కూడా మన రాకెట్ల ద్వారా ప్రయోగించవచ్చని ప్రపంచానికి స్పష్టం చేసింది. దీంతో అంతరిక్ష ప్రయోగ కేంద్రాలు లేని ఎన్నో దేశాలు మన దేశ అంతరిక్ష విజ్ఞానానికి వాణిజ్య ఒప్పందాలు చేసుకునే అవకాశం ఏర్పడింది. బ్రిటన్‌కు చెందిన వన్‌వెబ్ కంపెనీ ఇప్పటికి 13 ప్రయోగాలు వివిధ అంతరిక్ష పరిశోధన కేంద్రాల ద్వారా చేపట్టింది. ఈ 14వ ప్రయోగం కోసం మన రాకెట్‌ను ఎంచుకుంది. శ్రీహరికోటలో గత కొన్నిరోజులుగా జీఎస్ఎల్‌వీ మార్క్3 రాకెట్ నిర్మాణం కోసం, ఉపగ్రహాల అనుసంధానం కోసం శాస్త్రవేత్తలు నిర్విరామంగా పనిచేశారు. న్యూస్పేస్ ఇండియా లిమిటెడ్‌తో ఇస్రోకు ఒప్పందం కుదిరిన తర్వాత వన్‌వెబ్ వంటి ప్రతిష్టాత్మక కంపెనీతో ఉపగ్రహాలను ప్రయోగించడానికి చురుగ్గా వ్యవహారించి ఒప్పందం కుదుర్చుకున్నారు. ఈ వన్‌వెబ్ కంపెనీతో భారత్‌కు చెందిన భారతి ఎంటర్‌ప్రైజస్ సంస్థకు సంబంధం ఉంది. మన దేశ వసరాలకు కూడా ఈ ఉపగ్రహాల కమ్యూనికేషన్ వ్యవస్థ ఉపయోగపడుతుందని నమ్ముతున్నారు. పైగా వచ్చే మూడు నెలల్లోనే ఇటువంటి మరో రాకెట్‌ను నిర్మించుకొని ఇదే రీతిలో కేయూ కేప బాండ్ల వ్యవస్థ కలిగిన మరో 36 ఉపగ్రహాలను మన శ్రీహరికోట నుంచి ప్రయోగించడానికి అప్పుడే ప్రయత్నాలు జోరందుకున్నాయి. ఈ ప్రయోగ విజయానికి ముందు ఇస్రో ఛైర్మన్, భారతి ఎంటర్‌ప్రైజస్ ఛైర్మన్, న్యూస్పేస్ ఇండియా ఛైర్మన్‌లు దేశ ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. వీరంతా షార్‌లోనే ఉండి రాకెట్ ప్రయోగాన్ని దగ్గరగా వీక్షించారు. ఇస్రో ఛైర్మన్ ఎస్.సోమనాథ్ రెండురోజులుగా శ్రీహరికోటలోనే ఉంది. జీఎస్ఎల్‌వీ మార్క్3 (ఎల్‌వీఎం3, ఎం-2) రాకెట్ ప్రయోగానికి దగ్గరుండి ఏర్పాట్లు పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇకపై శ్రీహరికోట నుంచి జరిగేవన్నీ ప్రతిష్టాత్మక ప్రయోగాలే అని, ఇస్రో వాణిజ్య ఒప్పందాలలో భాగంగా మరింత ముందుకు దూసుకుపోయే అవకాశం కలిగిందన్నారు. షార్‌లోని మిషన్ కంట్రోల్ సెంటర్‌లో అర్ధరాత్రి దాకా మన ఇస్రో శాస్త్రవేత్తలతో పాటు ఈసా శాస్త్రవేత్తలు, ఎన్ఎస్ఐఎల్, వన్‌వెబ్ కంపెనీ నిర్వాహకులు రాకెట్ విజయాన్ని ఆకాంక్షించారు.

## వారం - వర్జ్యం

**23-10-2022 ఆదివారం**

శ్రీ శుభకృత్ నామ సంవత్సరం దక్షిణాయనం
ఆశ్వయుజ మాసం, కృష్ణ పక్షం, కార్తి చిత్త
త్రయోదశి సా.04-17; ఉత్తర మ.01-53
వర్జ్యం రా.10-32 ల 12-10
రా.కా.సా.4-30 - 6-00 వ
యమగండం మ.12-00 ల 1-30 వ
దుర్ముహూర్తం సా.4-24 ల 5-12

## వార్తాఫలం

**మేషం:** ఆరోగ్యం కుదుట పడుతుంది. క్రయ-విక్రయాలు యథాతథంగా ఉంటాయి.

**వృషభం:** ప్రారంభించిన పనులు పూర్తవుతాయి. బ్యాంకు రుణాలు మంజూరు.

**మిథునం:** వివాదాలు సమసిపోతాయి. బంధు, మిత్రులను కలుసుకుంటారు.

**కర్కాటకం:** తీర్థ యాత్రలు చేస్తారు. సన్నిహితుల సహకారం లభిస్తుంది.

**సింహం:** కీర్తి ప్రతిష్టలు లభిస్తాయి. ముఖ్యమైన పనులు వాయిదా వేస్తారు.

**కన్య:** శుభ వార్తలు వింటారు. ముఖ్య నిర్ణయాలు అమలు చేస్తారు. గృహ ప్రాప్తి.

**తుల:** ఆరోగ్య సమస్యలుంటాయి. స్త్రీలకు శుభ యోగం. స్థిరాస్తులు లభిస్తాయి.

**వృశ్చికం:** కోర్టు వ్యవహారాలు అనుకూలం. చిరు వ్యాపారులకు లాభం.

**ధనుస్సు:** వృత్తి రంగాల్లో వున్నవారికి బాగుంటుంది. ఆకస్మిక ప్రయాణ సూచన.

**మకరం:** విద్యార్థులకు విదేశీయాన యోగం. బ్యాంకు రుణాలు తీరుస్తారు.

**కుంభం:** సేవా కార్యక్రమాల్లో పాల్గొంటారు. క్రీడాకారులకు ప్రోత్సాహం.

**మీనం:** కళాకారులకు సన్మాన యోగం. దూర ప్రాంత ప్రయాణం చేస్తారు.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

## కరోనా సమాచారం

**ప్రపంచంలో**

మొత్తం బాధితులు 63.25కోట్లు
మరణాలు-65.81 లక్షలు

**దేశంలో**

తాజా కేసులు - 2112
మరణాలు - 4

**తెలంగాణలో**

తాజా కేసులు- 78
మృతులు -0

# భారీగా పెరిగిన ఫీజులు

**పల్లాపు నాగమణీంద్ర**

రాష్ట్రంలో ఇంజినీరింగ్ ఫీజులు భారీగా పెరిగాయి. ఇంజినీరింగ్‌లో బీటెక్ ఫీజులతోపాటు ఎంటెక్ ఫీజులు పెరిగాయి. వీటికితోడు ఎంబీఏ, ఎంసిఏ ఫీజులను కూడా పెంచారు. ఇక మెడికల్ కోర్సులలో అయితే మేనేజ్‌మెంట్ కోటా సీట్లు ఏకంగా కోట్లు పలుకుతున్నాయి. గత రెండేళ్లుగా కరోనాతో విలవిలలాడిన ప్రజలు ఇప్పుడు ఫీజుల పెంపుతో కుదేలవుతున్నారు. ఫీజురీయింబర్స్‌మెంట్‌కు అర్హతలేని మధ్య తరగతి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. తమ పిల్లలను ఇంజినీరింగ్ విద్యను చదివించాలంటే అప్పులు చేయాల్సి వస్తుందని.. అదే వైద్య విద్యను చదివించాలంటే మాత్రం ఆస్తులను అమ్ముకోవల్సిన పరిస్థితులున్నాయని విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్రంలోని ఇంజినీరింగ్, మెడికల్, ఇతర వృత్తి విద్య కాలేజీల్లోని ఉన్నత విద్యకోర్సులను చదవడానికి రాష్ట్ర ప్రభుత్వమే ఫీజులను నిర్ణయిస్తుంది. అయితే ఇలా ఫీజులను నిర్ణయించడానికి ప్రత్యేకంగా తెలంగాణ అడ్మిషన్స్ అండ్ ఫీజ్ రెగ్యులరేటరీ కమిటీ (టీఏఎఫ్ఆర్‌సీ)ని ఏర్పాటు చేసింది. ఈ కమిటీ ప్రతి మూడు సంవత్సరాలకు ఒకసారి ఫీజులను ప్రతిపాదిస్తుంది. టీఏఎఫ్ఆర్‌సీ ప్రతిపాదించిన ఫీజుల మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఫీజులకు సంబంధించిన ఉత్తర్వులను జారీ చేస్తుంది. ఇది ప్రతి మూడేళ్లకొకసారి జరగుతుంది. దీనిని బ్లాక్ పీరియడ్‌గా పిలుస్తారు. అలాగే గత బ్లాక్ పీరియడ్ అంటే 2018-19 నుంచి 2021-22 విద్యా సంవత్సరం వరకు ఫీజులను నిర్ణయించారు. ఇప్పుడు కొత్తగా 2022-23 నుంచి 2024-25 విద్యా సంవత్సరాలకు సంబంధించిన బ్లాక్‌పీరియడ్ ఫీజుల్లో భాగంగా ఇంజినీరింగ్ బీటెక్, ఎంటెక్, ఎంబీఏ, ఎంసిఏ కోర్సుల ఫీజుల ప్రతిపాదినలను టీఏఎఫ్ఆర్‌సీ ప్రభుత్వానికి సమర్పించగా ఈ నెల19న బీటెక్, ఎంటెక్, ఎంబీఏ, ఎంసీఏ కోర్సులకు ఫీజులను ఖరారు చేస్తూ రాష్ట్రప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. అందులో భాగంగా ఇంజినీరింగ్ బీటెక్ మినిమమ్ ఫీజునుకాస్త రూ.35,000 నుంచి రూ. 45,000కు పెంచారు. మినిమమ్ ఫీజు పెరగడమేకాకుండా.. రాష్ట్రంలోని ప్రైవేటు ఇంజినీరింగ్ కాలేజీలకు ఫీజులు పెరిగాయి. పెరిగిన ఫీజులతో రాష్ట్రంలో 40కాలేజీల ఫీజులు లక్ష దాటింది. అత్యధిక ఫీజు రూ.1.60 లక్షలుగా నిర్ణయించారు. రాష్ట్రంలోని ప్రైవేటు ఇంజినీరింగ్ కాలేజీల్లో 2022-23 నుంచి 2024-25 బ్లాక్ పీరియడ్‌కు సంబంధించిన బీటెక్ ఫీజులను పెంచుతూ అందుకు సంబంధించిన ఫీజుల ఉత్త ర్వులను రాష్ట్ర ప్రభుత్వం బుధవారం జారీ చేసింది. రాష్ట్రం లోని ప్రైవేటు ఇంజినీరింగ్ కాలేజీలకు ఇంజినీరింగ్ బీటెక్ కోర్సుకు సంబంధించిన ఫీజులను నిర్ణయించడం కోసం



తెలంగాణ అడ్మిషన్స్ అండ్ ఫీజు రెగ్యులేటరీ కమిటీ (టీఏఎఫ్ఆర్‌సీ) కాలేజీలతో ముఖాముఖి చర్చలు జరిపి ఆయా కాలేజీలకు నిర్ణయించిన ఫీజులను,ప్రతిపాదనలను ప్రభుత్వానికి సమర్పించింది. ప్రతిపాదనలను పరిశీలించిన రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలోని 159 కాలేజీలకు ఫీజులను నిర్ణయిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. టీఏఎఫ్ఆర్‌సీ 173 కాలేజీలకు ఫీజులను నిర్ణయించి ప్రభుత్వానికి సమర్పించగా వాటిలో 159 కాలేజీలకు మాత్రమే ప్రభుత్వం ఫీజులను నిర్ణయిస్తూ ఉత్తర్వులు ఇచ్చింది. ఈ బ్లాక్ పీరియడ్‌లో మినిమమ్ ఫీజు రూ.10,000పెంచారు. గత బ్లాక్‌పీరియడ్‌లోరూ.35,000గా ఉన్న మినిమమ్ ఫీజు కాస్త రూ. 45,000గా నిర్ణయించారు. ఒక కాలేజీకి అత్యధికంగా రూ. 1.60లక్షలుగా ఫీజును నిర్ణయించారు.ప్రభుత్వం జారీచేసిన ఈ ఫీజులు 2022-23 నుంచి 2024-25బ్లాక్ పీరియడ్‌కు కొనసాగనున్నాయి. ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల మేరకు రాష్ట్రంలో 40 ప్రైవేటు ఇంజినీరింగ్ కాలేజీలకు రూ.లక్షకుపైగా ఫీజు ఉంది. 9 కాలేజీలకు మినిమమ్ ఫీజు రూ. 45,000 ఉండగా ఒక కాలేజీకి రూ.45,600,మరొక కాలేజీకి రూ.47000 ఫీజును నిర్ణయించారు.అయితే గత బ్లాక్ పీరియడ్ 2019-21 కంటే కొన్ని కాలేజీలకు ఫీజులు పెరగగా కొన్ని కాలేజీలకు ఫీజు తగ్గింది.

గత బ్లాక్ పీరియడ్‌లో ఒక మహిళాఇంజినీరింగ్ కాలేజీకి రూ. 1,22,000 ఫీజు ఉండగా ఈ బ్లాక్ పీరియడ్‌లో రూ. 1,00,000గా నిర్ణయించారు. ఈ కాలేజీకి రూ.22,000 తగ్గింది. అత్యధికంగా ఫీజు రూ. 1.60 లక్షలు ఉన్న కాలేజీకి గత బ్లాక్ పీరియడ్ కంటే ఈ బ్లాక్ పీరియడ్‌లో ఏకంగా రూ. 52,000 పెంచారు. ఈ కాలేజీకి 48 శాతం మేరకు ఫీజును పెంచారు. గత బ్లాక్ పీరియడ్‌లో ఒక కాలేజీకి రూ. 90,000 ఫీజు ఉండగా ఇపుడు రూ. 1,20,000 పెంచారు. 2019 బ్లాక్ పీరియడ్‌లో ఒక కాలేజీ ఫీజు రూ. 1,15,000 ఉండగా ఈ బ్లాక్ పీరియడ్‌లో 1,50,000 చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఇంజినీరింగ్ బీటెక్ ఫీజులను పెంచడంతో విద్యార్థులపై పెనుభారం పడనుంది. పెంచిన ఫీజులను చెల్లించడానికి విద్యార్థుల తల్లిదండ్రులు తీవ్ర ఇబ్బం దులు పడనున్నారు. సాధారణంగా ఎస్సీ,ఎస్టీ విద్యార్థులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తి ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను ఇస్తున్నాయి. పూర్తి ఫీజు రీయింబర్స్‌మెంట్ పొందే వారి మీద భారం పడదు.కానీ రాష్ట్రంలోని 10వేలకంటే ఎక్కువ ర్యాంకు వచ్చిన బీసీ, ఈడబ్ల్యూఎస్ విద్యార్థులపై భారం పడనుంది. అలాగే రిజర్వేషన్లు వర్తించనివారిపై ఈ భారం మరీ ఎక్కువగా పడనుంది. ఇలా చూసినప్పుడు గత నాలుగేళ్లుగా రాష్ట్రంలో ఇంజినీరింగ్‌లో సుమారు 60వేలమంది వరకు విద్యార్థులు చేరుతున్నారు. వీరిలో ఎస్సీ,ఎస్టీ, మైనారిటీ,బీసీ, ఈడబ్ల్యూఎస్ ద్వారా రిజర్వేషన్ల ద్వారా సీట్లు పొందే వారు సుమారు 18వేల నుంచి 20వేల వరకు ఉంటారు. వీరు కాకుండా మిగిలిన విద్యార్థులందరూ ఫీజును చెల్లించాల్సిన వారే. రాష్ట్రంలో గత రెండేళ్లుగా కరోనా పరిస్థితులు ఉండటంతో ప్రతి ఒక్కరూ ఆర్థికంగా బాగా ఇబ్బందులు పడ్డారు. కరోనా నుంచి కోలుకుంటున్న ఈ తరుణంలో వెంటనే ఫీజుల భారం పడటంతో పేద, మధ్యతరగతి వారు ఇంకా తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితులు నెలకొన్నాయి. రాష్ట్రంలోని ప్రైవేటు ఇంజినీరింగ్ కాలేజీల ఫీజులను పెంచుతూ ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడంతో రీయింబర్స్‌మెంట్ ఇస్తున్నందున ప్రభుత్వంపై కూడా భారం పడనుంది. 2019-22 బ్లాక్ పీరియడ్‌లో మినిమమ్ ఫీజు రూ. 35,000గా ఉన్నది. అదికాస్త ఇప్పుడు రూ. 45,000లకు పెంచారు. దీంతో రిజర్వేషన్లు పొందుతున్న వారిలో ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు సుమారు 12వేల మంది ఉంటారు. వారు కాకుండా బీసీ, డబ్ల్యూఎస్, 10వేల ర్యాంక్‌లోపు ఉన్నవారికి కూడా ప్రభుత్వం పూర్తి రీయింబర్స్‌మెంట్ ఇస్తుంది. ఇటువంటి వారు సుమారు 6వేల మంది వరకు ఉంటారు. ఇలా ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇస్తున్న సుమారు 18వేల మంది విద్యార్థులకు ఇచ్చే రీయింబర్స్‌మెంట్ మూలంగా ప్రభుత్వంపై అదనంగా సుమారు రూ.200 కోట్ల వరకు భారం పడనుంది. రాష్ట్ర ప్రభుత్వం బుధవారం బీటెక్ కోర్సులతోపాటు ఎంటెక్, ఎంబీఏ, ఎంసీఏ కోర్సుల ఫీజులను కూడా ఖరారు చేసింది. వీటిలో కూడా గతం కంటే ఫీజులను పెంచింది. ఎంటెక్ కోర్సుకు మినిమమ్ ఫీజును రూ. 57,000గా నిర్ణయించగా అత్యధికంగా రూ.1,51,600గా నిర్ణయించింది. మొత్తం 76 కాలేజీలకు ఫీజులను నిర్ణయించింది. ఇందుకు సంబంధి చిన జీవో ఎంఎస్ నంబర్38ని విద్యాశాఖ కార్యదర్శి వాకాటి కరుణ విడుదల చేశారు. ఎంబీఏ కోర్సుకు మినిమమ్ ఫీజును రూ.27,000గా నిర్ణయించగా అత్యధికంగా రూ.1.10 లక్షలుగా నిర్ణయించారు. మొత్తం 238 కాలేజీలకు ఫీజులను ఖరారు చేశారు. మినిమమ్ ఫీజు రూ.27,000 ఫీజు 10 కాలేజీలకు ఉండగా ఒక కాలేజీకి రూ. 27,500గా నిర్ణయించారు. ఇక ఎంసీఏ కోర్సుకు 26 కాలేజీలకు ఫీజులను నిర్ణయిం చారు. మినిమమ్ ఫీజు రూ.27,000 కాగా అత్యధికంగా రూ. 80,000గా నిర్ణయించారు. ●

రాష్ట్రంలో మెడికల్ ఫీజులను వచ్చే ఏడాది ఖరారు చేయనున్నారు. గతంలో బ్లాక్ పీరియడ్‌కు సంబంధించి 2019-20 నుంచి 2022-23 వరకు నిర్ణయించారు. వాటిలో కన్వీనర్ కోటా కాకుండా బీ కేటగిరి (మేనేజ్‌మెంట్)సీట్లకు ప్రైవేటు కాలేజీల్లో రూ. 11.55 లక్షలుగా నిర్ణయించారు. మైనారిటీ కాలేజీల్లోని బీ కేటగిరి సీట్లకు రూ.4.20 లక్షలుగా నిర్ణయించారు. అయితే రాష్ట్రంలోని ప్రైవేటు మెడికల్ కాలేజీలు మేనేజ్‌మెంట్ కోటాలో కోట్లలో ఫీజులను వసూలుచేస్తున్నారని విద్యార్థి సంఘాలు, తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. ఏ ఒక్క ప్రైవేటు కాలేజీ గానీ, మైనారిటీ కాలేజీ గానీ ప్రభుత్వం నిర్ణయించిన ఫీజులను వసూలు చేయడం లేదంటున్నారు. పీజీ మెడికల్ సీటు అయితే మరీ కొనలేనంతగా ఉంటున్నాయని తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వైద్యవిద్యను కోట్లుపెట్టి కొనుక్కోవాల్సిన పరిస్థితులు ఉన్నాయి. కన్వీనర్ కోటాలో సీట్లు వస్తేనే మెడికల్ విద్యను అభ్యసించే పరిస్థితి ఉంది.కన్వీనర్ కోటాలో ఉన్న సీట్లకు పోటీ విద్యార్థుల సంఖ్య చాలా ఎక్కువగా ఉంటుంది. ఇంజినీరింగ్‌లో ఉన్నట్టుగా సీట్ల సంఖ్య వైద్య విద్యలో లేవు.పైగా మేనేజ్‌మెంట్ కోటా సీట్లలో కూడా ఇంజినీరింగ్‌లో కేవలం మొత్తం సీట్లలో 30శాతంసీట్లు మేనేజ్‌మెంట్ కోటాలోఉండగా.. మెడికల్ సీట్లలో 50 శాతం కన్వీనర్ కోటా సీట్లు కాగా మరో 50శాతం సీట్లను మేనేజ్‌మెంట్ కోటాకి అనుమతించారు. దీంతో వైద్య విద్యకు విపరీతమైన పోటీ నెలకొంది. ఇంజినీరింగ్ సీట్లు కొన్ని కాలేజీల్లో మిగిలిపోతున్నాయి. కానీ మెడికల్ సీట్లు అలా కాదు. వైద్య విద్యను అభ్యసించడానికి లాంగ్ టర్మ్ కోచింగ్ తీసుకుంటున్నారు. కోచింగ్ సమయంలోనే లక్షలు ఖర్చు పెడుతున్నారు. రాష్ట్రంలో ఈ ఏడాది కొత్తగా 8 ప్రభుత్వ మెడికల్ కాలేజీలు రావడంతో కొంతమేరకు సీట్లసంఖ్య పెరిగింది. కొత్త మెడికల్ కాలేజీల మూలంగా రాష్ట్రంలో 1000కిపైగా కొత్త సీట్లు వచ్చాయి. దీంతో మరికొంత మందికి అదనంగా ఈఏడాది ఎంబీబీఎస్‌లో సీట్లు పొందే అవకాశం ఏర్పడింది.

# అసలేం జరిగింది?

తమిళనాడు

**ఎ.వి.వి ప్రసాద్**

పురట్చితలైవి జయలలిత అప్పుడూ సంచలనమే, ఇప్పటికీ సంచలనమే. ఆమె గురించిన ఎటువంటి వార్త వెలుగులోకి వచ్చినా, అదిఎంతో ఆసక్తిని కలిగిస్తుంది. ఆమె మరణించి ఆరు సంవత్సరాలవుతున్నా, ఆమె చివరిరోజులపై ఇంకా ఎన్నెన్నో సందేహాలు అందరిలో ముసురుతూనే ఉన్నాయి. వాటిచుట్టూ అనేకానేక కథనాలు వినిపిస్తూనే ఉన్నాయి. ముఖ్యంగా ఆమె నెచ్చెలిగా ప్రకటించుకున్న శశికళ వ్యవహారంపై ఎన్నెన్నో విమర్శలు, వివాదాలు ఇంకా కొనసాగుతూనే ఉన్నాయి. జయలలిత, శశికళ పేరు అవినాభావంగా వినిపించిన రోజుల నుంచి తర్వాత వారిద్దరి మధ్య తలెత్తిన విభేదాల నుంచి, ఆ తర్వాత కుదిరిన సయోధ్యగురించి రకరకాల కథనాలు అయితేతాజాగా విడుదలైన జస్టిస్ ఎ. ఆర్ముగస్వామి కమిషన్‌నివేదిక జయలలిత, శశికళకు మధ్య విభేదాల గురించి, ఆకారణంగా శశికళ ఆమెకుచేసిన అపకారం గురించి కొన్ని కొత్త విషయాలు వెలుగులోకి తెచ్చింది. జయలలిత మరణం, వైద్యం విషయంపై ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఆర్ముగస్వామి కమిషన్ ఈ నివేదికలో పలు అనుమానాలు వ్యక్తం చేయడమేగాక, ఓ 8మందిపై పూర్తిస్థాయి విచారణ జరపాలని కూడా సిఫారసు చేసింది. ఆ ఎనిమిది మందిలో మొదటి పేరు శశికళ. ఆమె వ్యవహారశైలిపై పూర్తిస్థాయి విచారణ జరిగితే జయలలిత చివరి దశలో అంతటి యాతన ఎందుకు అనుభవించవలసి వచ్చిందో,ఆమె మరణానికి కారణమేమిటో తెలుస్తుందని కూడా కమిషన్ అభిప్రాయపడింది.గత మంగళవారం (18,అక్టోబరు) తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్‌స్వయంగా ఈనివేదికను అసెంబ్లీలో ప్రవేశపెట్టారు. ఆక్షణం నుంచి మళ్లీగగ్గోలు మొదలయింది. జయలలిత, శశికళలకు అనుకూలంగా, వ్యతిరేకంగా మళ్లీ పెద్దఎత్తున వాదప్రతివాదాలు మొదలయ్యాయి. ఇప్పుడు ఏ నలుగురి మధ్య చర్చ జరిగినా ఈ నివేదిక గురించే కావడం విశేషం. జయలలిత మరణానికి కారణాలేమిటి? అనే ప్రశ్నకు ఈ ఆరేళ్లగా ఎవరి సమాధానంవారు చెబుతున్నారు. అయితే ఎక్కువమంది ఆమెది సహజమరణం కాదనీ, ఏదో కుట్ర జరిగిందనీ సందేహిస్తున్నారు. ఇప్పుడు కమిషన్ నివేదిక కూడా అదే నిర్ధారణ చేస్తుండడంతో జయలలిత మరణం ఉదంతం మళ్లీ సంచలనం సృష్టిస్తోంది.జయలలిత మరణించేనాటికి ఒ.పన్నీర్ సెల్వం ముఖ్యమంత్రిగా ఉన్నారు. జయలలితకు ఆయన అత్యంత విశ్వాసపాత్రునిగా చెప్పుకొనేవారు. అన్నా డిఎంకెలోని మరోవర్గం నాయకుడైన పళని స్వామితో సయోధ్యకు వచ్చిన పన్నీర్‌తర్వాత అధికారంఆయనకు అప్ప గించారు.ఆ వెంటనే పళనిస్వామి జస్టిస్ ఆర్ముగస్వామి కమిషన్‌ను ఏర్పాటుచేసి జయలలిత మరణానికి దారితీసిన పరిస్థితులపై దర్యాప్తు జరపమన్నారు. అప్పటి నుంచి విచారణ జరిపినకమిషన్ రెండునెలల క్రితం ఆగస్టులో ప్రభుత్వానికి నివేదిక సమర్పించింది. దానిని 'క్షుణ్ణంగా' పరిశీలించిన ప్రభుత్వం గతవారం అసెంబ్లీకి సమర్పించడంతో ఇప్పుడది కొత్త దుమారం రేపుతోంది. జయలలిత 2016డిసెంబరు4వ తేదీ మధ్యాహ్నమే మృతి చెందారనీ,అయినా 5వ తేదీఅర్ధరాత్రి మాత్రమే అధికారికంగా ప్రకటించారనీ మీడియాలో అప్పట్లోనే అనుమానాలు వ్యక్తమయ్యాయి.అదేంలేదు, ఆమె5వ తేదీ అర్ధరాత్రి మరణించారంటూ ఆరోజురాత్రి అపోలో ఆస్పత్రి చైర్మన్ కూడా ఒక ప్రకటన చేశారు. కానీ ఆ ప్రకటనలో అపోలో ఆస్పత్రిచెప్పిన విషయం అసత్యమని కమిషన్ స్పష్టంచేసింది. మీడియా అనుమానించినట్లు 4వ తేదీ మధ్యాహ్నమే జయలలిత మరణించారనీ, కానీ ఏకారణాలవల్లనో 5వ తేదీ అర్ధరాత్రి దాకా ఆస్పత్రివర్గాలు ప్రకటించలేదనీ, ఈలోగా చాలా వ్యవహారం జరిగిందనీ, అది వాస్తవంగా వెలుగులోకి రావాలంటే శశికళసహా ఎనిమిది మందిపై పూర్తిస్థాయి దర్యాప్తు జరపాలనీ కమిషన్ పేర్కొంది.ఇక ఈ డొంక కదలాలంటే ఆ ఎనిమిది మందిపై విడివిడిగా సమగ్ర దర్యాప్తు జరగాల్సి ఉంది.జయలలిత వ్యక్తిగత వైద్యుడు కెఎస్ శివకుమార్ శశికళ బంధువే కావడం గమనించవలసిన అంశం. వారిద్దరితోపాటు అప్పటి ఆరోగ్యశాఖ కార్యదర్శి డాక్టర్ జె.రాధాకృష్ణన్, ఆరోగ్యమంత్రి సి. విజయభాస్కర్, అప్పటి ముఖ్యకార్యదర్శి రామ్మోహన్ రావు,అపోలో చైర్మన్‌డా.ప్రతాప్ సి.రెడ్డి, అపోలో వైద్యులు డా. వైవిసి రెడ్డి, డా.బాబూ అబ్రహాంలను పూర్తిగా విచారిస్తే అన్నివిషయాలు బయటకు వస్తాయని కమిషన్ అభిప్రాయపడింది.వారితీరు అనుమానాస్పదంగా ఉన్నదనీ, కొన్నికీలక ఆధారాలు దొరికినందున తాము ఈ సిఫారసు చేస్తున్నామనీ కమిషన్ తెలిపింది. జయలలితకు అందించిన వైద్యం పూర్తిగా శశికళ కనుసన్నల్లో జరిగిందనీ,చివరి ఆ73 రోజులు, ముఖ్యంగా చివరి ఆ 31గంటలు ఏంజరిగిందో శశికళకు మాత్రమేపూర్తిగా తెలుసుననీ కమిషన్ స్పష్టం చేసింది.జయలలితకు ఆమెనివాసం పొయెస్‌గార్డెన్‌లో కొందరు వ్యతిరేకులున్నట్లు ఈనివేదికద్వారా తెలుస్తోంది.ఆమెకు స్లోపాయిజన్ ఏదో జరుగుతున్నదనే అనుమానాలు కూడా అప్పట్లోనేవచ్చాయి.70 రోజులుపైగా జయలలితకు ఏంచికిత్సచేశారు?అసలు చేశారా,లేదా? లేక ఆమె మరణించడానికే మందులు వేశారా?గుండె ఆగినట్లు తెలిసిన తర్వాత 31 గంటల పాటు నడిచిన డ్రామాఏమిటి?సూత్రధారులెవరు?అనేప్రశ్నలకు సమాధానాలు తెలిస్తే ఇద్దరు, ముగ్గురికి కచ్చితంగా ఉరిశిక్ష కూడా పడవచ్చు. ఎందుకంటే అంతటి ఘోరమైన నేరంఅది.బలవంతంగా జయలలితను బలితీసుకొన్నారనేది ఆర్ముగస్వామి కమిషన్ నివేదిక ద్వారా స్పష్టమవుతోంది. తదుపరి విచారణ నిష్పాక్షికంగా జరిగితే అసలు దోషులు కూడా బయటపడతారు. కమిషన్ పేర్కొనని పన్నీర్‌సెల్వం పాత్ర ఏమిటో కూడా తెలుస్తుంది.కమిషన్ రిపోర్ట్ ఇప్పుడు డిఎంకె నాయకత్వం చేతిలో ఉన్నది గనుక ఆ విచారణ కూడా జరుగుతుందనీ, దోషులు ఎవరో తెలుస్తుందనే భావించాలి.●



జయలలిత

# ప్రతిష్టకు చేటు తెస్తున్న 'అనర్హత వేటు'!

పాకిస్థాన్

**గన్ని మోహన్**

అధికారం ఉంది కదా అని ఇష్టారీతిన అవినీతికి పాల్పడటం, పాలనలో తన పట్టుకోల్పోకుండా రాజ్యాంగం పొందుపరిచిన నిబంధనలను సైతం ఉల్లంఘించి ముందుకు పోయినా చట్టం కళ్లుకప్పి ఎవ్వరూ ముందుకుపోలేరనడానికి పాకిస్థాన్‌లో పాలకుల నిత్యకృత్యాలే కారణం అని చెప్పవచ్చు. ఇమ్రాన్ హయాంలో నవాజ్‌షరీఫ్‌పై అవినీతి కేసులు, అక్రమసంపాదనలు వంటి వాటిపై అభియోగాలుమోపి ఆయనకు జైలుశిక్షపడేలా చేయడం,ఆపై ఆయన జైలు జీవితం నుంచి మినహాయింపు పొంది చికిత్సల కోసం బ్రిటన్‌కు వెళుతుండటం, ఇప్పటికీ ఆయన బ్రిటన్‌లోనే కొనసాగుతుండటం వంటివి మనం చూస్తూనేఉన్నాం. తీరా ఎన్నికలు జరిగాక ఇపుడు పాకిస్థాన్‌లోఒకప్పుడు చక్రం తిప్పిన ఇమ్రాన్‌ఖాన్ ఇపుడు అనర్హత వేటుకు గురయ్యారు. అందులోనూ ప్రధాని హోదాను దుర్వినియోగం చేసారని, విదేశీశక్తులతో కలిసారని కాదు, వందల వేల కోట్లు సంపాదించేసారని కాదు, కేవలం ప్రధానిగా తనకు వచ్చిన విదేశీబహుమతులను భద్రపరచకుండా తక్కువ రేటుకు తానే కొనుగోలుచేసి తిరిగి వాటిని అత్యధిక ధరలకు అమ్ముకున్నారన్నది అభియోగాలు. దీనిపై నలుగురు సభ్యులున్న పాకిస్థాన్ ఎన్నికల కమిషన్ ఆయనపై వేటు వేసింది. ప్రజాప్రతినిధిగా ఆయన ఎన్నికల్లో పాల్గొనేందుకు వీలులేకుండా ఐదేళ్లపాటు అనర్హత వేటువేసింది. పాక్ నేషనల్ అసెంబ్లీలో ఇక ఇమ్రాన్ ఐదేళ్ల అడుగుపెట్టే వీలు లేకుండా ఉంది.ఇది కేవలం తన స్వలాభం, వ్యక్తిగత స్వార్థం వంటి వాటికే ఆయన ఈ మూల్యం చెల్లించుకోవాల్సి వచ్చిందన్నది నిర్వివాదాంశం. విదేశీ నేతల నుంచి వచ్చిన ఖరీదైన బహుమతులను పొందిన ఆయన అధికారులను తప్పుదారిపట్టించారన్నది ఎన్నికల కమిషన్ వాదన. ఇప్పటికే ఆయన అనేక న్యాయపరమైన వివాదాల్లో ఉన్నారు. అనేక కేసులను ఆయనపై బనాయిస్తే మరికొన్ని ప్రతిగా ఆయన సవాలు చేస్తూ దాఖలు చేసినవి మరికొన్ని.వాస్తవానికి ఇమ్రాన్ విపక్ష కూటమి లేవనెత్తిన అవిశ్వాస తీర్మానంతో ఆయన గద్దెదిగిపోయి న్యాయస్థానంలో సవాల్ చేసారు. ఏప్రిల్‌లో జరిగిన ఈపరిణామాలతో ఆయన పార్టీ పాకిస్థాన్ తెహ్రీక్ ఇ ఇన్‌సాఫ్‌కు ప్రస్తుతం ఉన్న సంకీర్ణ కూటమి ప్రభుత్వంతో గడ్డుసమస్యలే ఎదుర్కొంటున్నదని చెప్పాలి. ఇమ్రాన్‌పై నిర్ణయానికి కోపోద్రిక్తులైన ఆయన మద్దతుదారులు వాహనాలను సైతం దగ్ధంచేసారు. ఇమ్రాన్ అవినీతికి పాల్పడినట్లు ఆధారాలు రుజువయ్యాయని పేర్కొంటూ పాకిస్థాన్ ఎన్నికల కమిషన్ ఐదేళ్లపాటు ఆయనపై అనర్హతవేటు వేయడంతో పాటు అవినీతి నిరోధక చట్టాలపరిధిలో ఆయనపై చర్యలు తీసుకోవాలని కూడా సిఫారసులు చేసింది. వాస్తవానికి పాకిస్థాన్ కోర్టుల్లో ప్రజాప్రతినిధులపై నమోదయిన వ్యాజ్యాలను విచారించేందుకు సుదీర్ఘకాలం పడుతుంది. అంతేకాకుండా ఇపుడు ఎన్నికల కమిషన్ జారీచేసిన రూలింగ్‌తో పాక్‌లోని ప్రజాప్రతినిధులందరూ తమ ఆస్తిపాస్తులను వెల్లడించిన తర్వాతనే పోటీచేసే పరిస్థితి తలెత్తింది. ప్రభుత్వపరంగా ఏర్పాటు చేసిన మొఘల్ రాజుల కాలం నాటి తోషాఖానా విభాగానికి ప్రధానమంత్రిగా ఎవరున్నా విదేశీ పర్యటనల్లో వచ్చిన విలువైన బహుమతులను అక్కడ భద్రపరుస్తారు. రాజులు,రాజ్యాలు, రాజరిక వ్యవస్థల్లోను, మొఘల్‌చక్రవర్తులు, ఇప్పటికీ అరబ్‌రాజుల రాజ్యాల్లో ఈ సాంప్రదాయం కొనసాగుతోంది. ప్రభుత్వ అధికారులు అన్ని బహుమతులను ప్రకటించాలి. అంతేకాకుండా ఎవరైనా వాటిని తీసుకోవాలనుకుంటే నిర్దిష్టమైన విలువలకు తగ్గకుండా కొనుగోలు చేసుకునే సదుపాయం ఉంది. అయితే ఇమ్రాన్‌ఖాన్‌పరంగా ఆయన అతి తక్కువ విలువలకు వాటిని స్వీకరించి అత్యంత గరిష్ట ధరలకు అరబ్ వ్యాపారులకు విక్రయించారన్నది ప్రధాన ఆరోపణ. అయితే బహుమతిగ్రహీతలు తమకు వచ్చినవాటిలో 50శాతం విలువను జమచేసి తీసుకోవచ్చు. అయితే ఇమ్రాన్ అధికారంలో ఉన్నపుడు తనకు వచ్చిన బహుమతులను కేవలం 20శాతానికే విలువలు చెల్లించి తనసొంతం చేసుకున్నారని అభియోగాలు నమోదయ్యాయి. అలాగే మరికొన్ని బహుమతులను జాతీయ భద్రత దృష్ట్యా బయటకు వెల్లడించలేదని కూడా ఆయన వాదనలు వినిపించారు. సుమారు లక్ష డాలర్ల విలువైన బహుమతులు ఆయన సొంతం చేసుకుని అంతకు రెండు రెట్లు ధరలకు ఆయన విక్రయించారని అప్పటి విపక్షం ప్రస్తుత పాలకపక్ష నేతలు ఫిర్యాదులు చేసారు. న్యాయస్థానాల్లో పిటిషన్లు వేసారు. ఎన్నికల సంఘానికి ఫిర్యాదులుచేసి అనర్హత వేటువేయాలని డిమాండ్ చేసారు. కోర్టులు ఈ ఉత్తర్వులను కొట్టివేస్తే తప్ప ఇపుడు ఇమ్రాన్‌కు రాజకీయాల్లో కొనసాగే అవకాశం లేకుండాపోతోంది. వాస్తవానికి వచ్చే అక్టోబరులో నేషనల్ అసెంబ్లీకి ఎన్నికలు జరగాల్సి ఉంది. ఈలోపే ఇమ్రాన్‌కు ఈ చిక్కు సమస్యలు ఎదురయ్యాయి. ఇందుకోసం ఇమ్రాన్ ఉన్నత న్యాయస్థానాల్లో సవాల్ చేస్తామని ప్రకటించారు. ఈలోపు తన బల నిరూపణ చేసుకునేందుకు పిటిఐ కేడర్‌ను మొత్తం వీధుల్లో మొహరింపచేసారు. కొందరు ఆగ్రహావేశాలతో రగిలిపోయారు. వాహనాలు దగ్ధంచేసారు. అంతే కాకుండా పిటిఐ సభ్యులు మొత్తం నేషనల్ అసెంబ్లీ అంటే పాక్ పార్లమెంటు నుంచి వైదొలిగి ఉప ఎన్నికలకు డిమాండ్ చేయాలన్న ప్రణాళికలు కూడా ఇపుడు కనిపిస్తున్నాయి. ఏదిఎలా ఉన్నా క్రికెట్ రంగం నుంచి ప్రత్యేకపార్టీని స్థాపించి రాజకీయాల్లో అంచెలంచెలుగా ఎదుగుతూ ప్రధాని పదవిని చేపట్టిన ఇమ్రాన్‌ఖాన్ ఇపుడు తనకున్న సంకుచిత వైఖరి కారణంగానే మరో గడ్డ సమస్యను ఎదుర్కొన్నారని స్పష్టం అవుతోంది. పాక్ మాజీ ప్రధానికి ఇపుడు న్యాయవ్యవస్థ మినహా మరే ఇతర వ్యవస్థలు రక్షించలేవని స్పష్టం కావడంతో ఇపుడు ఇతర కేసులతో పాటు ఈ కేసును కూడా ఎదుర్కొనాల్సివస్తోంది. ●




ఇమ్రాన్‌ఖాన్

# దేశ పురోగతికి రాజ్యాంగం అవసరమే

**నాదెండ్ల శ్రీనివాస్**

దేశంలోని ప్రగతిశీల, ప్రజాస్వామ్య శక్తులన్నీ రాజ్యాంగ రక్షణ ఒక ముఖ్యమైన కర్తవ్యంగా భావిస్తున్నాయి. దేశ పురోగతికి రాజ్యాంగం అవసరమే తప్ప ఆటంకం కాదని గుర్తించాయి. గతంలో వామపక్ష పార్టీలు రాజ్యాంగం గురించి పెద్దగా పట్టించుకోకపోవచ్చు. సరిగ్గా రాజ్యాంగాన్ని అమలులోకి తీసుకురాగలిగితే తాము కోరే ప్రజాతంత్ర విప్లవ దశను పూర్తి చేయొచ్చని ఇప్పుడు దాదాపు అన్ని వామపక్షాలు గుర్తించాయి. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ భారత రాజ్యాంగాన్ని రాజ్యాంగ సభ ముందు ప్రవేశపెడుతూ రాజ్యాంగం ఎంత మంచిదైనప్పటికీ దాన్ని అమలుచేసే పాలకులు మంచివారు కాకపోతే ఆ రాజ్యాంగం చెడ్డదిగా నిరూపించబడుతుందన్న విషయాన్ని గమనించారు. నేటి నుండిమనం వైరుధ్య భరిత జీవితంలోకి ప్రవేశించబోతున్నాం. రాజకీయాలలో సమానత్వం పొందినా సామాజిక, ఆర్థిక హక్కుల విషయంలో సమానత్వం రాలేదు.ఈ వైరుధ్యాన్ని ఎంతకాలం కొనసాగించాలి. సామాజిక, ఆర్థిక జీవితాల్లో సమానత్వాన్ని ఎంతకాలం తిరస్కరించాలి. మనం ఎంతకాలం తిరస్కరిస్తే మన రాజకీయ ప్రజాస్వామ్యం అంత ప్రమాదంలో పడిపోతుంది. అందువలన ఈ వైరుధ్యాన్ని సాధ్యమైనంత త్వరగా పరిష్కరించాలి. లేకుంటే అసమానతలతో బాధపడేవారు ఈ రాజ్యాంగ అసెంబ్లీ చాలా శ్రమతో నిర్మించి రాజకీయ ప్రజాస్వామ్య నిర్మాణాన్ని కూల్చేస్తారని హెచ్చరించారు. ఆ హెచ్చరిక నేడు వాస్తవ రూపం ధరించిందనే అవగాహన అభ్యుదయ శక్తులన్నింటికి వచ్చి అంబేద్కర్ హెచ్చరికను ఏకీభవించాయి. నరేంద్రమోడీ నాయకత్వంలోని బిజెపి కేంద్ర ప్రభుత్వం నేడు మన భారత రాజ్యాంగ మౌళిక సూత్రాలపైన దాడిని వివిధ రూపాలలో తీవ్రతరం చేస్తున్నది. పరోక్షంగాను, కొన్ని సందర్భాల్లో ప్రత్యక్షంగా కూడా మనుధర్మశాస్త్రాన్ని రాజ్యాంగంలోకి చొప్పించే ప్రయత్నాలను ముమ్మరం చేస్తోంది. నిజానికి భారత రాజ్యాంగం రూపుదిద్దుకుంటున్న నాటి నుండే దానిపై హిందుత్వశక్తులు దాడి ప్రారంభించాయి. వేదాల తరువాత మనుస్మృతి హిందూజాతికి అత్యంత పూజనీయమైనది. పురాతన కాలం నుండి మన సంస్కృతీసంప్రదాయాలు, ఆలోచనలు ఆచరణ వీటన్నింటికీ మనుస్మృతే భూమిక. ఇది శతాబ్దాల నుండి మన జాతి ఆధ్యాత్మిక జీవన గమ్యం. నేటికీ కోటానుకోట్ల హిందువులు మనుస్మృతి నియమాలు పాటిస్తున్నారు. అందువలన మనుస్మృతి హిందూ చట్టమే రాజ్యాంగం అని ప్రకటించాడు. 1949 నవంబర్ 26న భారత రాజ్యాంగం ఆవిష్కరించబడితే 30వ తేదీనే ఆర్ఎస్ఎస్ పత్రిక ఆర్గనైజర్ మన రాజ్యాంగంలో పురాతన భారతంలోని తిరుగులేని రాజ్యాంగ పరిణామ ప్రస్తావన లేదు, మనుధర్మ శాస్త్రం అత్యంత పురాతనమైనది. అందులోని ప్రతి అంశం నేటికీ యావత్ ప్రపంచ మన్ననలను అందుకుంటున్నది. ఇప్పటి మన రాజ్యాంగం పాశ్చాత్య దేశాల రాజ్యాంగాల నుండి వివిధ అధికరణలను అరువు తెచ్చి భారీగా జాతుల కలగూరగంపగా రూపొందించబడినది. ఇందులో మనది అని చెప్పుకోవడానికి ఏమీలేదని ప్రకటించారు. ఈ విధంగా అవకాశం దొరికినప్పుడల్లా భారత రాజ్యాంగంపై దాడి చూస్తూనే వస్తున్నారు. ఉమ్మడి జాబితాలో ఉన్న విద్య, విద్యుత్ వంటి రంగాలలో నేడు నిరంకుశంగా చొరబడి చేస్తున్న చట్టాలు రాష్ట్రాల హక్కులను ఒకదాని తరువాత ఒకటి కాలరాస్తూ భారత రాజ్యాంగం ఫెడరల్ స్వభావాన్ని అంతం చేస్తున్న ప్రయత్నాలను చూస్తే ఒక విషయం స్పష్టమవుతుంది. స్వాతంత్ర్యోద్యమం ముందుకు తెచ్చిన లౌకికతత్వం, ఫెడరలిజం, సామాజిక న్యాయం వంటి ఉన్నత విలువలకు చెల్లుచీటీ ఇచ్చి రాజ్యాంగాన్ని మనుధర్మశాస్త్రం ఆధారంగా నడిపించే దేశంగా మార్చనున్నారు. అయితే ఇప్పుడిది కొత్తేమీకాదు. సంఘ్ పరివార్‌శక్తులు అవకాశం దొరికినప్పుడల్లా రాజ్యాంగాన్ని ధ్వంసం చేయడానికే ప్రయత్నించాయి. 1998లో బిజెపి నాయకత్వంలోని



*రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ భారత రాజ్యాంగాన్ని రాజ్యాంగ సభ ముందు ప్రవేశపెడుతూ రాజ్యాంగం ఎంత మంచిదైనప్పటికీ దాన్ని అమలుచేసే పాలకులు మంచివారు కాకపోతే ఆ రాజ్యాంగం చెడ్డదిగా నిరూపించబడుతుందన్న విషయాన్ని గమనించారు. నేటి నుండి మనం వైరుధ్యభరిత జీవితంలోకి ప్రవేశించబో తున్నాం. రాజకీయాలలో సమానత్వం పొందినా సామాజిక, ఆర్థిక హక్కుల విషయంలో సమానత్వం రాలేదు. ఈ వైరుధ్యాన్ని ఎంతకాలం కొనసాగించాలి. సామాజిక, ఆర్థిక జీవితాల్లో సమానత్వాన్ని ఎంతకాలం తిరస్కరించాలి. మనం ఎంతకాలం తిరస్కరిస్తే మన రాజకీయ ప్రజాస్వామ్యం అంత ప్రమాదంలో పడిపోతుంది. అందువలన ఈ వైరుధ్యాన్ని సాధ్యమైనంత త్వరగా పరిష్కరించాలి. లేకుంటే అసమానతలతో బాధపడేవారు ఈ రాజ్యాంగ అసెంబ్లీ చాలా శ్రమతో నిర్మించిన రాజకీయ ప్రజాస్వామ్య నిర్మాణాన్ని కూల్చేస్తారని హెచ్చరించారు.*

ఎన్డీయే ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పుడు రాజ్యాంగాన్ని సమీక్షించడానికి వెంకట్రామయ్య కమిషన్‌ను నియమించింది. 2014లో మోడీ అధికారంలోకి వచ్చినతర్వాత రాజ్యాంగ పీఠికలో ఉన్న లౌకిక,సోషలిస్ట్ అన్న పదాలు లేకుండా 2015 రిపబ్లిక్ డే నాడు ప్రభుత్వ వాణిజ్య ప్రకటన వెలువడింది. 2019లో మోడీ రెండవసారి అధికారం చేపట్టిన తర్వాత ఇప్పుడు రాజ్యాంగంపై మరింత తీవ్రమైన దాడి జరుగుతున్నది. పౌరసత్వాన్ని మత ప్రాతిపదికన సవరించే పౌరసత్వ సవరణ చట్టాన్ని తీసుకొచ్చింది. రాబోయే రోజుల్లో బిజెపి ప్రభుత్వం మతస్వేచ్ఛకు సంబంధించిన అధికరణ 25, మైనారిటీలకు విద్యాసంస్థలను ఏర్పాటు చేసుకోవడం గురించి ఉన్న అధికరణం 30 లాంటి ముఖ్యమైన వాటిని కూడా సవరించి రద్దు చేయడానికి తీవ్రంగా ప్రయత్నిస్తోంది. దేశానికి అధ్యక్ష తరహా పాలన కావాలనే తన భావనను ముందుకు తీసుకొచ్చి ఇక ఇప్పుడు ఏక సమయంలో పార్లమెంట్, అసెంబ్లీలకు ఎన్నికలు జరపాలనే తన ప్రతిపాదనకు మద్దతు సమీకరించేందుకు ప్రయత్నిస్తున్నది. ఇకపోతే న్యాయవ్యవస్థ, ఎన్నికల కమిషన్, సిబిఐ, ఇడి, ఆర్‌బిఐ మొదలైన రాజ్యాంగ అధికార వ్యవస్థలు కూడా హిందూత్వ ఎజెండాకు అనుగుణంగా వ్యవహరించాలన్న ఒత్తిడికి నేడు గురవుతున్నాయి. ప్రజాస్వామ్యం ప్రకారం పని చేయడానికి ప్రస్తుతం రాజ్యాంగం కల్పించే అవకాశాన్ని వినియోగించుకొని హిందూ రాజ్యాన్ని తీసుకురావడమే లక్ష్యంగా సంఘ్‌పరివార్ పనిచేస్తున్నది. సంఘ్ పరివార్ మెజారిటీ వాదాన్నే ప్రజాస్వా మ్యంగా పరిగణిస్తుంది. నాయకుడి ప్రాతిపదికన నియంతృత్వ ప్రభుత్వం ఉండాలని అది కోరుకుంటుంది. ప్రజాస్వామ్యం అనేది పాశ్చాత్య భావన అని, అది భారతదేశానికి తగినది కాదని ఆర్ఎస్ఎస్ విశ్వసిస్తుంది. హిందూ రాజ్యం నిస్వార్థపరులైన, ఆత్మత్యాగం చేయగలిగిన బృందంచే న్యాయబద్ధంగా పరిపాలింప బడాలని గోల్వాల్కర్ రాశాడు. బిజెపి విధానాలను ఏమాత్రం విమర్శించినా వారిని జాతి వ్యతిరేకులుగాను, పాకిస్థాన్ అనుకూల వ్యక్తులగాను, చైనా అనుకూల శక్తులుగాను, ముద్రవేస్తున్నారు. ఇప్పుడు భిన్నాభిప్రాయాన్ని వ్యక్తం చేసే వారిపై రాజద్రోహ నేరాన్ని మోపడం సర్వసాధారణం అయిపోయింది. బిజెపి పాలిత రాష్ట్రాలలోను, ఢిల్లీలోని విశ్వవిద్యాలయ విద్యార్థులపై, సిఎఎకు వ్యతిరేకంగా నిరసన వ్యక్తం చేసిన వారిపైన అణచివేత చర్యలు బిజెపి నిరంకుశ, ప్రజాతంత్ర వ్యతిరేక స్వభావాన్ని బట్టబయలు చేస్తున్నాయి.ఒక్కరాజకీయ రంగంలోనే కాకుండా సామాజిక, సాంస్కృతిక రంగాలలో కూడా నియంతృత్వానికి రంగం సిద్ధం చేయబడుతున్నది. పశుమాంస భక్షణపై నిషేధం, నైతిక పోలీసింగ్, కళాకారులను, సాంస్కృతిక ఉత్పత్తులను హిందూ వ్యతిరేకమైనవని తెగనాడటం, ఉన్నత విద్యాసంస్థలపై దాడులు చేయడం, హిందూత్వ విలువలకు కట్టుబడి ఉండాలని డిమాండ్ చేయడం, కళలను సెన్సార్‌షిప్‌కు గురిచేయడం, కళాకారులను బెదిరించడం ఇవన్నీ కూడా నియంతృత్వదాడులకు ఉదాహరణలుగా ఉన్నాయి. రామ జన్మభూమి, ఆవు లాంటి చిహ్నాలను మతపరమైన సమీకరణ కోసం సంఘ్‌పరివార్ వినియోగించుకుంటున్నది. ఇంత బహిరంగ పక్షపాతాన్ని మతతత్వ ప్రభుత్వాలను అటు కేంద్రంలోగానీ, ఇటు బిజెపి నాయకత్వంలో నడుస్తున్న రాష్ట్ర ప్రభుత్వాలనుగానీ ఇంతకు ముందెన్నడూ ఈ 75 సంవత్సరాల స్వతంత్ర భారతదేశం ఎరుగదు. భారతరాజ్యాంగంలోని మౌలికసూత్రాలకు ఇవన్నీ భిన్నం. అందుకే ఒక పథకం ప్రకారం ప్రస్తుత రాజ్యాంగాన్ని నిర్వీర్యపర్చి మనుధర్మ స్ఫూర్తితో రాజ్యాంగం తీసుకురావడానికి పెద్ద కుట్ర జరుగుతోంది. కేంద్ర ప్రభుత్వం కానీ, దాని నాయకుడు నరేంద్రమోడీ చెప్పే సబ్ కా సాత్, సబ్ కా వికాస్ అన్న నినాదమే పచ్చి అబద్ధం. కాబట్టి ప్రగతిశీల, ప్రజాస్వామిక శక్తులన్నీ ఈ కుట్రలను తిప్పికొట్టి ప్రజాస్వామ్యం, ఫెడరలిజం, లౌకికతత్వం, సామాజిక న్యాయం, భిన్నత్వంలో ఏకత్వం వంటి రాజ్యాంగ విలువలను కాపాడుకోవాలి. ●

# వైభవంగా శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారి శాంతి కళ్యాణం



సఖినేటిపల్లి అక్టోబరు 22, ప్రభాత వార్త: సఖినేటిపల్లి మండలం, అంతర్వేది గ్రామంలో వేంచేసియున్న శ్రీలక్ష్మీనరసింహస్వామివారి దేవస్థానము నందు శ్రీ స్వామి వారి శాంతి కళ్యాణము అత్యంత వైభవముగా జరిగినది. ప్రధానార్చకులు ఆధ్వర్యములో శాంతి కళ్యాణం లో 21 జంటలు పాల్గొన్నారు. వారికి కల్యానాంతరం కండువాతో సత్కరించి, తీర్ధ ప్రసాదం, వేదా ఆశీర్వాదం ఇచ్చినారు. ఈకార్యక్రమములో ఆలయ అసిస్టెంట్ కమీషనర్ వి. సత్యనారాయణ, ఆలయ పర్యవేక్షకులు పి. విజయ సారధి, ఆచార్య, అర్చక, వేదపండితులు, సిబ్బంది మరియు భక్తులు పాల్గొన్నా రు.

## అన్నప్రసాద ట్రస్ట్ కు రూ.లక్షా 50వేలు విరాళం



అయినవిల్లి, అక్టోబర్ 22 ( ప్రభాత వార్త ) : హైదారాబాద్ - రామంతపూర్ కు చెందిన బులుసు పద్మనాభం, దుర్గామహాలక్ష్మి దంపతుల కుటుంబ సభ్యులు అంబేద్కర్ కోనసీమ జిల్లా అయినవిల్లి విఘ్నేశ్వర స్వామి వారిని శనివారం దర్శించుకుని విఘ్నేశ్వర అన్నప్రసాద ట్రస్ట్ కు రూ. 1,50,000లు విరాళంగా ఇచ్చినట్లు ఆలయ ఇఓ ముదునూరి సత్యనారాయణ రాజు తెలిపారు. విరాళాలు ఇచ్చిన భక్తులకు ఆలయ ప్రధాన అర్చకులు వేద ఆశీర్వచనం అందజేసి, శేష వస్త్రములతో సత్కరించి స్వామి వారి చిత్రపతాన్ని అందజేసారు.

## పండగ మాటున పైరవీలు...



బిక్కవోలు , అక్టోబర్22, (ప్రభాత వార్త): దేశవ్యాప్తంగా ప్రజలందరూ ఆనందంగా జరుపుకొనే పండగ దీపావళి. చెడు అంతం మంచి ప్రారంభం నకు సంకేతం దీపావళి. దీపావళి అంటే ఆ రోజు రాత్రి కాల్చే బాణసంఛా కార్యక్రమమే ముఖ్యమైనది. దీని నిమిత్తం కోట్లాది రూపాయల వ్యాపారం జరుగుతుంది.గతం లో ఎక్కువ శాతం శివ కాశి నుండి బాణసంచా తెచ్చి చిన్ని చిన్ని దుకాణాలు ఏర్పాటు చేసి ప్రజలకు బాణసంచా విక్రయించే వారు.ప్రస్తుత రోజుల్లో ఎక్కడకక్కడ తయారీ సంస్థలు ఏర్పడి బాణసంచా అనుకూలంగా అందిస్తున్నారు. సంవత్సరం అంతా కష్టపడి తయారు చేసిన మందుగుండు సామగ్రి లాభ నష్టాలు ఈ ఒక్క రోజు మీదే ఆధార పడి ఉంటాయి.ఏ కారణం చేతనైన ముసురు పట్టి వర్షం వస్తే అంతే సంగతులు.బాణసంచా తయారీకి కావలసిన కార్మికుల ను బోలెడంత అడ్వాన్సులు ఇచ్చి ,బోలెడంత ముడి సరుకులకు పెట్టుబడులు పెట్టుకొని ప్రభుత్వ అనుమతి తో ఈ సంస్థలు నడుస్తాయి. చిన్ని వ్యాపారులు,గ్రామాలలో నిరుద్యోగులు కొద్దిగా పెట్టుబడులు తెచ్చుకొని ఈ తయారీ సంస్థల వద్ద హోలేసేల్ గా ఖరీదు చేసుకొని ఒక్క రోజు ముందు దుకాణాలు ఏర్పాటు చేసుకొని వీటిని అమ్ముకొని కొద్ది లాభాలు సంపాదిస్తారు.అదికూడా ఆ రోజు వరుణుడు కరుణిస్తే నే. ఒక పక్క అనేక జాగర్త లు తీసుకొంటు ,ప్రభుత్వ నిబంధనలు పాటిస్తూ వున్నా ఈ వ్యాపారస్తులను అనేక మంది డబ్బుల కోసం వేదిస్తూనే వుంటారు. గతం లో వచ్చిన అధికారులకు కొద్దిగా బాణసంచా కిట్టు ఇచ్చి పంపించి వేసే వారు. కాలం మారింది అందరూ మారారు.ఈ సంవత్సరం పోలీస్,రెవిన్యూ, ఫైర్,ఇంకా అనధికార సంస్థలు ఎవరికి వారే టార్గెట్లు పెట్టి మరీ డబ్బులు వసూలు చేస్తున్నట్టు సమాచారం. పెదపూడి మండలం లో రెవిన్యూ డిపార్ట్ మెంట్ వారే ఒక్కో దుకాణం కు 20వేలు వరకు వసూలు కు డిమాండ్ చేస్తున్నట్లు సమాచారం. తగిన పెట్టుబడి పెట్టి ఆరుగాలం శ్రమించి తయారు చేసిన హోల్ సేల్ వ్యాపారి దగ్గర కొన్న సమాగ్రికి బిల్లు ఉంటుంది.ఆ బిల్లు ఆధారంగా అమ్ముకోవడానికి సింగిల్ విండో పర్మిషన్ ప్రభుత్వం గ్రామం లోనే ఇచ్చే ఏర్పాటు చేస్తే ఈ బ్లాక్ మెయిల్ దారులకు అవకాశం ఉండదు. యువకులు బృందాలు గా ఏర్పడి చేసుకొనే ఈ ఒక్క రోజు చిన్న వ్యాపారం లో వచ్చే చిన్న లాభాలను కూడా దోచుకు పోవాలని చూసే అధికారులు మిగిలిన బ్లాక్ మెయిల్ దారుల విధానం మారాలి అని అందరూ ఆశిస్తున్నారు.

## వెంకన్న బ్రహ్మోత్సవాలకు పోటెత్తిన భక్తులు,



ఆత్రేయపురం, అక్టోబర్ 22 (ప్రభాతవార్త) : డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆత్రేయపురం మండలంలో కోనసీమ తిరుమల గా ప్రసిద్ధిగాంచిన వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి 10వ వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా శనివారం 9వ రోజు పెద్ద సంఖ్యలో భక్తులు పోటె త్తారు. రికార్డు ఆదాయం 14 లక్షల 79 వేల 609 రూపాయలు లభించింది. ఉదయం స్వామివారి శ్రీ చక్రస్నానం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఆలయంలో జరిగే కార్యక్రమాలకు ముఖ్యఅతిథిగా రాష్ట్ర ప్రభుత్వ విప్, పీయూసీ చైర్మన్,కొత్తపేట ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి దంపతులు హాజరైమహా శాంతి హోమము, మహా పూర్ణాహుతి, మహదాశీర్వచనము తదితర కార్యక్రమాలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ రుద్రరాజు రమేష్ రాజు, ఆలయ ఈవో ముదునూరి సత్యనారాయణ రాజు, ఆలయ పర్యవేక్షకులు ఏం రాధాకృష్ణ, శ్రీదేవి, సిబ్బంది రామానుజన్, ఆలయ కమిటీ సభ్యులు రెడ్డి చంటి రవి దేవి, పి సురేష్ రాజు, మెర్ల వెంకటేశ్వరరావు, ఏపుగంటి కనకారావు, మన్యం భాను, శనగల సత్యనారాయణ, రొట్టె రాజబాబు, ఆలయ అర్చకులు సిబ్బంది ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి పెద్ద సంఖ్యలో భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమాలలో వాడపల్లి గ్రామ సర్పంచ్ పోచిరాజు బాబురావు దంపతులు, ఏపుగంటి వీరరాఘవులు పాల్గొన్నారు.



తూర్పుగోదావరి
కాకినాడ. కోనసీమ.
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త

# ఎర్తకం రాక్ ఫీల్డ్ డ్యాం పూర్తి అయితేనే కుడి ఎడమ కాలువకు నీరు..

### - జల వనరులు శాఖ మంత్రి అంబటి రాంబాబు..

### - ప్రపంచ వారసత్వ సంపద గా ధవళేశ్వరం బ్యారేజ్ కు గుర్తింపు గర్వ కారణం...





రాజమండ్రి, అక్టోబర్ 22(ప్రభాతవార్త బ్యూరో): పోలవరం ప్రాజక్టులో అతికీలకమైనది ఎర్తకం రాక్ ఫీల్డ్ డ్యాం అని అది పూర్తి అయితేనే కుడి ఎడమ కాలువకు నీరు ఇవ్వగలమని తొలినుంచి నేను చెప్పడం జరుగుతోందని రాష్ట్ర జల వనరులు శాఖ మంత్రి అంబటి రాంబాబు శనివారం ధవళేశ్వరంలో పాత్రికేయుల సమావేశంలో స్పష్టం చేశారు. ఈ రాక్ ఫీల్డ్ డ్యాం కోసం ప్రోజెక్టు ప్రాంతంలో భూమిలోకి ధయాఫ్రం వాల్ నిర్మాణంచేపట్టవలసిందన్నారు. ఈ పోలవరం ప్రాజెక్టుకు అత్యంత కీలకమన్నారు. గోదావరి నదికి పై నుంచి వచ్చే నీటి ప్రవాహాన్ని మల్లించి అక్కడ స్పిల్ వే కట్టి నది ప్రవాహానికి అడ్డంగా ధయా ఫ్రమ్ వాల్ నిర్మాణం చేపడుతున్నాము. ఎందుకంటే ఆ ప్రాంతంలో ఇసుక మేటలు ఉండటంతో ప్రాజెక్టు నిర్మాణ ప్రతిష్ట కోసం రాక్ ఫీల్డ్ డ్యాం వద్ద ధయాఫ్రంవాల్ ను నిర్మాణం చేపట్టాల్సి ఉందన్నారు. ఇందుకు బిన్నంగా ప్రోజెక్టు నిర్మాణంలో ధయాఫ్రం వాల్ ను చేపట్టారు. చుట్టూ కాపర్ డ్యాం కట్టి అనంతరం రాక్ ఫీల్డ్ డ్యాం నిర్మించాల్సి ఉంది. లేకపోతే ప్రోజెక్టు భద్రతకు విఘాతం కలుగుతుందన్నారు. కాపర్ డ్యాంను రాక్ ఫీల్డ్ డ్యాం కట్టకుండా ధయాఫ్రం వాల్ నిర్మించడం అనాలోచన నిర్ణయమన్నారు. ఈ పరిస్థుతులు దృష్ట్యా ధయాఫ్రం వాల్ యొక్క యదార్థ స్దితి గతులు తెలుసుకోవడం కష్టంసాధ్యంగా ఉన్నందున ప్రోజేక్టు నిర్మాణం ఎప్పుడు పూర్తి చేస్తామన్నది తగిన తనిఖీలు, పరీక్షలు చేసి ధయాఫ్రం వాల్ యొక్క స్థితి గతలు పూర్తి స్థాయిలో తెలుసుకున్న తరువాతే ఒక ప్రకటన చేయగలుతామన్నారు. ప్రస్తుతం వరదల నేపథ్యం వలన పరిక్షలు చేయడంలో అంతరాయం ఏర్పడిందన్నారు.

**ప్రపంచ వారసత్వ సంపద గా ధవళేశ్వరం బ్యారేజ్ గుర్తింపు గర్వ కారణం...**

ప్రపంచ వారసత్వ సంపద గా ధవళేశ్వరం బ్యారేజ్ గుర్తింపు మనందరికీ గర్వ కారణం అని రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు, జిల్లా ఇంఛార్జి మంత్రి సిహెచ్. వేణుగోపాల్, హోం మంత్రి తానేటి వనితలు పేర్కొన్నారు. శనివారం స్థానిక ధవళేశ్వరం బ్యారేజ్ ప్రాంతంలో ఐ సి ఐ డి అవార్డ్ స్వీకరణ అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సభకు ముఖ్య అతిథిగా మంత్రులు, అధికారులు, రైతులు తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు మాట్లాడుతూ కరువు కాటకాలతో ఈ ప్రాంతం అల్లాడుతుంటే, 1847 లో బ్రిటిష్ ప్రభుత్వం కాటన్ దొర ను ఇక్కడ అధ్యయనం చేయడం కోసం పంపించడం జరిగిందన్నారు. ఆనాడు సర్ అర్థర్ కాటన్ దొర బ్యారేజ్ నిర్మాణం పనులు చేపట్టి పూర్తి చెయ్యడం ద్వారా నేడు కూడా ఇక్కడి ప్రజలు గుండెల్లో చిర స్థాయి గా నిలిచారన్నారు. ఇదే సందర్భంలో మరో వ్యక్తిని గుర్తు చేసుకోవలసి ఉందని, ఆయనే డా వైయస్ రాజశేఖరరెడ్డి పోలవరం ప్రాజెక్టు పనులు ప్రారంభించడం జరిగిందన్నారు. ఆనాడు కాటన్ మహాశయుడు నిర్మించిన ప్రాజెక్ట్ 100 సంవత్సరాలు దాటి ఇక్కడి ప్రాంతం సస్యశ్యామలం అవ్వడం తో ప్రపంచ వారసత్వ సంపదగా గుర్తింపు రావడం జరిగిందని తెలిపారు. వైయస్ రాజశేఖరరెడ్డి పులిచింతల ప్రాజెక్టు నిర్మాణం చేపట్టి పూర్తి చేశారని అన్నారు. రెండు కోట్ల సి ఎస్ ఆర్ నిధులతో కాటన్ బ్యారేజ్ రహదారి పనులు పూర్తి చెయ్యడం జరుగుతుందని అన్నారు. కాటన్ మ్యూజియం ను కూడా అభివృద్ధి చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు. ఐ సి ఐ డి ఆధ్వర్యంలో ప్రపంచ హెరిటేజ్ స్ట్రక్చర్ కార్యక్రమం భారతదేశంలో జరుగుతుండగా, ఆ కార్యక్రమం విశాఖపట్నం లో నిర్వహించడం జరుగుతోందని మంత్రి అన్నారు. జిల్లా ఇంఛార్జి మంత్రి రాష్ట్ర బీసీ సంక్షేమ, సమాచార పౌర సంబంధాల, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి సిహెచ్. శ్రీనివాస్ వేణుగోపాల కృష్ణ మాట్లాడుతూ, ఈరోజు ఒక చారిత్రాత్మక రోజని అన్నారు. గాలి, నీరు, ఆహారం మానవ జీవనానికి ఆయువు పట్టు అన్నారు. మనం తినే ప్రతి బియ్యం గింజ లో సర్ అర్ధర్ కాటన్ ఉన్నాడు అనడం అతిశయోక్తి లేదన్నారు. కాటన్ బ్యారేజ్ కి ప్రపంచ పురాతన కట్టడంగా గుర్తింపు రావడం ఈరోజు ఆ అవార్డ్ తీసుకున్న జలవనరుల శాఖ మంత్రి నిజంగా ధన్యుడన్నారు. చరిత్రలో ఆయన పేరు కూడా చిర స్థాయి గా నిలిచి పోతుందన్నారు. వైయస్ రాజశేఖరరెడ్డి జలయజ్ఞం ప్రాజెక్టుల నిర్మాణం చేపట్టి కాటన్ వారసుడిగా ఎన్నో కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. పోలవరం ప్రాజెక్టు ను బహుళార్ధక సాగు నీటి ప్రాజెక్ట్ ను శ్రీకారం చుట్టారన్నారు. రాష్ట్ర హోం మంత్రి తానేటి వనిత మాట్లాడుతూ కాటన్ బ్యారేజి నిర్మాణ వలన ఉభయ గోదావరి జిల్లా లు అన్నపూర్ణగా ప్రత్యేక గుర్తింపు పొందడం జరిగిందన్నారు. రెండు పంటలు పండే దిశగా బ్యారేజ్ నిర్మాణం చేపట్టడం జరిగిందన్నారు. బ్యారేజ్ పై రహదారి ని పూర్తి స్థాయి లో అభివృధి చేసేందుకు, మరిన్ని నిధులు ఇవ్వాలని కోరారు. కాటన్ బ్యారేజి గొప్ప తనం గుర్తించి అవార్డ్ రావడం ప్రపంచ వ్యాప్తంగా మరింత ఆనందంగా ఉందన్నారు. రెండు పంటలకు బ్యారేజ్ ద్వారా నీరు అందించేలా ఇరిగేషన్ అధికారుల కృషి అభినందిస్తున్నాను. గతంలో వైయస్ రాజశేఖరరెడ్డి, నేడు వైయస్ జగన్ మోహన్ రెడ్డి మరిన్ని జలవనరుల ప్రాజెక్ట్స్ నిర్మాణం చేస్తూ, వ్యవసాయాన్ని పండుగగా చెయ్యడం జరిగిందన్నారు. కాటన్ బ్యారేజి కి పూర్వ వైభవాన్ని తీసుకుని వొచ్చే దిశలో నిధులు కేటాయించాలని కోరారు. పార్లమెంట్ సభ్యులు మార్గని భరత్ రామ్ మాట్లాడుతూ, వంద సంత్సరాల పాటు ఈ ప్రాంతం ప్రజలు ఉండడమే అవార్డ్ రావడానికి కారణం అన్నారు. అందుకు కారణం వైయస్ రాజశేఖరరెడ్డి కూడా అన్నారు. ధవళేశ్వరం బ్యారేజ్ రోడ్ ను పూర్తి స్థాయి లో అభివృద్ధి చేయాలని కోరడం జరిగింది. మనకు ఉన్న సంపదకు అంతర్జాతీయం గా గుర్తింపు పొందడం, దానిని పరిరక్షించడం కూడా అంతే ముఖ్య అని ఐ సి ఐ డి వైస్ చైర్మన్ అన్నారు. ధవళేశ్వరం బ్యారేజ్ కి సర్ ఆర్థర్ కాటన్, మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర రెడ్డి వలన అరుదైన అవకాశం దక్కిందన్నారు. జిల్లా పరిషత్ ఛైర్మన్ , రిటైర్డ్ ఇరిగేషన్ ఎస్ ఈ విప్పర్తి వేణుగోపాల రావు మాట్లాడుతూ, ?.3800 కోట్లు డెల్టా ఆధునీకరణ నిధులు వైయస్ రాజశేఖరరెడ్డి కే దక్కిందన్నారు. భావితరాలకు సర్ అర్దర్ కాటన్ గొప్పతనాన్ని తెలియచేసెలా కాటన్ మ్యూజియం ఆధునీకరించాలని కోరారు. ప్రిన్సిపల్ సెక్రటరీ శశి భూషణ్ కుమార్, వరల్డ్ హెరిటేజ్ కట్టడంగా ధవళేశ్వరం బ్యారేజ్ కి రావడం గర్వించ దగ్గ ఘట్టం అన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి, ఇరిగేషన్ శాఖ అధికారులకు ఈరోజు ఎంతో ముఖ్యమైన రోజు అని అన్నారు. తొలుత జ్యోతి ప్రజ్వలన తో కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం సర్ ఆర్థర్ కాటన్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమం లో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా ఇరిగేషన్ శాఖ సహాయ ఇంజనీర్ల గా నియమించిన వారికి నియామక పత్రాలు అందజేశారు. ఇరిగేషన్ శాఖ లో ఉత్తమ సేవలు అందించిన ఇమాన్యుయేల్, పేరయ్య లింగం, రేవు సుధాకర్ బాబు కుటుంబ సభ్యులను సన్మానించారు. జిల్లా పరిషత్ ఛైర్మన్ విప్పర్తి వేణుగోపాల రావు , ప్రభుత్వ చీఫ్ విప్ చేర్ల జగ్గిరెడ్డి, ప్రిన్సిపల్ సెక్రటరీ శశి భూషణ్ కుమార్, ఈ ఎన్ సి .. సి. నారాయణ రెడ్డి, చీఫ్ ఇంజనీర్ సతీష్ కుమార్, రూరల్ కో ఆర్డినేటర్ చందన నాగేశ్వర్, ధవళేశ్వరం ఎస్ ఈ - నరసింహ మూర్తి, ఐ సి ఐ డి సంస్థ వైస్ చైర్మన్ ప్రో. ఎల్లారెడ్డి పలువురు ఇరిగేషన్ చీఫ్ ఇంజనీర్లు, పలు కార్పొరేషన్ చైర్మన్లు, డైరెక్టర్లు, సభ్యులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు, మహిళలు హాజరయ్యారు. అంతకు ముందు మంత్రులు, స్థానిక ప్రజా ప్రతినిధులు స్థానిక బ్యారేజ్ వద్ద ఉన్న సర్ అర్థర్ కాటన్ దొర, స్వర్గీయ వైయస్ రాజశేఖరరెడ్డి విగ్రహాలను పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం గోదావరి నది కి పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ ఆకుల వీర్రాజు, రూడా చైర్ పర్సన్ ఎమ్ షర్మిలా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.





# పోలీసు అమరవీరుల త్యాగం చిరస్మరణీయం..



అల్లవరం, అక్టోబర్ 22 (ప్రభాతవార్త)బీ విధి నిర్వాహణలో ప్రాణాలు సైతం లెక్కచేయకుండా అమరులైన పోలీసుల త్యాగం చిరస్మరణీయమని అల్లవరం ఎస్సై శ్రీను నాయక్ అన్నారు. పోలీసు అమరవీరుల సంస్మరణదినం సందర్భంగా అల్లవరంలో పోలీసులు, సిబ్బంది, మహిళా పోలీసులు, పాఠశాల విద్యార్థులు సంయుక్తం గా ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా ఎస్సై మాట్లాడుతూ విధి నిర్వహణే లక్ష్యంగా పనిచేస్తూ ప్రతికూల పరిస్థితుల్లోనూ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా శాంతిభద్రతలే పరమావధిగా పోలీసులు పనిచేస్తారని, వారిలో దురదృష్టవశాత్తూ ప్రాణాలు కోల్పోయినా వారు సమాజంలో అమర వీరులుగానే గుర్తిండిపోతారన్నారు. అల్లవరం పోలీస్ స్టేషన్ నుంచి ర్యాలీ చేపట్టి అల్లవరం హైస్కూల్ సెంటర్ వరకు నిర్వహించారు. పోలీస్ అమరవీరులకు నివాళులర్పించారు.

# చికిత్స పొందుతూ వివాహిత మృతి

మామిడికుదురు. అక్టోబర్22 ప్రభాతవార్త : కుటుంబ కలహాల నేపధ్యంలో భర్త చేతిలో గాయపడి భీమవరం ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మండలం లోని పాసర్లపూడి బొమ్మిడిపాలానికి చెందిన వివాహిత బొమ్మిడి లక్ష్మి (40) మృతి చెందినట్టు నగరం ఎస్ ఐ షేక్ జానీబాషా శనివారం తెలిపారు. కనకాయలంక కు చెందిన మృతురాలి అన్నయ్య కొప్పాడి చినశ్రీను ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.ఎస్.ఐ.తెలిపిన వివరాల ప్రకారం బొమ్మిడి శ్రీను తన భార్య లక్ష్మి పై అనుమానంతో ఈనెల10 వ.తేదీన ఆమెను తీవ్రంగా గాయపరిచాడని,ఈ గొడవ అనంతరం ఆమెను యలమంచిలి మండలం కనకాయలంక పుట్టింటికి పంపించి వేశాడన్నారు.అక్కడ తీవ్ర అనారోగ్యానికి గురైన లక్ష్మి ని కుటుంబ సభ్యులు భీమవరం ప్రైవేటు ఆసుపత్రిలో చేర్పించగా చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందిందన్నారు.సోదరుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు రాజోలు ఇంచార్జి సి.ఐ.ఎం.శేఖర్ బాబు ఆధ్వర్యంలో కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్.ఐ. తెలిపారు.

# గిరిజన సంక్షేమ హాస్టల్లలో సమస్యల వెల్లువ
## ఉపాధ్యాయుల కొరత!
## ప్రభుత్వం తీరుపై మండిపడ్డ ఎమ్మెల్సీ షేక్ సాబ్జి!



చింతూరు ప్రభాతవార్త అక్టోబరు:22 : అల్లూరి సీతారామరాజు జిల్లా చింతూరు మండల కేంద్రంలో శనివారం ఉపాధ్యాయ ఎమ్మెల్సీ షేక్ సాబ్జి పలు పాఠశాలలను శనివారంనాడు సందర్శించారు. అనంతరం చింతూరు లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ ఆదివాసీ గిరిజన గ్రామాలలో ప్రభుత్వ పాఠశాలలో సిబ్బంది కొరత మౌలిక సదుపాయాలు లేమి కొట్టొచ్చినట్లు కనపడుతున్నాయని అన్నారు. విలీన మండలాల్లో చింతూరు కూనవరం వీఆర్పురం ఎటపాక నాలుగు మండలాలను సందర్శించడం జరిగిందన్నరు . గిరిజన విద్యకు పెద్దపీట వేస్తున్నామని భారీ స్థాయిలో నిధులు కేటాయిస్తున్నా మని చెబుతున్న ప్రభుత్వాలు ఇక్కడ మాత్రం ఎక్కడ వేసిన గొంగలి అక్కడే ఉన్నట్లు కనిపిస్తోందన్నారు. పాఠశాలల్లో తగినంత ఉపాధ్యాయులను నియమించకుండా నిర్లక్ష్యం చేయడం వలన గిరిజనులకు విద్య అందకపోవడంతో ఇంకా వెనుకబాటుతనం లోనే ఉన్నారని అన్నారు. గిరిజన ప్రాంతాలుగా ఉన్న మండలాల్లో ఏమ్ఈఓ పోస్టులను ట్రైబల్ వెల్ఫేర్ టీచర్లతో భర్తీ చేయాలన్నారు. గిరిజన ఆశ్రమ హై స్కూల్ లో ప్లస్ టు ప్రారంభించాలని. ఖాళీగా ఉన్న జిపిఎస్ ఆశ్రమ హై స్కూల్ లలో పోస్టులు భర్తీ చేయాలని విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా సబ్జెక్టు ప్యాటర్న్ ఉండాలని ఐటీడీఏ పాఠశాలల్లో పనిచేస్తున్న ప్రభుత్వ ఉద్యోగులుగా రెగ్యులరైజ్ చేయాలని సిఆర్పిలకు డీఎస్సీ నుండి మినహాయింపు నిస్తూ నోటిఫికేషన్ ఇవ్వాలని 12 నెల జీతం కూడా చెల్లించాలని రెగ్యులర్ ఉద్యోగులు మాదిరిగా ఇరవై రెండు రోజులు సెలవు మంజూరు చేయాలని గిరిజన మాతృభాష వాలంటీర్లను రెన్యువల్ చేయాలని గిరిజన మాతృభాష వాలంటీర్లకు రెగ్యులర్ బడ్జెట్ కేటాయించాలని ఆశ్రమ హై స్కూల్ లో ఏ నెంబర్ ను నియమించాలని విద్యార్థులకు మెనూ ఛార్జీలు పెంచి కాస్మటిక్ బడ్జెట్ విడుదల చేయాలని మెడికల్ గా జరిగిన ఖర్చులకోసం బడ్జెట్ ను విడుదల చేయాలని పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా భవనాలు మరుగుదొడ్లు డైనింగ్ హాల్ వంటి మౌలిక సదుపాయాలు కల్పించాలని విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా కుక్కలు కమిటీలను నాన్ టీచింగ్ స్టాఫ్ ను నియమించాలని ఆశ్రమ హై స్కూల్ లలో ఎలక్ట్రికల్ సమస్యలు ప్లంబింగ్ సమస్యలను పరిష్కరించు టకు టెక్నీషియన్లు ప్రతి ఆశ్రమ హై స్కూల్ కు హెచ్ డబ్ల్యు లను నియమించాలని ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. ఈ ఎమ్మెల్సీ షేక్ సాబ్జి యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ప్రభాకర్ వర్మ. యుటిఎఫ్ రాష్ట్ర కార్య వర్గ సభ్యులు ఎస్ నాగేశ్వరరావు. ఏఎస్ఆర్ జిల్లా యుటిఎఫ్ అధ్యక్షుడు నెల్సన్ బాబు రంపచోడవరం యుటిఎఫ్ మండల అధ్యక్షుడు సనాతన బాబు. ఐటీడీఏ సబ్ కమిటీ కన్వీనర్ వెంకటనారాయణ. యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి పండా కృష్ణయ్య ఎటపాక యుటిఎఫ్ సీనియర్ నాయకులు పు నెం. నాగేశ్వరరావు. చింతూరు మండల యుటిఎఫ్ అధ్యక్ష కార్యదర్శులు శ్రీనివాస్ దొర బీ ముత్తయ్య. ఎటపాక యుటిఎఫ్ జనరల్ సెక్రటరీ పి విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు ఏమయ్యాయి
## పాదయాత్ర లో జ్యోతుల నవీన్



గండేపల్లి అక్టోబర్ 22 (ప్రభాతవార్త): ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు ఏమయ్యాయి అని, బీసీలకు ఆదరణ ఎక్కడ ఉందని ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూ వ్యవసాయ కూలీల రైతుల సమస్యలు తెలుసుకుంటూ జ్యోతుల నవీన్ పాదయాత్ర గండేపల్లి మండలంపూర్తిచేసుకుంది. రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ నేతృత్వంలో సాగిన పాదయాత్ర ఆఖరి రోజు కె నాయకంపల్లి లో బయలుదేరిన పాదయాత్ర రామేశం పేట, సూరంపాలెం, యర్రంపాలెం గ్రామ లలో పాదయాత్ర చేస్తూ ప్రజా సమస్యలు తెలుసుకున్నారు. వీరికి మాజీ ఉప ముఖ్యమంత్రి పెద్దాపురం శాసనసభ్యులు నిమ్మకాయల చినరాజప్ప, తూర్పుగోదావరి జిల్లా తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి ఆళ్ళ గోవిందు రామేశ్వరంపేటలో స్వాగతం పలికి సంఘీభావం తెలియజేశారు. ఈ సందర్భంగా నవీన్ మాట్లాడుతూ రైతులను, రైతు కూలీలను, మోసం చేసిన ఈ ప్రభుత్వం బీసీలకు ఆదరణ ఎత్తివేసిందని ఎస్సీ సబ్ ప్లాన్ నిధులు దోచేస్తుందని, నిత్యవసర వస్తువుల ధరలు, పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలు,ఆర్టీసీ చార్జీలు, కరెంటు చార్జీలు పెంచి సామాన్యులకు పెను భారం మోపిందన్నారు. ఈ కార్యక్రమంలో పోతుల మోహనరావు, కోర్పు సాయి తేజ, పాలకుర్తి ఆదినారాయణ, కుంచే రామకృష్ణ, ప్రగడ రెడ్డి వీరబాబు, ఇజ్జన లక్ష్మణరావు,ముత్యాల దుర్గారావు మేడిశెట్టి నారాయణరావు, అల్లం గోవిందరాజు, బిక్కిన వీర వెంకట్రావు, ముత్యాల భాస్కరరావు, పెదపాటి శుభకర్, ముత్యాల వీరభద్రరావు, ముత్యాల రాంబాబు, కె నాయకంపల్లి రామేశ్వరంపేట, సూరంపాలెం, యర్రంపాలెం, గ్రామాల తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# పోలీస్ అమరవీరులకు ఘన నివాళులు



రాజవొమ్మంగి, అక్టోబరు 22, ప్రభాతవార్త : విధినిర్వహణలో అమరులైన పోలీసులకు ఘన నివాళులర్పిస్తూ 21 తేదీన రాజవొమ్మంగి లో ఎస్ ఐ తొర్లపాటి గోపి నరేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో భారీ ర్యాలీని నిర్వహించారు. స్థానిక అల్లూరి జంక్షన్ వద్ద మానవహారం నిర్వహించారు. కోవ్వొత్తులను వెలిగించి నివాళులను అర్పించారు. పోలీసు అమరవీరులకు జోహార్లంటూ నినాదాలు చేశారు. కార్యక్రమంలో రాజవొమ్మంగి ఎస్ ఐ గోపి నరేంద్ర ప్రసాద్,ఏ ఎస్ ఐ చిన్నబ్బాయిరెడ్డి, హెడ్ కానిస్టేబుల్ ఉమాశంకర్, కానిస్టేబుల్ రమణ ,ఏపీఆర్ విద్యార్థులు పాల్గొన్నారు.

**జడ్డంగిలో..**

పోలీస్ అమర వీరుల దీనోత్సవం సందర్భంగా 1999 సం. లో జడ్డంగి పోలీస్ స్టేషన్ సబ్ ఇన్ స్పెక్టర్ గా పనిచేస్తూ నక్సల్స్ తుటాలకు బలి అయిన స్వర్గీయ ఎం. సతీష్ కు శ్రద్దంజలి ఘటించి, మౌనం పాటించారు. అమరులైన పోలీసులకు నివాళులు అర్పించారు. 24 తేదీ ఆదివారం రాత్రి కొవ్వొత్తుల ర్యాలీని నిర్వహిస్తున్నట్లు ఎస్.ఐ కె.షరీఫ్ తెలిపారు. కార్యక్రమంలో జడ్డంగి ఎస్ఐ కే. షరీఫ్, ఏ పి ఎస్ పి ఆర్ఐ తులసీరావు,ఆర్ ఎస్ ఐ లు బి.వెంకటరెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, సివిల్,పోలీసులు, ఏపిఎస్పి, సిబ్బంది, జడ్డంగి గ్రామ ప్రజలు పాల్గొన్నారు..

# మంగళగిరి తెలుగుదేశం పార్టీ కార్యాలయం నుండిబర్లకిపిలుపు



కోరుకొండ అక్టోబర్ 22 (ప్రభాతవార్త) తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయం నుండి రాజానగరం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ బిసి నాయకుడు బర్ల బాబురావుకి పిలుపు వచ్చిందని,దానితో హుటాహుటిన శుక్రవారం బయలుదేరి వెళ్లి మంగళగిరి పార్టీ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి, నారా చంద్రబాబునాయుడుని కలవడం జరిగిందని బర్ల బాబురావు ఒక ప్రకటన ద్వారాతెలిపారు. బాబురావుతన రాజకీయ ప్రొఫైల్ ని చంద్రబాబుకి స్వయంగా ఇవ్వడం జరిగిందని అంతేకాకుండా రాజానగరం నియోజకవర్గం 2024 ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ ఘన విజయం సాధిస్తుందని తెలిపారు. నియోజకవర్గాన్ని గతంలో మాదిరిగానేతిరిగి కంచుకోటగా మార్చి బాబు కికానుకగా ఇస్తానని బర్ల తెలియజేశారు.అలాగే 2024 సార్వత్రిక ఎన్నికల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అత్యధిక స్థానాలు తెలుగుదేశంపార్టీ కైవసం చేసుకుని చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయాలని, వారు శబదం చేసినట్టుగాముఖ్యమంత్రిగా అసెంబ్లీలో అడుగు పెట్టాలని వారికి యాదవుల కులదైవం కృష్ణ భగవానుడు ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని కోరుతూ రాధాకృష్ణుల ప్రతిమను ఇచ్చానని తెలుగుదేశం పార్టీ నాయకుడు బర్ల బాబురావు తెలియజేశారు.

# ఉచిత మెడికల్ క్యాంప్
## ప్రారంభించిన డీఎస్పీ, ఎంపీపీ




సీతానగరం అక్టోబర్ 22 ప్రభాతవార్త : పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాలు సందర్భంగా సీతానగరం పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో వేదాస్ హాస్పిటల్ వద్ద ఎస్సై శుభ శేఖర్ ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఉచిత వైద్య శిబిరాన్ని డిఎస్పీ కె వెంకటేశ్వరరావు, ఎంపీపీ గుర్రాల జ్యోస్న రిబ్బన్ కత్తిరించి ప్రారంభించారు. 300ల మందికి పైగా రోగులు వైద్య సేవలు పొందారు. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ పోలీస్ సిబ్బంది వారి త్యాగాలు, శాంతి భద్రతల పరిరక్షణ కోసం వారు చూపించే తెగువ, సమాజం పట్ల బాధ్యతతో ఉ ఒడడం వెలకట్టలేనివని అన్నారు. అలాంటి పోలీస్ సిబ్బందిపై 1959వ సంవత్సరంలో చైనా అకస్మాత్తుగా దాడిచేసి అనేక మందిని పొట్టనపెట్టుకుందని వారి త్యాగాలను స్మరించుకుంటూ అమరవీరుల దినోత్సవం జరుపుకుంటున్నామని అన్నారు. ఈ సందర్భంగా వేదాస్ ఆసుపత్రి వద్ద ఏర్పాటుచేసిన మెడికల్ క్యాంపుకు పెద్ద ఎత్తున స్పందన వచ్చిందని ఉచితంగా మందులు, వివిధ పరీక్షలు చేసన్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో సి ఐ ఉ మామహేశ్వరరావు, ఆసుపత్రి యాజమాన్యం మద్దుకూరి లక్ష్మీ, వైస్ ఎంపిపి సత్యం మదన్ బాబు, దాసరి కార్పొరేషన్ చైర్మన్ పెదపాటి రమేష్ బాబు, జెడ్పీటీసి సుజిరాజు, మండల వైసీపీ కన్వీనర్ ఘంటా శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# సూరంపాలెంలో టిడిపిలోకి పలువురు చేరిక



గండేపల్లి అక్టోబర్ 22 (ప్రభాతవార్త): గండేపల్లి మండలం సూరంపాలెం గ్రామంలో కుంచే రామకృష్ణ ఆధ్వర్యంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నుండి అనంత భీమేశ్వరరావు, ఏరుపల్లి భీమయ్య, అల్లం చలపతి, లావేటి శ్రీను, సమ్మింగ్ అర్జున్, అల్లం రాజు, లావేటి సత్యనారాయణ, కడియపు లక్ష్మణ బాబు, మేడిశెట్టి వెంకటేశ్వర్లు, బీమర్ల జగ్గారావు, ఏరుపల్లి శ్రీనివాస్, ఏరుపల్లి రామకృష్ణ, అనంత గోవిందు, మరియు వారి అనుచరణకను సుమారు 50 మంది తెలుగుదేశం పార్టీలో చేరారు. వారికి రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు జగ్గంపేట మాజీ ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ పార్టీ కండువాలు వేసి సాధారణంగా పార్టీలోకి స్వాగతించారు. పార్టీలోకి చేరుతున్న ప్రతి ఒక్కరికి సముచిత స్థానం కల్పిస్తానని ఈ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం గద్దె దిగే వరకు నిరంతర పోరాటం చేస్తామని రాబోయే రోజుల లో తెలుగుదేశం పార్టీ అధికారంలో రావడం తధ్యమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు పోతుల మోహనరావు, క్లస్టర్ఇంచార్జిపాలకుర్తిఆదినారాయణ, సూరంపాలెం గ్రామ టిడిపి నాయకులు కుంచే రామకృష్ణ, గ్రామ టిడిపి అధ్యక్షులు అల్లం గోవిందరాజులు, టిడిపి నాయకులు మేడిశెట్టి నారాయణరావు తదితరులు పాల్గొన్నారు.

# దీపావళి సామాన్లు దుకాణాలు ప్రారంభం



రాజవొమ్మంగి అక్టోబర్ 22, ప్రభాతవార్త : 24వ తేదీ సోమవారం దీపావళి సందర్భంగా రాజవొమ్మంగి జడ్డంగి గ్రామాల్లో ఐదు దీపావళి సామాగ్రి అమ్మక దుకాణాలు వెలిసాయి. దీపావళి సందడి మొదలైంది. అనుమతులు లేకుండా దీపావళి సామాగ్రి అమ్మకాలు సాగిస్తే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని రాజవొమ్మంగి జడ్డంగి ఎస్.ఐ.లు తోర్లపాటి గోపి నరేంద్ర ప్రసాద్. కె. షరీఫ్ తెలియజేస్తున్నారు..

# బాలుడి వైద్యానికి రూ.లక్ష ఆర్థిక సాయం..
## అంబాజీపేట "ఫ్రెండ్స్ ఫరెవర్ హెల్పింగ్ సంస్థ" ఔదార్యం..



అంబాజీపేట, అక్టోబర్ 22, ప్రభాతవార్త : వారంతా యువకులు. ఎవరికి ఆపద వచ్చినా క్షణాల్లో స్పందించి ఆర్థిక సాయం అందించే సైనికులు. యువశక్తి సంకల్పానికి ఏదీ సాటి రాదని నిరూపిస్తున్న అంబాజీపేటకు చెందిన " ఫ్రెండ్స్ ఫరెవర్ హెల్పింగ్ సంస్థ" సభ్యులు. ముమ్మిడివరం జంగా వారి పేటకు చెందిన ఆరు నెలల బాలుడు ఎలిపే హర్షవర్ధన్ కి "న్యూరో డిజాస్టర్"వ్యాధి రావడంతో రూ.10 లక్షలు వైద్య ఖర్చులు అవుతాయని వైద్యులు తెలపడంతో నిరుపేదలైన తల్లిదండ్రులు సాయం కోసం ఎదురుచూస్తున్నారు. అంబాజీపేటకు చెందిన హెల్పింగ్ సంస్థ చేస్తున్న సేవలను స్నేహితుల ద్వారా తెలుసుకున్న బాలుడు తండ్రి యువరాజు స్థానికంగా ఉన్న సంస్థ సభ్యులను కలుసుకుని బాలుని పరిస్థితి వివరించి, వారి సాయాన్ని కోరాడు. బాలుడి అనారోగ్య పరిస్థితిని తెలుసుకున్న సంస్థ సభ్యులు వెంటనే స్పందించారు. మిగిలిన సభ్యులకు క్షణాల్లో సమాచారం అందించి లక్ష రూపాయలను సేకరించారు. బాలుడి వైద్య ఖర్చుల కోసం అంబాజీపేట ఫ్రెండ్స్ ఫరెవర్ హెల్పింగ్ సంస్థ ద్వారా సమకూర్చిన రూ.లక్ష రూపాయలను విజయవాడ రెయిన్ బో హస్పటల్లో బాలుడి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో నాగాబత్తుల జాను, ముడిదుడ్డి రాము, బూసి రాంబాబు, ప్రసాద్, ఈశ్వర్, హరి, మాధవ్, మధు,అవినాష్, వరప్రసాద్, రవి తదితరులు పాల్గొన్నారు.


ఆర్.ఓ.సి.నెం.340981/2019-ఉ1, తేది.21.10.2022
మున్సిపల్ ఆఫీసు, రామచంద్రపురం

**ప్రకటన**

ఆంధ్రప్రదేశ్ పట్టణ ప్రణాళిక చట్టం 1920 లోని సెక్షన్ 8 క్రింద నోటిఫికేషన్ ఆంధ్ర ప్రదేశ్ పట్టణ ప్రణాళిక రూల్స్ సంబంధి రూల్ 27 అనుసరించి

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అన్ని ప్రజాసేవలు అనగా భవన నిర్మాణాలు, లే అవుట్ ప్లాన్ అనుమతులు, ... [illegible]

# శ్రీనివాసుని కళ్యాణం..రమణీయం...

## గోవిందనామస్మరణతో మారుమ్రోగిన కళ్యాణవేదిక

రాజవొమ్మంగి, అక్టోబరు 22, ప్రభాతవార్త : రాజవొమ్మంగి మండలం లాగరాయి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం టీటీడీ డిప్యూటీ ఈవో విజయలక్ష్మి పర్యవేక్షణలో సమరసత ఫౌండేషన్ ఆధ్వర్యంలో కలియుగ దైవం శ్రీనివాసుని కళ్యాణోత్సవం రమణీయంగా సాగింది. కళ్యాణ ప్రాంగణం గోవింద నామస్మరణతో మారుమ్రోగింది. అన్నమయ్య కీర్తనలు హరికథ భజనలు ముందుగా నిర్వహించారు. ప్రధాన అర్చకులు బాలాజీ దీక్షితులు బృందం కళ్యాణ కార్యక్రమాలను చేశారు. మంగళ వాయిద్యాలు, వేదమంత్రాలతో క్షళ్యాణం జరిగింది. అరకు ఎంపీ గొడ్డేటి మాధవి, శివప్రసాద్ దంపతులు, ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి, ఎంపీపీ గోము వెంకటలక్ష్మి, లాగరాయి సర్పంచ్ మిరియాల గనిలక్ష్మి, మధు దంపతులు, జడ్పిటిసి వడుగుల జ్యోతి, సర్పంచుల సమైక్య అధ్యక్షులు కొంగర మురళీకృష్ణ సర్పంచులు ఆగూరి శుభలక్ష్మి, మిరియాల సత్యవతి, వైస్ ఎంపీపీ సప్పా సత్య చంద్రరాణి, ఎంపీటీసీ కనిగిరి గంగాదుర్గ లు కళ్యాణవేదికపై ఉండి గోవిందుడు కళ్యాణాన్ని తిలకించి వేద పండితులు ఆశీర్వచనాలు పొందారు. కళ్యాణ వేదిక ప్రాంగణమంతా భక్తులతో కిక్కిరిసిపోయింది. తిరుమల కొండపై కొలువుదీరిన గోవిందుడు కళ్ళ ఎదుట కనిపించడంతో భక్తులు పరవశించిపోయి తన్మయత్వం పొందారు. గోవింద నామస్మరణంతో లీనమై పోయారు. భక్తులకు టీటీడీ వారి ప్రసాదాలు, కంకణ ధారణ తాళ్ళను అందించారు. లాగరాయి గ్రామస్తులు ఐక్యంగా భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. లాగరాయి పీహెచ్ సి డా.ఉష ఆధ్వర్యంలో



వైద్యశిబిరాన్ని నిర్వహించి మందులను పంపిణీ చేశారు. రాజవొమ్మంగి సి.ఐ రవికుమార్, ఎస్.ఐ తొర్లపాటి గోపి నరేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో పోలీస్ బందోబస్తు విధులను నిర్వహించారు. కార్యక్రమంలో మండల వైఎస్ఆర్సిపి కన్వీనర్ సింగిరెడ్డి రామకృష్ణ దాట్ల వెంకటేష్ రాజు, టీటీడీ ఏఈఓ చతుర్వేద సత్యనారాయణ ఇంజనీరింగ్ డి.ఈ ఎన్. ఆనందరామ్, ఏఈఈ శ్రీనివాసరావు, సూపరిండెంట్ కూర్మేశ్వరరావు, అర్చకులు శేషుబాబు, విశాఖ జిల్లా హిందూ ధర్మ పురాణ పరిషత్ చిల్లా సత్యనారాయణ, చోడి సత్యనారాయణ, సమరసత సేవా ఫౌండేషన్ ఏడు మండలాల ప్రచారక్ ఎం సూరిబాబు, బి అబ్బాయిరెడ్డి, కె. చెల్లన్న దొర, ఏ సూర్యనారాయణ, సిహెచ్. విశ్వనాథరెడ్డి, నమ్మి అప్పారావు, వనవాసి ఆశ్రమ్ కె. పద్మావతి, రాధా కమల ఎం శ్రీను, మండల బిజెపి అధ్యక్షులు తాము సూరిబాబు, వంతు బాలకృష్ణ, వైయస్సార్ ప్రజా ప్రతినిధులు నాయకులు చీడి శివ, అధికారి సత్యనారాయణ జుర్రా జాన్ బాబు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# బాల బాలాజీ స్వామివారిని దర్శించుకున్న భక్తులు

మామిడికుదురు. అక్టోబర్22 ప్రభాతవార్త : అప్పనపల్లి, శ్రీ బాల బాలాజీ స్వామి వారిని శనివారం భక్తులు దర్శించుకున్నారు. ఈ ఒక్కరోజు లడ్డు ప్రసాదం విక్రయం, దర్శనము టిక్కెట్ల విక్రయం ద్వారా రూ.93,080 లు మరియు నిత్య అన్నదాన ట్రస్ట్ కు విరాళముల ద్వారా రూ.46,091లు. వెరశి మొత్తం రూ.1,39,171 లు ఆదాయం వచ్చినట్టు ఆలయ కార్యనిర్వాహణాధికారి ఎం.కె.టి.నాగవరప్రసాద్ తెలిపారు. శ్రీ స్వామి వారిని 1,864మంది దర్శించుకోగా వీరిలో 1258 మంది అన్నప్రసాదం స్వీకరించారన్నారు. దేవస్థానం చైర్మన్ చిట్టూరి రామకృష్ణ, ధర్మ కర్తల మండలి సభ్యులు భక్తులకు కావలసిన ఏర్పాట్లు పర్యవేక్షించారు.

## రాష్ట్రంలో పోలీసు వ్యవస్థ శాంతి భద్రతలకు విఘాతం కలిగించేలా ఉంది

# -టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు నెహ్రూ



గండేపల్లి అక్టోబర్ 22 (ప్రభాతవార్త): రాష్ట్రంలో పోలీసు వ్యవస్థ శాంతి భద్రతలకు విఘాతం కలిగించేలా ఉందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ ఆరోపించారు గండేపల్లి మండలం సూరంపాలెం లో ఆయన మీడియాతో మాట్లాడారు. అమరావతి రైతులు చేస్తున్న పాదయాత్రకు ఆది నుండి రాష్ట్ర ప్రభుత్వం నిలుపుదల చేయాలని చూస్తుందన్నారు. నిన్న కోనసీమ జిల్లా రామచంద్రపురం లో అమరావతి రైతుల పాదయాత్రకు కోర్టు అంక్షలు పేరుతో నిలుపుదల చేశారన్నారు. పోలీసులు సైతం జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వానికి అనుగుణంగా పనిచేస్తూ అమానుషంగా ప్రవర్తించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. కోర్టు ఉత్తర్వుల మేరకు పాదయాత్రకు విరామం ప్రకటించడం జరిగిందని దీనిపై మేము న్యాయపోరాటం చేస్తామని, త్వరలో మరల పాదయాత్ర ప్రారంభించడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఎస్వీఎస్ అప్పలరాజు, కొత్త కొండబాబు తదితరులు పాల్గొన్నారు.

# విద్యాలయాల్లో సమశ్యల పరిష్కారానికి కృషిచేస్తా

## -ఉపాధ్యాయ ఎం ఎల్ సి షేక్ సాబ్జి



వి. ఆర్. పురం అక్టోబర్ 22 (ప్రభాతవార్త): ఏజన్సీలోని విద్యాలయాల్లో నెలకొని ఉన్న సమశ్యల పరిష్కారానికి కృషిచేస్తానని, ఉపాధ్యాయ శాసన మండలి సభ్యులు షేక్ సాబ్జి పేర్కొన్నారు. శనివారం విలీన మండలాల పర్యటనలో భాగంగా, ఎం ఎల్ సి సాబ్జి వి. ఆర్. పురం మండలంలోని వివిధ పాఠశాలలు, ఆశ్రమ పాఠశాలల్లో పర్యటించారు. ఈ సంధర్భంగా యూ. టి. ఎఫ్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు ఎం ఎల్ సి కి ఎదురెళ్ళి పూల మాలలు, పుష్పగుచ్ఛాలతో ఘన స్వాగతం పలికారు. ముందుగా వి.ఆర్.పురం జిల్లా పరిషత్ పాఠశాల, ఆశ్రమ పాఠశాలను ఆయన సందర్శించి అక్కడి సమశ్యలను విద్యార్ధులు, ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. అక్కడి నుండి సున్నంవారిగూడెం గిరిజన బాలుర ఆశ్రమ పాఠశాలను సందర్శించారు. సున్నవారిగూడెంలో యూటిఎఫ్ సీనియర్ నాయకులు సున్నం రాజులు ఆధ్వర్యంలో ఎం ఎల్ సి సాబ్జికి ఉపాధ్యాయులు, విద్యార్ధులు ఘన స్వాగతం పలికారు. అక్కడి నుండి సోములగూడెంలోని గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలను సందర్శించారు. ఈ సంధర్భంగా ఎం ఎల్ సి మాట్లాడారు. మండలంలోని విద్యాలయాల్లో అనేక సమశ్యలు తన దృష్టికి వచ్చాయన్నారు. శాసన మండలి సమావేశాల్లో సమశ్యలు ప్రస్తావించి, వాటి పరిష్కారానికి పాటుపడతానన్నారు. ఈ కార్యక్రమంలో యూటిఎఫ్ రాష్ట్ర కార్యాదర్శి జి. ప్రభాకర్ వర్మ, రాష్ట్ర కార్యావర్గ సభ్యులు సోడె నాగేశ్వరావు, జిల్లా అద్యక్ష, కార్యాదర్శులు విల్సన్ బాబు, పండా నాగేస్వరావు, ఉర్మా వెంకటనారాయణ, యూటిఎఫ్ మండల అద్యక్ష, కార్యాదర్శులు కెచ్చెల వెంకటేశ్వర్లు, నూనె జగదీష్ తదితరులు పాల్గోన్నారు.

# ములగపూడిలో గడపగడపకు మన ప్రభుత్వం

రౌతులపూడి, అక్టోబర్ 22( ప్రభాతవార్త ): మండలంలోని ములగపూడి లో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ఎమ్మెల్యే పర్వత శ్రీ పూర్ణ చంద్రప్రసాద్ నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం ద్వారా లబ్ది చేకూరిన సంక్షేమ పథకాలను వివరించారు. అంతేకాకుండా వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి ప్రజలను ఆదుకుంటున్నారన్నారు. రాబోయే రోజుల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని ఆదరించాలన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి గొల్లు చిన్న దివాణం, వైస్ ఎంపీపీ సూర్ రెడ్డి సాయి తదితరులుపాల్గొన్నారు.

# నేటి బాలలే రేపటి పౌరులు

బిక్కవోలు ప్రభాత వార్త అక్టోబర్22 : బిక్కవోలు మండలం బలభద్రపురం యూనియాన్ బ్యాంక్ వారి ఆధ్వర్యంలో జరుపుతున్న అవినీతి నిర్మూలన వారోత్సవం లో భాగం గా స్థానిక రవీంద్ర భారతి స్కూల్ లో అవినీతి నిర్మూలన పై అవగాహన కల్పించి విద్యార్థుల కు ఆ అవినీతి నిర్మూలన విషయం పై వ్యకృత్వ పోటీలు నిర్వహించి వారిలో అవగాహన కల్పించారు. ఈ పోటీలలో గెలుపొందిన విద్యార్థుల కు బ్యాంక్ మేనేజర్ డి.గోవింద రావు చేతులమీదుగా బహుమతులు అందజేశారు. నేటి సమాజం లో పేరుకు పోయిన అవినీతి భూతం నిర్మూలన కు ఇటువంటి అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం ఒక మంచి పరిణామం అని పలువురు బ్యాంక్ యాజమాన్యం ను అభినందించారు. ఈ సందర్భంగా జరిపిన వ్యకృత్వ పోటీలలో విద్యార్థిని కర్రిజ్యోష్నా రేణుకారెడ్డి బహుమతి గెలుపొందింది.



# ప్రసాద్ స్వామి సేవలు అభినందనీయం

కడియం (ప్రభాతవార్త) గత కొన్ని ఏళ్లుగా అయ్యప్ప మాలను ధరిస్తూ , సమాజంలో ఆధ్యాత్మిక భావాలు పెంపొందించడమే కాకుండా, అయ్యప్ప స్వాములకు ఉచిత భోజనం ఏర్పాటు చేస్తున్న చిలుకూరు ప్రసాద్ స్వామి సేవలు అభినందనీయమన్నారు డిసిసిబి చైర్మన్ ఆకుల వీర్రాజు. శనివారం ఆయన కడియం ప్రసాద్ స్వామి మఠానికి విచ్చేశారు. ఈ సందర్భంగా వీర్రాజు మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక భావాలు పెంపొందించుకోవాలని, తద్వారా మానసిక ప్రశాంతత మెరుగైన సమాజం ఏర్పడతాయి అన్నారు. అనంతరం స్వాములు వీర్రాజు ను పూలమాలలు వేసి శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన పలువురు అయ్యప్ప స్వాములు పాల్గొన్నారు.



# ప్రణాళికాబద్ధంగా సమన్వయంతో పనిచేయాలి..

## ఆర్డీవో ముక్కంటి..



అంబాజీపేట, అక్టోబర్ 22, ప్రభాతవార్త: కంచికామకోటి పీఠాధిపతి అనంతశ్రీ విభూషిత జగద్గురు శంకర విజేయంద్ర సరస్వతి స్వామి ముక్కామల పర్యటన సందర్భంగా ప్రభుత్వం ఆదేశించిన విధంగా ప్రణాళికాబద్ధంగా సమన్వయంతో అధికారులు పనిచేసి సౌకర్యాలు సమకూర్చాలని కొత్తపేట ఆర్డీవో ఎం.ముక్కంటి సూచించారు. ముక్కామలలో ఆయన శనివారం పర్యటించి అధికారులతో సమీక్షించారు. స్వామి వారు బస చేసే ప్రదేశం, వాహనాల పార్కింగ్, రహదారి సౌకర్యాలు, మెడికల్ క్యాంపు, ముఖ్యఅతిథితులు బస చేసే ప్రాంతాలను ఆయన పరిశీలించారు. వారం రోజులు పాటు కొనసాగే స్వామివారి బ్రహ్మసత్ర నిర్వహణకు ఎటువంటి అంతరాయం కలగకుండా విద్యుత్ సౌకర్యం, మంచినీరు, వైద్యం, అగ్నిమాపక సిబ్బంది, 108 వైద్య సేవలను అందుబాటులో ఉంచుతున్నామన్నారు. గ్రామంలో పారిశుద్ధ్య పనులను పరిశీలించి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ గ్రంధి వెంకటేష్, ఎంపీపీ దొమ్మేటి వెంకటేశ్వరరావు, తహసీల్దార్ ఎల్.జోసఫ్, ఇన్చార్జి ఎంపీడీవో ఐ. రత్నరాజు,ఈఓపీఆర్డి బి.మమత, ఏపీఓ. అడపా శ్రీ వెంకటకృష్ణ, కార్యక్రమ నిర్వాహకులు దువ్వూరి లక్ష్మీనారాయణ సోమయాజులు, నమూదూరి బాచి, దువ్వూరి సురేష్ లు పాల్గొన్నారు.

# బీజేపీ ప్రజా వ్యతిరేఖ విధానాల పై ఐక్యం గా ఉద్యమిద్దాం !

చింతూరు ప్రభాతవార్త అక్టోబరు:22 : బిజెపి మోడీ నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజలందరూ ఐక్య ఉద్యమం చేయాలని ఏడుగురాళ్లపల్లి తుమ్మల లో జరిగిన సిపిఎం ముఖ్య కార్యకర్తల సమావేశంలో మండల కార్యదర్శి సీసం సురేష్ పల్లపు.వెంకట్ పిలుపునిచ్చారు. 2014న మోడీ నాయకత్వంలో బిజెపి కేంద్రం లో అధికారంలోకి వచ్చి మతోన్మాద విధానాలతో కార్పొరేట్ సంస్థలకు ఊడిగం చేస్తుందని మేక్ ఇన్ ఇండియా అంటూ పరిశ్రమలను ప్రైవేటుపరం చేస్తుందని దేశ ప్రజల సంపద అయిన ఓడరేవులు విశాఖ స్టీల్ ప్లాంట్ ఎల్ఐసి సంస్థలను ప్రైవేటు వారికి ఇతర దేశాల వారికి కట్టబెడుతున్నారని ఒకే పన్ను ఒకే దేశంతో ధరలు తగ్గి ప్రజలకు ధరలు మరింత చేరువవుతాయని జీఎస్టీ తీసుకువచ్చి ప్రజలపై మరిన్ని బారాలు మోపుతున్నారని అందని ద్రాక్షాలు తయారయ్యాయని గ్యాస్ పెట్రోల్ డీజిల్



ధరలతో ప్రజలు నడ్డి విరుస్తుందని ఇతర దేశాల్లో ఉన్న నల్లధనాన్ని తీసుకువచ్చి ప్రజలకు పంచుతానని అదే అవినీతిపరులకు దేశ సంపదను కట్టబెడుతున్నారని అన్నారు. రానున్న కాలంలో బిజెపికి ప్రజలందరూ ఐక్యంగా బుద్ధి చెప్పాల్సిన సమయం వచ్చిందని బిజెపి తన మతోన్మాద విధానం ద్వారా ప్రజలను ఐక్యత ను ఇచ్ఛిన్నం చేయాలని చూస్తుందని గిరిజనులకు అండగా ఉన్నటువంటి గిరిజన చట్టాలను తూట్లు పొడుస్తుందని ఏజెన్సీ ప్రాంతంలో ఉన్నటువంటి కనీస సంపదను కార్పొరేట్ సంస్థలకు కట్టబెట్టేందుకు నేడు కార్పొరేట్ ఫారెస్ట్ విధానాన్ని ముందుకు తీసుకువచ్చిది అన్నారు ఆదివాసులను బలహీనపరిచేందుకే నేడు 52 జీవో ద్వారా వాల్మీకి బోయ బెంతు ఒరియా తెగలను కలపాలని చూస్తున్నారని అన్నారు ఈ కార్యక్రమం లో సిపిఎం నాయకులు కుంజా సీతారామయ్య సుబ్బమ్మ మొట్టుమ్ రాజయ్య ముర్రం రంగమ్మ సవలం కన్నయ్య సవలం దేశయ్య తదితరులు పాల్గొన్నారు .

# గుండె జబ్బులు రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు కొరకు అవగాహన సదస్సు

గోకవరం అక్టోబర్ 22. ప్రభాత.వార్త : గోకవరం మండలం లో గల రంప యెర్రంపాలెం గ్రామంలో విలేజ్ హెల్త్ క్లినిక్ వారిచే గుండె జబ్బులు రావడానికి గల కారణాలు గుండె జబ్బులు రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల కోసం అలాగే పరిసర ప్రాంతాల్లో ఎవరికైనా గుండెనొప్పి వచ్చినప్పుడు చేసే ప్రథమ చికిత్స కోసం గ్రామ ప్రజలకు మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్ పి.సతీష్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు మరియు వివరించడం జరిగింది గుండె జబ్బులు వంశపారపర్యంగా మరియు డయాబెటిస్ హైపర్ టెన్షన్ మరియు ఆహారపు అలవాట్లు డ్రింకింగ్, స్మోకింగ్ వంటి వాటివల్ల వచ్చే అవకాశం ఉందని తెలియజేశారు ప్రపంచ ఆరోగ్య సంస్థ వారి ప్రకారం సంవత్సర కాలంలో మరణించే వారి సంఖ్య లో 18 % మరణాలు గుండె జబ్బుల వల్ల జరుగుతున్నాయని తెలియజేశారు ఈ కార్యక్రమాన్ని మొదటిగా గ్రామ సచివాలయంలో వాలంటీర్ మరియు గ్రామ సచివాలయం సిబ్బంది అలాగే విలేజ్ హెల్త్ క్లినిక్ మరియు దేవి సెంటర్ నందు ఏర్పాటు చేయడం జరిగింది ఇలాంటి అవగాహన కార్యక్రమాలను చేపట్టడం ద్వారా గుండె జబ్బులు రానివ్వకుండా నివారించవచ్చు అని ప్రజల్లో ఈ



అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామని హెల్త్ క్లినిక్ తెలియజేశారు ఈ కార్యక్రమంలో మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్ పి.సతీష్ అన్నారు ఈకార్యక్రమంలో ఏఎన్ఎం విశ్వనాథమ్మ మరియు ఆశా వర్కర్లు విమల, పాపరత్నం,కనకదుర్గ గ్రామ ఉపసర్పంచ్ ధర్మరాజు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# అపర భగీరథా జయహో కాటన్



కడియం అక్టోబర్ 22, ప్రభాత వార్త : కాటన్ దొర కట్టించిన ఆనకట్ట ప్రపంచం చారిత్రాత్మక కట్టడం గా గుర్తించిన వేళ గోదావరి జన ప్రభంజనం ఆనంద హేల జరుగుతుంది. బాధ్యతా సేవా సంస్థ, కాటన్ తూర్పుగోదావరి జిల్లా సాధన సమితి అధ్యక్షులు గిరజాల బాబు నేతృత్వంలో కడియం మండలంలో గ్రామ గ్రామా నుంచి వెయ్యి మంది పాదయాత్ర చేపట్టారు. శనివారం కడియం గిరజాల కృష్ణ ప్రసాద్ కళ్యాణ మండపం నుండి పెద్ద ఎత్తున రైతులు,మహిళలు విద్యార్థులు, కార్మికులు ,నాయకులు ,సాంస్కృతిక కళా బృందాలు, భజన బృందాలు,కాటన్ జయహో అంటూ బయలుదేరారు. ఐ సి ఐ డి సంస్థ ధవళేశ్వరం గోదావరి ఆనకట్టని ప్రపంచ వారసత్వ కట్టడం గా గుర్తించిన నేపద్యంలో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. కాటన్ విగ్రహానికి పూలమాలలు వేసి ఒక్కొక్కరిగా శిరస్సున పెట్టుకుని జయహో నినాదాలతో ధవళేశ్వరం ఆనకట్టవరకూ బాణసంచాతో భారీ ఊరేగింపు నిర్వహించారు. అక్కడ కాటన్ విగ్రహానికి నీటిపారుదల శాఖ మంత్రి అంబటి రాంబాబు, హోమ్ మినిస్టర్ తానేటి వనిత, ఎమ్మెల్యే జక్కంపూడి రాజా ఎంపీ మార్గాని భరత్, రూరల్ కోఆర్డినేటర్ చందన నాగేశ్వర్ తదితరులు గిరజాల బాబు ఆధ్వర్యంలో కాటన్ విగ్రహానికి ధాన్యాభిషేకం పుష్పాభిషేకం పాలాభిషేకం నిర్వహించారు. హిందూ క్రైస్తవ మహమ్మద్ మత గురువులు కాటన్ విగ్రహానికీ తమదైన రీతిలో సర్వమత ప్రార్థన నిర్వహించారు .అనంతరం మంత్రి రాంబాబు కాటన్ పై భక్తిశ్రద్ధలతో బాబు చేస్తున్న కార్యక్రమాలను అభినందించారు. ధవళేశ్వరం లో జరిగిన బహిరంగ సభలో గిరజాల గజమాల పూల కిరీటంతో మంత్రి అంబటిని సత్కరించి ఈ జిల్లాకు కాటన్ తూర్పుగోదావరి జిల్లా పేరు పెట్టాలని వినతి పత్రం సమర్పించారు. ఆయా కార్యక్రమాల్లో మండల వైఎస్ఆర్సిపి అధ్యక్షులు యాదల సతీష్ చంద్ర రాజమండ్రి అర్బన్ బ్యాంకు చైర్మన్ గిరజాల రామకృష్ణ తులసి,నర్సరీ సంఘం అధ్యక్షులు పుల్లా చంటయ్య, జాతీయత చిలుకూరి శ్రీనివాసరావు, ఆకుల సుధాకర్,బట్టు స్వప్న దేవి చిన్ని కటుంగ నాగరాజు, సాపిరెడ్డి దుర్గా కామేష్,మెలిమి మంగ గంగరాజువ్యవసాయ సలహా కమిటీ చైర్మన్ ఈలీగోపాలం,శాబ్ డైరెక్టర్ భీమిరెడ్డి నాగేంద్ర, సర్పంచ్ లు కొండపల్లి పట్టియ్య, అయినవిల్లి రుక్మిణి వెంకటేశ్వరరావు, సాపిరెడ్డి సూరిబాబు, తిరుమల శెట్టి శ్రీనివాస్, దోంతంశెట్టి వీరభద్రయ్య,కొత్తపల్లి మూర్తి, కొత్తపల్లి శివాజీ, పసల నాయుడు, శాకాపట్టాభి, గుత్తుల వాసు, వైయస్సార్ కాంగ్రెసు పార్టీ కుటుంబ సభ్యులు, వాలంటరీన్, రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# సర్పంవరంలో హెూరెత్తిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం - పూల వర్షం కురిపించిన పుల్ల చందు



కాకినాడ రూరల్, అక్టోబర్ 22,(ప్రభాతవార్త): రూరల్ మండలం సర్పవరం గ్రామంలో శనివారం సర్పంచ్ శీలం చిన్న , వైసిపి నాయకులు పుల్ల చందు ఆధ్వర్యంలో భారీ జన సందోహం మధ్య గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని హెూరెత్తించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే కన్నబాబు శివాలయం వీధిలో ప్రతి ఇంటింటికి వెళ్లి ప్రజా సంక్షేమ పథకాల వివరాలను ప్రజలకు తెలియజేసారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సంక్షేమం అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్నారని, చేసేది చెప్తాం, చెప్పింది ఆరు నూరైనా చేస్తాం సంక్షేమం, అభివృద్ధి విషయంలో రాజీయే లేదనీ మాజీ మంత్రి, రూరల్ నియోజకవర్గ ఎంఎల్ఏ కురసాల కన్నబాబు పేర్కొన్నారు. గత పదిహేను రోజులుగా మండలంలో సర్పవరం గ్రామంలో నిర్వహిస్తున్న గడపగడపకు మన ప్రభుత్వం ఆఖరి రోజున వైసీపీ నాయకులు పుల్ల చందు ఆధ్వర్యంలో పూల వర్షం కురిపించారు. వైసిపి ప్రభుత్వం వచ్చినతరువాత గ్రామంలో జరిగిన అభివృద్ధి, జరగబోయే అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. ఈ సందర్భంగా కురసాల మాట్లాడుతూ గతం వలే ప్రస్తుత పాలన లేదనీ, నేడు సామాన్య, మధ్యతరగతి కుటుంబాలకు అన్ని విధాలా సంక్షేమం, అభివృద్ధి రాజీ పడకుండా ప్రస్తుత ముఖ్యమంత్రి జగన్ చేస్తున్నారనీ అన్నారు. గ్రామ సమస్యలు ఎప్పటికప్పుడు సర్పంచ్ చిన్న, నాయకులు పుల్ల చందు, తమ దృష్టికి తీసుకురావటం వలన దాదాపు అన్ని ప్రాంతాల అభివృద్ధి చేసామనీ, ఇక ముందు ఇదే విధంగా సమస్య, పరిష్కారాలు జరుగుతాయనీ ప్రజలందరు ప్రభుత్వ సంక్షేమ పథకాలు విషయం అర్హులందరూ పొందాలనీ సూచించారు. తాగునీరు, సొంత ఇల్లు, అమ్మఒడి, చేయూత, నవరత్నాల పథకాలను అందరికీ అందించిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి దనీ ఈ సందర్భంగా తెలిపారు. రాష్ట్రంలో జరుగుతున్న సంక్షేమ పథకాలు విషయంలో ప్రతిపక్ష పార్టీలు ఎన్ని అడ్డంకులు సృష్టించినా నెరవేర్చామనీ, ఈ రాష్ట్రంలో బీదల, మధ్యతరగతి కుటుంబాలకు అండగా ఉన్న ఏకైక ప్రభుత్వం వైసిపి ప్రభుత్వం అని అన్నారు. శనివారం జరిగిన కార్యక్రమంలో ఆధ్యాంతం ప్రజలు హారతులు, జై జగన్ నినాదాలతో హెూరెత్తెంది. ఇంతమంచిగా గడప గడపకు కార్యక్రమం నిర్వహించిన సర్పంచ్ చిన్న, నాయకులు పుల్ల చందులను కురసాల కన్నబాబు అభినందించారు. కార్యక్రమంలో నియోజకవర్గ అభివృద్ధి కమిటీ చైర్మన్ కురసాల సత్యనారాయణ, మండల అభివృద్ధి అధికారి జె శ్రీనివాసరావు, ఎంపీటీసీలు గుత్తుల శ్రీనివాసరావు, పుల్ల వెంకటలక్ష్మి, కోటేశ్వరరావు,పంచాయితీ కార్యదర్శి ఆర్ సత్యనారాయణ, ఉపసర్పంచ్ పుల్ల ప్రభాకర్, పుల్ల చక్రధర్, పుల్ల నూక రత్నం స్వాములు, వానపల్లి వీరబాబు, ధర్మరాజు ,నారాయణరావు గ్రామ వార్డు మెంబర్లు, వైసిపి నాయకులు, మండల స్థాయి అధికారులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్ లు తదితరులు పాల్గొన్నారు.

# అమరావతియే ఆంధ్రప్రదేశ్ ఏకైక రాజధాని వరుపుల రాజా

శంఖవరం అక్టోబర్ 22 ప్రభాతవార్త : ఆంధ్రప్రదేశ్ కు అమరావతి ఏకైక రాజధానిగా ఉండాలని పత్తిపాడు నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ రాజా అన్నారు అమరావతి రాజధానిగా ఉండాలని కోరుతూ రైతులు చేస్తున్న పాదయాత్ర ప్రత్తిపాడు నియోజకవర్గానికి విచ్చేస్తున్న సందర్భంగా వారికి వసతి సౌకర్యాల ఏర్పాట్ల పరిశీలన కు ధర్మవరం లో పలు స్థలాలను శనివారం పరిశీలించారు రైతులు చేస్తున్న పాదయాత్రకు ప్రజల నుండి విశేష స్పందన లభిస్తుందని ప్రత్తిపాడు నియోజకవర్గంలోకి నెల 27న రానున్నారని ఉదయం కిర్లంపూడి లో ఫలహారం అనంతరం మధ్యాహ్నం ధర్మవరం శివారుణ భోజనం సదుపాయం కల్పించనున్నమన్నారు అవిశ్రాంతిగా రైతులు చేస్తున్న పాదయాత్రకు రాష్ట్ర



వ్యాప్తంగా అనూహ్య స్పందన లభిస్తుంది అన్నారు నియోజకవర్గంలో 10000 మంది కార్యకర్తలతో భారీ ఎత్తున స్వాగతం పలికే విధంగా ఏర్పాట్లు చేపడుతున్నారు ఈ కార్యక్రమంలో కన్నబాబు శ్రీను, టిడిపి శ్రేణులు పాల్గొన్నారు

# ఫ్యామిలీ డాక్టర్ విదానంతో అందరికీ ఆరోగ్యం

గండేపల్లి అక్టోబర్ 22 (ప్రభాతవార్త): ప్రజల ఆరోగ్యానికి పూర్తి రక్షణ కల్పించడమే లక్ష్యంగా ఫ్యామిలీ డాక్టర్ విధానం కార్యక్రమానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని గండేపల్లి మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిని డాక్టర్ ఐ సౌమ్య తెలిపారు, గండేపల్లి మండలం తాళ్లూరు గ్రామ సచివాలయం 1 నందు ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమాన్ని ఎపిపి చలగళ్ల దొరబాబు ప్రారంబించారు. ప్రతి నెల ప్రతి సచివాలయంలో రెండుసార్లు ఈ కార్యక్రమం జరుగుతుంది, ఈ కార్యక్రమంలో వైద్యాధికారి, పీహెచ్సీ సిబ్బంది సేవలు అందిస్తారు,ఈ ఫ్యామిలీ ఫిజీషియన్ విధానం కార్యక్రమంలో జనరల్ ఒపీ, ఫీవర్ కేసులు, గర్భిణీ స్త్రీలు ,బాలింతల సేవలు,బీపీ,షుగరు మరియు ఇతర కేసులు చూడబడును, రిఫరల్ సేవలు అందించెదరు,ఈ కార్యక్రమంలో ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు ఓపి సేవలు జరుగును, మధ్యాహ్నం నుండి స్కూలు, అంగన్వాడీ కేంద్రాలను సందర్శించెదరు యుక్త వయసు గల స్కూలు పిల్లలకు వ్యక్తిగత ఆరోగ్యం గురించి హెల్త్ కార్యక్రమంలో పై అవగాహన కల్పిస్తారు , ఇంటింటికి వెళ్లి ఆరోగ్యశ్రీ డిశ్చార్జ్ అయిన కేసులను పరిశీలించి ఫాలోఅప్ సేవలు అందించెదరు,ఈ కార్యక్రమంలో తాళ్లూరు సర్పంచ్ వీరబాబు , వైసీపీ నాయకులు ఒబిన్ని వీరబాబు



, గ్రామ నాయకులు పెద్దలు పాల్గొన్నారు, గండేపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు డాక్టర్ సౌమ్య , డాక్టర్ నరేష్ 104 డాక్టర్ ఎడ్వర్డ్ , సిహెచ్ఓ శర్మ, పి హెచ్ ఎన్ రూతమ్మ,సూపర్వైజర్లు హెలీనా, చెల్లారావు,సిబ్బంది రమణ, వీరబాబు, పద్మ, రాణి , 104 సిబ్బంది, మరియు ఆశాలు పాల్గొన్నారు

# కేంద్రీయ విశ్వవిద్యాలానికి రూ.3.30 కోట్లు నిధులు మంజూరు..

## ఎంపీ చింతా అనురాధ వెల్లడి..



అల్లవరం, అక్టోబర్ 22(ప్రభాతవార్త): కేంద్రీయ విశ్వవిద్యాలయం నిర్మాణానికి సంబంధించి ల్యాండ్ ఎక్విజేషన్ కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ. 3.30 కోట్లు నిధులు మంజూరు చేసినట్లు అమలాపురం ఎంపీ చింతా అనురాధ వెల్లడించారు. సకాలంలో నిధులు మంజూరు చేసిన ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికి ఎంపీ కృతజ్ఞతలు తెలిపారు. అల్లవరం మండలంలోని ఎంపీ అనురాధ నివాసం వద్ద నిర్వహించిన విలేకరుల సమావేశంలో అమలాపురం పార్లమెంటరీ నియోజకవర్గ అభివృద్ధికి విడుదల చేసిన నిధులకు సంబంధించి పలు విషయాలను వెల్లడించారు. పార్లమెంటు నియోజకవర్గ పరిధిలో ఎమ్మెల్యేలను సమన్వయపరచుకుంటూ పలు అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించామని ఎంపీ చెప్పారు. అమలాపురం కు రూ.4.10 కోట్లు, ముమ్మిడివరం - రూ.80 లక్షలు, రాజోలు- రూ.1.14 కోట్లు, కొత్తపేట- రూ.65 లక్షలు, రామచంద్రపురం - రూ.60 లక్షలు, మండపేట- 1.74 కోట్లు అదేవిధంగా పి.గన్నవరం కు ఎంపీ ల్యాడ్ నిధులు కేటాయించినట్లు తెలిపారు. కార్పొరేట్ సామాజిక నిధుల ద్వారా(సీఎస్సార్) మొత్తం అన్ని నియోజకవర్గాలలో సామాజిక సేవా, అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, అంతేకాకుండా కరోనా వంటి విపత్తు సమయంలో రాజమండ్రి ఓఎన్జిసి అసెట్ ద్వారా రూ. 1.55 కోట్లు నిధులతో కోవిడ్ టిడ్కో భవనాలలో మౌలిక సదుపాయాలు కల్పించినట్లు చెప్పారు. అమలాపురం ప్రభుత్వాసుపత్రికి మెడికల్ సామాగ్రిని రూ. 25 లక్షలతో సమకూర్చామని, సీఎస్సార్ నిధులతో ఓహెచ్ఆర్ ట్యాంకులు కూడా పలుచోట్ల నిర్మించామని చెప్పారు. కాకినాడ ఓఎన్జిసి అసెట్ ద్వారా రూ.1.90 కోట్లు నిధులతో ఆరు ఓహెచ్ఆర్ ట్యాంకులు నిర్మించామని తెలిపారు. ఇవే కాకుండా పలు ఆలయాల అభివృద్ధికి, స్మశానవాటికలకు రోడ్లు ఇతరాత్ర సదుపాయాలను కల్పించినట్లు ఎంపీ అనురాధ చెప్పారు.

**సీఎం చొరవతోటే కేంద్రీయ విశ్వవిద్యాలయం..**

కోనసీమకు కేంద్రీయ విశ్వవిద్యాలయం వస్తుందని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లిన వెంటనే ఆయన మరింత ప్రోత్సహించి అధికారులకు అందరితో మాట్లాడి సాధ్యమైనంత త్వరగా భూసేకరణ చేపట్టాలని సూచించినట్లు అమలాపురం ఎంపీ చింతా అనురాధ తెలిపారు. హామీ ఇచ్చిన విధంగానే కేంద్రీయ విశ్వవిద్యాలయం నిర్మాణం కోసం భూసేకరణ నిమిత్తం రాష్ట్ర వాటాగా రూ.3.30 కోట్లు నిధులు మంజూరు చేయడం సుభ పరిణామం అన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి ఎంపీ అనురాధ కృతజ్ఞతలు చెబుతున్నట్లు తెలిపారు.

# చావు కూడా విడదీయలేకపోయింది

అయినవిల్లి, అక్టోబర్ 22 ( ప్రభాత వార్త ) : కొన్ని ప్రమాదాలు తీరని బాధను మిగుల్చుతాయి. మరికొన్ని దుర్ఘటనలు కొన్ని కుటుంబాల్ని రోడ్డున పడేలా చేస్తాయి. ఊహించని విధంగా జరిగే ప్రమాదాలకు ఇద్దరు ప్రాణస్నేహితులు చనిపోవడంతో ఆ రెండు కుటుంబాలు బోరున విలపిస్తున్నాయి.ప్రాణ స్నేహితులు అనే మాట మాత్రమే అందరూ విని ఉంటారు. చిన్ననాటి నుంచి కలిసి పెరిగారు. జీవితంలో ఒకరు గల్ఫ్ ఏజెంట్ గా జీవనం సాగిస్తుంటే మరొకరు వ్యవసాయ పనులు చేసుకుంటూ జీవితాల్లో ఇప్పుడిప్పుడే స్థిరపడుతున్న ఆ ఇద్దరు చిన్ననాటి స్నేహితులు అంబేద్కర్ కోనసీమ జిల్లా అయినవిల్లి మండలం అయినవిల్లిలంక గ్రామంలో శుక్రవారం జరిగిన ప్రమాదంలో ఒకే క్షణంలో ప్రాణాలు కోల్పోవడం స్థానికుల్ని కంటతడ పెట్టించింది. నలభైఆరుఏళ్ళు కలిసి పెరిగిన అ స్నేహితుల్ని చివరకు మృత్యువు కూడా విడదీయ లేకపోయిందని విచారం వ్యక్తం చేశారు.అయినవిల్లిలంక గ్రామంలో శుక్రవారం జరిగిన దుర్ఘటనలో ప్రమాదవశాత్తు విద్యుత్ స్తంభం విరిగి అదే గ్రామానికి చెందిన ప్రాణ స్నేహితులు నక్కా నారాయుడు (46) , కొండేటి రవి (45)ల మీదపడటంతో రవి అక్కడికక్కడే మృతి చెందిన విషయం తెలిసిందే.కాగా నారాయుడు అమలాపురం ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం రాత్రి తుది





శ్వాస విడిచారు.స్థానిక విఆర్వో ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు మృతదేహాలకు పంచనామా చేయించిన అనంతరం రవి , నారాయుడు మృతదేహాలను శనివారం కుటుంబ సభ్యులకు అప్పగించారు.క్రైస్తవ సాంప్రదాయం ప్రకారం ఇరువురు మృతదేహాలకు అంత్యక్రియలు జరిపారు కుటుంబ సభ్యులు.కాగా మృతుల కుటుంబాలను ప్రభుత్వ పరంగా అన్నివిధాల ఆదుకోవాలని పలువురు కోరుతున్నారు

# విద్యుత్ షాక్ తగిలి వేటగాడు మృతి

గండేపల్లి అక్టోబర్ 22 (ప్రభాతవార్త): గండేపల్లి మండలం సింగరంపాలెం గ్రామానికి చెందిన అక్కిన ధర్మరాజు రైతు పామాయిల్ తోట లో గుర్తుతెలియని వ్యక్తులు అడవి పందులు, అడవి జంతువులను వేటాడే నిమిత్తం పెట్టిన కరెంటు వైర్లు తగిలి కొక్కెర సురేషబాబు (27) మృతి చెందిన సంఘటన శనివారం తెల్లవారుజామున చోటు చేసుకుంది.వివరాలు కి వెళ్తే బుట్టాయిగూడెం మండలం, కుమ్మరి కుంట గ్రామానికి చెందిన సురేషబాబు గత కొంతకాలంగా పొలంలో కాపల దారుని గా పనిచేస్తూ,రాత్రి సమయంలో అడవి జంతువులను వేటాడుతూ జీవిస్తున్నాడని,అదే క్రమంలో వేటకు వెళ్లిన సమయంలో గుర్తుతెలియని వ్యక్తులు అడవి పందులు జంతువులను వేటాడేందుకు విద్యుత్ వైర్లు అమర్చి ఉండడాన్ని గమనించకపోవడంతో సురేష్ కాళ్ళకి విద్యుత్ వైర్లు తగలడంతో అక్కడికక్కడే మృతి చెందాడని, సమాచారం తెలిసిన వెంటనే జగ్గంపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ బి సూర్య అప్పారావు,ఎస్సై వై గణేష్ కుమార్ సంఘటన స్థలానికి వెళ్లి మృతదేహాన్ని పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. వైర్లు అమర్చిన వారిని గుర్తించి,కేసులు నమోదు చేసి తగుచర్యలు తీసుకుంటామని సీఐ సూర్య అప్పారావు తెలిపారు.

Print and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at 11-37, Morampudi, Rajamahendravaram-533 103. Phone : 2469407, 2469408. RNI No.64863/96,
Editor : *Damerla Sai Baba, *Responsible for s election of News-under the PRB Act. Regd.: No.H/SD/337/09-11 Air Surcharge: Delhi : 40Ps



# భూమిలో కలిసిపోయే పూలను..

**ఇంట్లో శుభకార్యం అంటే వేదికని ఎంత అట్టహాసంగా అలంకరించాలా అని ఆలోచిస్తాం. ఇక ఆ తర్వాత ఎదురయ్యేయ వ్యర్థాల గురించి మనం పట్టించుకోం. కానీ అవి పర్యావరణానికి ఎంతో హాని చేస్తాయి. మూగజీవాల ఉసురు తీసుకుంటాయి. ఆ సమస్య రాకుండా భూమిలో కలిసిపోయే పూలను తయారుచేస్తూ శభాష్ అనిపించుకుంటున్నారు మేరీడిసౌజా..**

ఐదేళ్ల క్రితం.. ఓ సారి రోడ్డు పక్కన ఒక ఆవు బాధతో విలవిల్లాడుతోంది. ఏంటా అని ఆరాతీస్తే.. రోడ్డు పక్కన పారేసిన పూల దండల్ని ఆ ఆవు తినడం వల్ల అందులోని ఇనుప వైర్లు దాని గొంతులో చిక్కుకున్నాయని చెప్పారు. మనం అలా పారేయకుండా ఉంటే పాపం.. ఆ ఆవుకి ఈ బాధ ఉండేది కాదు కదా' అని అంటారు కర్ణాటకలోని శివమొగ్గలో ఉంటున్న 58 ఏళ్ల మేరీ డిసౌజా. ఆ ప్రాంతంలో ఉన్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రెసిడెన్షియల్ స్కూల్‌లో 29 ఏళ్లుగా క్రాఫ్ట్ టీచర్‌గా పనిచేస్తున్నారామె. పిల్లలకు రకరకాల బొమ్మల తయారీ నేర్పే ఆమెకి వ్యర్థాలు మిగల్చని అలంకరణ పూలని తయారుచేస్తే ఎలా ఉంటుందనే ఆలోచన వచ్చింది. ఇందుకోసం ఆమె మిగిలిపోయిన వస్త్రాలు, కాగితాలని వాడి అకంకరణ పూలని తయారుచేయాలని అనుకున్నారు. ఇవి భూమిలోనూ వేగంగా కలిసిపోతాయి. మళ్లీమళ్లీ వాడుకోవచ్చు అంటారామె. అనడమే కాదు అందమైన పూలని తయారుచేసి వాటిని ఉచితంగా అందరికీ అందిస్తున్నారు కూడా. చుట్టుపక్కల టైలర్ల నుంచి సేకరించిన వస్త్రాల రద్దు, ప్రింటింగ్ ప్రెస్‌ల నుంచి తీసుకున్న వృథా కాగితమే తాను తయారుచేసే ఉత్పత్తులకు ముడిసరకంటుంది మేరీ. 'పర్యావరణ పరిరక్షణ చేస్తూ, రీయూజబుల్ మెటీరియల్‌తో తయారుచేసే పూలను అలంకరణకు భాగం చేయడం కోసం చాలా ప్రయోగాలు చేశా. ఇందుకు మా అబ్బాయి వివాహ వేడుకే వేదిక అయ్యింది. వివాహ వేదికని పాత చీరలు, వృథా వస్త్రంతో అందంగా అలంకరించా. బంధువులు, ఆహ్వానితులందరూ బాగున్నాయంటూ ప్రశంసించారు. అలా చుట్టుపక్కలవారికి వీటి గురించి తెలిసి వారి కార్యక్రమాలకూ అడగడం మొదలుపెట్టారు. ఆ తర్వాత ప్రభుత్వ, ప్రైవేటు కార్యక్రమాల్లో వేదికల అలంకరణ చేయడానికి అడిగి మరీ అనుమతి తీసుకొని ఈ ఉత్పత్తులని ఉచితంగా అందిస్తున్నా. గతంలో ఏదైనా ఒక వేడుక లేదా కార్యక్రమం జరిగిన తర్వాత ఆ సమీపంలో అలంకరణకు సంబంధించిన వ్యర్థాలన్నీ పడేసేవారు. ఇప్పుడు ఇక్కడ ఆ వ్యర్థాలు తగ్గాయి' అని చెబుతున్న మేరీ ఈ కళను అందరికీ నేర్పించాలనే లక్ష్యంతో ప్రభుత్వ పాఠశాలలకు వెళ్లి అక్కడ విద్యార్థులకు ఉచితంగా శిక్షణనిస్తోంది. ❑

# ధన త్రయోదశి విశిష్టత



**ధన త్రయోదశి రోజున బంగారం,** వెండి లేదా విలువైన వస్తువులను కొనుగోలు చేయాలనే విషయంలో మనలో చాలా మందికి తెలుసు ఎందుకంటే ధన్వంతరికి, కుభేరుడికి ఈ రోజు చాలా ఇష్టమైన రోజు, అందుకే వీరిద్దరికీ ధంతేరాస్ రోజున ప్రత్యేక పూజలు చేస్తారు. ఈ పవిత్రమైన రోజున బంగారం, వెండి, ఇతర విలువైన వస్తువులు కొనుగోలు చేయడం వల్ల తమ సంపద పెరుగుతుందని, లక్ష్మీదేవి తమ ఇంట్లో నివాసం ఉంటుందని చాలా మంది నమ్ముతారు. ఇదిలా ఉండగా.. ఇప్పటితరం వారిలో చాలా మందికి ధన్వంతరి గురించి తెలియదు. ఈ సందర్భంగా ధన్వంతరి ఎవరు? తనను ధన త్రయోదశి రోజునే ఎందుకు ఆరాధించాలి. పురాణాల ప్రకారం, దేవతలు, రాక్షసులు సాగర మథనం చేస్తున్నప్పుడు త్రయోదశి రోజున విష్ణువు ధన్వంతరి అవతారంలో అమృత కలశాన్ని పట్టుకుని కనిపించాడు. అదే రోజున ధన్వంతరి పుట్టిరోజుగా భావిస్తారు. అప్పటినుంచి ప్రతి ఏటా ధన్వంతరి జయంతి సందర్భంగా తనకు ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. ఈశాన్య దిశలో ధన్వంతరి విగ్రహం ఉంచి ప్రార్థిస్తే దీర్ఘాయువు లభిస్తుందని చాలా మంది నమ్ముతారు. ధన త్రయోదశి రోజున ఈ ఆలయాలను దర్శించుకుంటే మీ ఆరోగ్యం, ఆదాయమూ రెండింతలు పెరుగుతాయట. సాగర మథనానికి సంబంధించిన ప్రస్తావతనలు భాగవత పురాణం, మహాభారతం, విష్ణుపురాణం, అగ్ని పురాణాల వంటి ప్రాచీన గ్రంథాల్లో సంబంధించిన కథలు మనకు కనిపిస్తాయి. మరో కథనం ప్రకారం, కాశీకి చెందిన ధన్వ అనే రాజు నిత్యం దేవతలను ఆరాధించేవాడు. అందుకు తనకు ధన్వంతరి అనే పుత్రుడు పుడతాడని వరం ఇచ్చారని బ్రహ్మ పురాణంలో ప్రస్తావించబడింది. సాగర మథనంలో కనిపించిన ధన్వంతరి రెండో జన్మగా చెబుతారు. ధన్వంతరిని విష్ణువు అవతారంగా భావిస్తారు. ధన్వంతరి ఆలయం గుజరాత్, తమిళనాడు, కేరళ, మహారాష్ట్ర రాష్ట్రాల్లో మాత్రమే ఉంది. కేవలం మన దేశంలోనే కాకుండా ప్రపంచంలోని జర్మనీ, అమెరికా, రష్యా, బ్రిటన్ వంటి దేశాల్లో కూడా ధన్వంతరికి ప్రత్యేక పూజలు. చేస్తారు. ఈ ధన త్రయోదశి రోజు కలిగినంతలోనే భక్తి శ్రద్ధలతో ఇంట్లో ఉన్న నగలను అమ్మవారికి అలంకరించి సాయంకాలం గుమ్మానికి ముగ్గువేసి అలంకరించుకుని దీపారాధన చేయడమే ఈ పండగ ప్రత్యేకత. ముత్తైదువలకు తన ఐదోతనం బలపడి కుటుంబానికి మేలు జరుగుతుంది. నేటి నుంచి కార్తీక ప్ణామి దాటే మరకు సాయం సమయంలో ప్రతీ రోజు గుమ్మం దగ్గర దీపారాధన చేయాలి. సాంప్రదాయాన్ని అనుసరించిన వారికి మేలు జరుగుతుంది. ❑





# పర్యావరణ హితంగా ..

**దీపావళికి కేవలం పర్యావరణానికి హాని చేయని ఉత్పత్తులచే ఉపయోగించాలని ప్రజలంతా నియమం పెట్టుకోవాల్సి అవసరం ఉంది. తక్కువ కాలుష్యంతో దీపాల పండుగను పర్యావరణ అనుకూల మైనరోజుగా మార్చడానికి కొన్ని మార్గాలు...**



**నూనె దీపాలు, ఎల్ఇడి లైట్లు వాడాలి :** పండుగ రోజు దీపాలంకరణకు పర్యావరణ సహిత ఉత్పత్తులనే వాడండి. మట్టి ప్రమిదల్లో నూనె పోసీ దీపాలను వెలిగించండి. అవసరమైతే మట్టితో ప్రమిదలను తయారు చేయమని పిల్లలను ప్రోత్సహించండి. వారి సృజనాత్మకతకు పదును పెట్టండి. ఇలా చేయడం వల్ల ఇంటిల్లిపాదీ పండుగ పనుల్లో భాగమైన అనుభూతి కలుగుతుంది. అవసరమైతే నూనెకు సువాసనలు వెదజల్లే ఫ్లేవర్లను కలపండి. అలంకరణకు ఎల్ఇడి లైట్లు వాడటం మంచిది. వీటిని మళ్లీ ఇతర సందర్భాల్లో వాడుకోవచ్చు. ఇతర లైట్లతో పోలిస్తే ఇవి తక్కువ వద్యుత్‌ను వినియోగిస్తాయి. వీటన్నింటి వల్ల కాలుష్యం తీవ్రత తగ్గుతుంది.


**ఇలాంటి ముగ్గులు వేయండి...** రంగురంగుల ముగ్గులు, డిజైన్లు లేకుంటే దీపావళి అసంపూర్తిగానే ఉంటుంది. ఈ అలంకరణల కోసం కృత్రిమ, హానికరమైన రంగులను ఉపయోగించకూడదు

**సేంద్రీయ బహుమతులు ..** దీపావళి సందర్భంగా స్నేహితులు, కుటుంబ సభ్యులకు సేంద్రీయ పదార్థాలతో చేసిన బహుమతులు ఇవ్వండి. స్థానికంగా తయారుచేసి కుకీలు, చేతి వృత్తుల వారు తయారు చేసే వస్తువులు.. వంటివి బహుమతులుగా ఇవ్వవచ్చు.

**ఇంట్లోనే స్వీట్లు ...** దీపావళి అంటేనే తీపి ఉత్పత్తులు పండుగ అని చెబుతారు. పండుగ రోజు ప్రజలంతా స్వీట్లను పంచుకుంటారు. పండుగ కోసం బయటి నుంచి స్వీట్లు కొనడానికి బదులుగా ఇంట్లోనే సొంతంగా తయారు చేసుకోవడం మంచిది. కృత్రిమ రంగులు, అనవసర ఫ్లేవర్లు లేకుండా రుచిని పెంచే వివిధ రకాల తీపి పదార్థాలను ఇంట్లోనే సిద్ధం చేసుకొని, అనారోగ్యాలకు దూరంగా ఉండండి.

**పర్యావరణ అనుకూల అలంకరణలు ..** సహజంగా లభించే అందమైన పూలు, మొక్కలు, బంకమట్టి వస్తువులు, వెదురుతో తయారు చేసి అలంకరణ ఉత్పత్తులు.. వంటి వాటితో ఇంటిని అలంకరించండి. ప్లాస్టిక్, పర్యావరణానికి హాని చేసే ఇతర ఉత్పత్తులకు దూరంగా ఉండండి. పాత చీరలు, దుప్పట్లతో రంగురంగుల వాల్ డ్రాప్స్, కర్టెన్లను తయారు చేయవచ్చు. లాంతర్లు, ఇతర డిజైన్ల కోసం రంగులు వేసిన వార్తాపత్రికలు, కలర్ పేపర్లను ఉపయోగించండి. మీ ఇంటిని అలంకరించడానికి పునర్వినియోగానికి పనికొచ్చే వస్తువులను ఎంచుకోండి. ఈ చర్యలను పాటించడం వల్ల కాలుష్యాన్ని తగ్గించేందుకు, పర్యావరణ పరిరక్షనకు మీ వంతు కృషి చేయవచ్చు. ❑





# వన్నెలద్దుకున్న దీపం !

**గోరంత దీపమే అయినా ఇంటిని, మనసుని వెలుగుతో నింపేస్తుంది కదా! మరి అలాంటి దీపం సాదాసీదాగా ఉంటే ఏం బాగుంటుంది? మీ సృజనాత్మకతను రంగరించి, దానికి కాసిన్ని వన్నెలద్దండి. అంత సమయం లేదనుకుంటే మార్కెట్లో ఉన్న ఈ వన్నెల దీపాలని ఓ సారి చూడండి. సృజనాత్మకత ఉట్టి పడుతున్న వీటిని తెచ్చి ఇంటి అందాన్ని దీదీప్యమానం చేయండి.**



















# ప్రభువు కోసమే పనిచేయాలి..

అంతర్వాణి

'యోసేపు వారిని చూచి-భావములు చెప్పుట దేవుని అధీనమే గదా' (ఆది 40:8), 'యోసేపు-అది నావలన కాదు, దేవుడే ఫరోకు క్షేమకరమైన ఉత్తరమిచ్చునని ఫరోతో చెప్పెను' (ఆది 41:16), 'ఇతర మనుష్యులకందరికంటె నాకు విశేష జ్ఞానముండుటవలన ఈ మర్మము నాకు బయలుపరచబడలేదు' (దాని 2:30). యోసేపుకు, దానియేలుకు దేవుడి మర్మాలను, కలల భావాలను తెలిపే జ్ఞానాన్ని, వరాన్ని దేవుడు అనుగ్రహించాడు. కానీ దీనివల్ల వీరిద్దరు అతిశయించలేదు, గర్వించనూ లేదు. తమకున్న జ్ఞానాన్నిబట్టి, వరాన్ని బట్టి ప్రజల్ని తక్కువగా చూడలేదు. దేవుడి మహిమను దొంగలించనూలేదు. ఆ వరాన్ని బట్టి దేవుడిని మరింతగా ఘనపరిచారు. దేవుడికి ప్రజలకు మధ్య వారధిగా నిలిచారు. అందుకే వీరిద్దరిని దేవుడు అమితంగా హెచ్చించాడు.



అవును దేవుడు ప్రతివారికీ కొన్ని ప్రత్యేకతలు, బహుమానాలను ఇస్తాడు. కొందరికి వాక్యాన్ని చక్కగా బోధించేవరం, స్వస్థపరిచేవరం, దర్శనాలు కలగడం, ఇతరులకు చక్కగా సువార్తను బోధించడం, మందిరంలో దేవుడి పనిని చక్కగా చేసేవారు, సంగీతవాయిద్యాలను వాయించేవారు, చక్కగా పాటలు పాడేవారు ఇలాంటి వరాలను ప్రభువు కృపను బట్టి పొందివుంటారు. ఏవైనా అవన్నీ దేవుడి మహిమకోసమే వినియోగించాలి. మనమందరం దేవుడి శరీరంలో భాగస్తులమే. ఆయన ఆధిపత్యం కింద ఆయన మహిమ కోసమే పనిచేయాలి. అప్పుడే దేవుడికి ఘనత మనకు దీవెన, సంఘాలకు క్షేమకరంగా ఉంటుంది. చాలామంది ఆరంభంలో ఎంతో దీనత్వంతో దేవుడి పరచర్యను చేస్తారు. కాస్త పేరు, ఘనత వచ్చేసరికి ఇదంతా తమ వల్లే కలిగిందని, ఉప్పొంగిపోతూ దేవుడికి ఇవ్వాల్సిన ఘనత విషయంలో బలహీనులైపోతున్నారు. దేవుడు ఇచ్చిన తలాంతులను దేవుడి మహిమకోసమే వినియోగించాలి. అది మనకెంతో క్షేమకరం కూడా..

-పి.వాణిపుష్ప

# పిల్లలతో కబుర్లు చెబుతున్నారా ?

**ఒకప్పుడు పిల్లలకి తినిపించాలన్నా, నిద్ర పుచ్చాలన్నా, అలక తీర్చాలన్నా అమ్మలు బయటకు తీసే అస్త్రమిదే. ఇంకా.. అమ్మమ్మ, తాతయ్యలుంటే వాళ్లతో బోలెడు కబుర్లు చెప్పేస్తుంటారు. ఇవన్నీ ఒకప్పటివని తీసి పారేయకండి. వాళ్ల మానసిక పరిణతిపై ప్రభావం చూపే గొప్ప మార్గాలంటున్నారు నిపుణులు.**



చిన్నారుల్ని ఆదర్శంగా తీర్దిదిద్దాలంటే వాళ్లకి ఊహ తెలిసిన ప్పటి నుంచి చక్కటి నీతి కథలు చెబుతుండాలి. అవి ఆలోచింప జేయడంతోపాటు ఆచరించాలన్న ప్రేరణనూ కలిగిస్తాయి.

- స్కూల్లో ఎవరు నీ స్నేహితులు? ఏ టీచర్ అంటే ఇష్టం? ఎందుకిష్టం? ఫలానా కథ/సినిమా ఎందుకు నచ్చింది - ఇలా సిసింద్రీల ఆసక్లుఉ, అభిరుచులు గురించిన ప్రశ్నలు అడగాలి. ఇది వాళ్లలో ఉత్సాహాన్ని నింపడంతోపాటు లోతుగా ఆలోచించే తీరును అలవాటు చేస్తుంది.
- కొత్త విషయాలను విన్నప్పుడు చిన్ని బుర్రల్లో సందేహాలు సహజమే! అలాంటప్పుడు విసుక్కోకుండా జవాబులు చెప్పండి. అప్పుడే వాళ్ల ఊహాశక్తి విస్తృతమవుతుంది. ప్రశ్నించే తీరూ అలవాటవుతుంది. పిల్లలకు ఊహాశక్తి ఎక్కువ. వాళ్లు చంద్రమండలంలో స్కిప్పింగ్ ఆడగలరు. పాతాళంలో హెలికాప్టర్ నడపగలరు. మీతో పంచుకుంటుంటే వినండి. చిన్నచూపు చూడకండి. దేన్నైనా పంచుకునే మనస్తత్వం అలవాటయ్యేది ఇక్కడే.
- పిల్లల ముందు బంధుమిత్రులను విమర్శించడం, చులకన చేయడం వద్దు. వాళ్లూ అదే తీరు అలవాటు చేసుకుంటారు. చిన్న చిన్న సమస్యలు చెప్పి.. అయితే ఏం చేస్తావని అడగండి. వాళ్ల మేధస్సు, ఆలోచనా పరిధి పెరుగుతాయి. ❑

# తేనె మిఠాయి



**కావలసిన పదార్థాలు:** బియ్యం- కప్పు, మినపప్పు-పావుకప్పు బేకింగ్‌సోడా- పావుటీస్పూను, ఆరెంజ్ రెడ ఫుడ్‌కలర్- పావు టీస్పూను, పంచదార- పావుటీస్పూను, నూనె-వేయించడానికి సరిపడా, పంచదార లేదా కొబ్బరితురుము- పావుకప్పు

**తయారుచేసే విధానం:** బియ్యం, పప్పు కడిగి మూడునాలుగు గంటల నానబెట్టాలి. నీళ్ల వంపేసి మరీ మెత్తగా కాకుండా రుబ్బాలి. అందులోనే బేకింగ్ సోడా, ఫుడ్ కలర్ వేసి కలపాలి. ఓ గిన్నెలో పంచదార వేసి, నీళ్ల పోసి మరిగిం చాలి. సిమ్‌లో పదిమినిషాలు ఉంచి, నిమ్మరసం కలిపి దించాలి. మరో స్టవ్‌మీద బాణలి పెట్టి నూనెపోసి వరిగాక పిండి ముద్దని చిన్న ఉండల్లా చేసి బూరెల మాదిరిగానే వేయించి తీసి పాకంలో వేసి పది నిమిషాలు ఉంచి పంచదార లేదా కొబ్బరితురుమలో దొర్లించి తీయాలి. ❑

**చెలి చిట్కా**

పాలతొరక దళసరిగా కట్టాలనుకుంటే.. చిల్లుల పళ్లెం పాలగిన్నెపై వేస్తే.. సరిపోతుంది. తోడు పెట్టడానికీ బాగుంటుంది. ❑

# పాక్‌తో పోరుకు టీమిండియా రెడీ

## ఆనలుగురే జట్టులో కీలకం



**మెల్‌బోర్న్:** టి20 ప్రపంచకప్‌లో ఏజట్టు ఆడనట్లుగా సిరీస్‌లతో టీమిండియా బిజీగా గడిపింది. తుదిజట్టుపై పట్టుసాధించేందుకు అనేక మంది ప్లేయర్లను కూడా టీమిండియా ఆడించింది. చివరికి టి20 ప్రపంచకప్‌జట్టుపై ఒక అంచనాకు వచ్చింది. ఆస్ట్రేలియాలో జరిగే టి20 ప్రపంచకప్ కోసం ద్రావిడ్ పర్యవేక్షణలోని టీమిండియా ఈ ఏడాది తొలినాళ్లనుంచే సిద్ధం అవుతోంది. రవీంద్ర జడేజా, బుమ్రాలు గాయాలతో మెగా టోర్నీకి దూరంకావడం కొంత ఇబ్బందిపెట్టినా రిజర్వు బెంచ్ బలంగా ఉండటంతో ఆసమస్య పెద్దదికాకుండా నియంత్రించింది. జడేజాస్థానంలో అక్షర్ పటేల్ జట్టులోకి రాగా బుమ్రా స్థానంలో మహ్మద్ షమీ టి20 ప్రపంచకప్‌లోకి వచ్చాడు.

ఇక తన తొలిపోరును భారత్ ఆదివారం పాకిస్థాన్‌తో తలపడుతోంది. గత ఏడాది టి20లో పాక్‌చేతిలో ఓడిన భారత్‌ప్రతీకారంతో రగలిపోతోంది. అయితే టీమ్‌లో నలుగురు ప్లేయర్లు కీలకం కానున్నారు. మొదట సూర్యకుమార్‌యాదవ్ ప్రస్తుతం సూపర్‌ఫామ్‌లో ఉన్నాడు. మిడిల్ ఓవర్స్‌లో 200కిపైగాస్ట్రైకిరేట్‌తో బ్యాటింగ్‌చేయడం సూర్య స్పెషాలిటీ. టి20 ప్రపంచకప్‌లో సూర్య కుమార్‌పాత్ర చాలా ఎక్కువ ఉంటుంది. సూర్య తర్వాత దినేశ్‌కార్తీక్ టి20 ప్రపంచకప్‌లో ముఖ్య పాత్రపోషించే అవకాశం ఉంది. ఫినిషర్‌రోల్‌తో పాటు వికెట్‌కీపర్‌గా కార్తీక్ తుదిజట్టులో ఆడటం ఖాయం చివరిలో తక్కువ బంతుల్లో కీలకమైన పరుగులను రాబట్టడంలో దినేశ్‌కార్తీక్ సక్సెస్ అవుతున్నాడు. ఆతడి అనుభవంకూడా జట్టుకు అక్కరకు వస్తోంది.

జడేజా గాయంతో అనూహ్యంగా జట్టులోకి వచ్చిన అక్షర్‌పటేల్ ఆస్ట్రేలియాతోజరిగిన టి20 సిరీస్‌తో తనను తాను నిరూపించుకున్నాడు. ఆతడి బంతులను ఎదుర్కొనడం రైట్ హ్యాండర్స్‌కు సవాల్‌గా మారింది. టర్న్ విత్‌అవుట్ టర్న్‌తో బౌలింగ్ చేయడంలో అక్షర్‌దిట్ట. పవర్‌ప్లేతో పాటు డెత్ ఓవర్లలో కూడా బౌలింగ్‌చేయడం అక్షర్‌ప్రత్యేకత.

ఇక బుమ్రా లేకపోవడంతో జట్టులోకి వచ్చిన మహ్మదషమీ గురించి ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. టి20 ప్రపంచకప్‌కి భారత్ జట్టు కెప్టెన్ రోహిత్‌శర్మ, వైస్‌గా కెఎల్‌రాహుల్, విరాట్‌కోహ్లీ, సూర్యకుమార్ యాదవ్, దీపక్‌హుడా, రిషబ్‌పంత్ కీపర్‌గా ఉంటాడు. దినేశ్‌కార్తీక్ రెండో కీపర్‌గా ఉంటే హార్థిక్ పాండ్య, రవిచంద్రన్ అశ్విన్, యుజ్వేంద్రచాహల్, అక్షర్‌పటేల్, భువనేశ్వర్ కుమార్, హర్షల్‌పటేల్, అర్షదీప్‌సింగ్, మహ్మద్ షమీలు జట్టుసభ్యులుగా ఉంటారు. భారత కాలమానంప్రకారం మధ్యాహ్నం 1.30 గంటలకు మ్యాచ్‌ప్రారంభం అవుతుంది. ఈ మ్యాచ్‌కు సంబంధించి టీమిండియా బ్యాటింగ్ బలంగా ఉంటే పాకిస్థాన్ బౌలింగ్ భయపెట్టేదిగా ఉంది. గాయంతో ఆసియాకప్‌కు దూరం అయిన షాహీన్ అఫ్రిది కోలుకుని మళ్లీ జట్టులోకి వచ్చాడు. పాకిస్థాన్ పేస్ త్రయం షాహీన్ అఫ్రిది, నసీంషా, హారిస్ రవూఫలు టీమిండియా బ్యాటింగ్‌కు సవాల్‌గా మారతారని అంచనా. కొత్త బంతితో అఫ్రిది నసీంలు చెలరేగే అవకాశం ఉంది. మిడిల్ ఓవర్లతోపాటు డెత్ ఓవర్లలో రవూఫ్ కీలకం అవుతున్నాడు. వీరిని ఎదుర్కొంటే టీమిండియా భారీ స్కోరు నమోదు చేయడం ఖాయం.



# ఆసీస్‌కు కివీస్ షాక్

## 89 పరుగుల తేడాతో ఆసీస్ జట్టు ఓటమి

**బ్రిస్బేన్:** టి20 ప్రపంచకప్‌లో డిఫెండింగ్ ఛాంపియన్ ఆస్ట్రేలియాక్ షాక్ తగిలింది. సూపర్12 తొలిమ్యాచ్ ఓటమి షాక్ ఇచ్చింది. అన్నివిభాగాల్లో రాణించిన న్యూజిలాండ్ 89 పరుగుల తేడాతో ఆస్ట్రేలియా జట్టుపై విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్‌చేసిన కివీస్ జట్టు మూడు వికెట్ల నష్టానికి 200 పరుగులుచేయగా లక్ష్యఛేదనలో ఆసీస్ 17.1 ఓవర్లలో 111 పరుగులకే కుప్పకూలింది. గ్లెన్ మాక్స్‌వెల్ 28 టాప్‌స్కోరర్‌గా నిలిచాడు. ప్యాట్ కమిన్స్ 21, ఆరోన్‌ఫించ్‌మూడు, మిచెల్‌మార్ష్ 13, టిమ్‌డేవిడ్ 11, డేవిడ్ వార్నర్ ఐదు, మార్కస్ స్టొయినిస్ ఏడు, మిచెల్‌స్టార్క్ నాలుగుపరుగులుచేసారు. కివీస్‌బౌలర్లలో టిమ్‌సౌథీ మూడు, మిచెల్‌సాంట్నర్ మూడు,ట్రెంట్ బౌల్ట్ రెండు, ఐష్ సోధి, లాకీ ఫెర్గుసన్‌లు చెరో వికెట్‌తీసారు. ఈ విజయంతో కివీస్‌గ్రూప్‌వన్‌లో రెండు పాయింట్లతోమంచి నెట్ రన్‌రేట్‌సాధించింది. ఈమ్యాచ్‌లో కివీస్ బౌలర్లు చెలరేగిపోయారు. ఓపెనర్ ఫిన్ అలెన్ 16 బంతుల్లో ఐదుఫోర్లు మూడు సిక్స్‌లతో 42 పరుగులుచేసాడు. అలెన్ ఔట్ తర్వాత క్రీజులోకి వచ్చిన కెప్టెన్ విలియమ్సన్ 23తోకలిసి డేవిడ్‌కాన్వే 92 పరుగులుచేసారు. వీరిద్దరూ కలిసి 69 పరుగుల భాగస్వామ్యం తెచ్చారు. అయితే విలియమ్సన్‌తోపాటు గ్లెన్‌ఫిలిప్స్ 12 ఔట్ కావడంతో పరుగులవేగం తగ్గిందని భావించినా ఆల్‌రౌండర్ నీషమ్ 26 పరుగులకే నాటౌట్‌గా నిలిచాడు. 13 బంతుల్లో రెండు సిక్స్‌లు దూకుడుగా బ్యాటింగ్‌చేసాడు. దీనితో జట్టుస్కోరు 200 మార్క్‌ను తాకింది. ఆసీస్‌బౌలర్లలో హేజిల్‌వుడ్‌రెండు, జంపా ఒక వికెట్‌తీసారు.

# అఫ్ఘాన్‌పై ఇంగ్లండ్ ఘన విజయం

## ఐదు వికెట్ల తేడాతో అఫ్ఘాన్ ఓటమి



**పెర్త్:** టి20 ప్రపంచకప్‌లో భాగంగా పెర్త్‌లోజరిగిన సూపర్12 మ్యాచ్‌లో అఫ్ఘనిస్తాన్‌పై ఇంగ్లండ్ ఐదు వికెట్ల తేడాతో విజయం సాధించింది. టాస్‌గెలిచిన ఇంగ్లండ్ పీల్డింగ్ ఎంచుకుంది. బ్యాటింగ్‌కు దిగిన ఆఫ్ఘన్ ఆటగాళ్లు ఇంగ్లీష్ బౌలర్లను ఎదుర్కొనడంలో ఇబ్బందిపడ్డారు. దీనితో 19.4 ఓవర్లలో 112పరుగులకు ఆఫ్ఘన్ ఆలౌట్ అయింది. ఓపెనర్లు హజ్రతుల్లా జజాయ్, రహ్మనుల్లా గుర్బాజ్ తక్కువ పరుగులకే ఔట్ అయ్యారు. హజ్రతుల్లా జజాయ్ ఏడు పరుగులుచేయగా ఆతడిని స్టోక్స్ ఔట్‌చేసాడు. పది పరుగులుచేసిన రహ్మనుల్లా గుర్బాజ్ మార్క్‌వుడ్ బౌలింగ్‌లో పెవిలియన్‌చేరాడు. తర్వాత వచ్చిన ఇబ్రహీం జద్రాన్, ఉస్మాన్‌ఘనీ జట్టును ఆదుకునే యత్నంచేసారు. 32 బంతుల్లో ఒకసిక్స్ మూడుఫోర్లతో 32పరుగులుచేసిన జద్రాన్ సామ్‌కరన్‌బౌలింగ్‌లో మొయిన్ ఆలికి క్యాచౌట్ అయ్యాడు. తర్వాత వచ్చిన నజీబుల్లా జద్రాన్ 13పరుగులకే వెనుదిరిగాడు. కెప్టెన్ మహ్మద్‌నబీ కేవలం మూడుపరుగులేచేసి నిరాశపరిచాడు. ఉస్మాన్‌ఘనీ, అజ్మతుల్లా ఒమర్జాయ్‌తోకలిసి ఇన్నింగ్స్ చక్కబెట్టే ప్రయత్నంచేసాడు. వేగంగా ఆడేక్రమంలో ఒమర్జాయ్ ఎనిమిద ఇపరుగులకే ఔట్ అయ్యాడు. తర్వాత వచ్చిన రషీద్‌ఖాన్‌డక్‌ఔట్ అయ్యాడు. ముజీబ్ ఉర్ రెహమాన్‌కూడా డకౌట్ కావడంతో ఉస్మాన్‌ఘనీ మాత్రం కొనసాగాడు. 29 బంతుల్లో 30 పరుగులుచేసి సామ్‌కరన్ బౌలింగ్‌లో పెవిలియన్‌కు చేరాడు. తర్వాతవచ్చిన ఫారూకీ సామ్‌కరన్‌కు బౌలింగ్‌లోనే క్యాచౌట్ అయ్యాడు. 113 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన ఇంగ్లండ్ 18.1 ఓవర్లలో లక్ష్యం ఛేదించింది. ఓపెనర్లు జోస్ బట్లర్ 18 పరుగులుచేసి ఔట్ కాగా మరో ఓపెనర్ హెల్స్19 పరుగులకు పెవిలియన్‌చేరాడు. డేవిడ్‌మలాన్ 18 పరుగులుచేయగా బెన్‌స్టోక్స్ రెండు పరుగులకే పెవిలియన్‌చేరాడు. బ్రూక్‌కూడా రెండుపరుగులకే ఔట్ అయ్యాడు. లివింగ్‌స్టోన్ మొయిన్ ఆలీతోకలిసి జట్టుకు విజయం అందించాడు.

# డెన్మార్క్ ఓపెన్‌లో ముగిసిన భారత్ పోరు



**ఓడెన్స్(డెన్మార్క్):** డెన్మార్క్ ఓపెన్ బ్యాడ్మింటన్ టోర్నీలో భారత్ పోరు ముగిసింది. పురుషుల సింగిల్స్ క్వార్టర్‌ఫైనల్‌లో కామన్‌వెల్త్‌గేమ్స్ స్వర్ణపతక విజేత లక్ష్యసేన్ జపాన్‌కు చెందిన కొడాయ్ నరవోకా చేతిలో 17:21, 12:21 తేడాతో వరుససెట్లతో ఓటమి పాలయ్యాడు. ఇక పురుషుల డబుల్స్ క్వార్టర్‌ఫైనల్‌లో చిరాగ్‌శెట్టి సాత్విక్ సాయిరాజ్‌రాంకీరెడ్డిజోడీ డిఫెండింగ్ వరల్డ్ ఛాంపియన్స్ మలేషియాకు చెందినారోన్ చియా సోవేయ్‌ఇక్ చేతిలో 16:21, 19:21 తేడాతో ఓటమి పాలయి టోర్నీనుంచి నిష్క్రమించారు.వీరి ఓటమితో ఈటోర్నీలో భారత్ పోరాటం ముగిసింది. టోర్నీలో భారత షట్లర్లు హెచ్ఎస్ ప్రణయ్, కిడాంబి శ్రీకాంత్, సైనా నెహ్వాల్‌ప్రిలిమినరీ దశలో ఓటమి పాలయ్యారు.

# టిమ్‌సౌథీ అరుదైన రికార్డు

**పెర్త్:** టి20 ప్రపంచకప్‌లో న్యూజిలాండ్ బౌలర్ టిమ్ సౌథీ అరుదైన రికార్డుసాధించాడు. అంతర్జాతీయ టి20ల్లో అత్యధిక వికెట్లు తీసిన బౌలర్‌గా సౌథీ రికార్డుసాధించాడు. మ్యాచ్‌లో డేవిడ్ వార్నర్ వికెట్‌తీసి సౌథీ ఈ ఘనత నమోదుచేసాడు. ఇప్పటివరకూ 101 మ్యాచ్‌లు ఆడి 123 వికెట్లు తీసాడు. అంతకులముందు టి20ల్లో బంగ్లాదేశ్ కెప్టెన్ షకీబ్ అల్‌హసన్ పేరిట ఉంది. షకీబ్ ఇప్పటివరకూ 104 మ్యాచ్‌ల్లో 122 వికెట్లు తీసాడు. ఈమ్యాచ్‌లో మొదట బ్యాటింగ్‌చేసిన కివీస్ 201 పరుగులుచేసింది. ఈమ్యాచ్‌లో మొదట బ్యాటింగ్‌చేసిన న్యూజిలాండ్ 201 పరుగులుచేసింది. ఓపెనర్ డేవిడ్‌కాన్వే 92 పరుగులుచేసి నాటౌట్‌గా నిలిచాడు. ఫిన్ అలెన్ 16 బంతుల్లో ఐదుఫోర్లు మూడుసిక్స్‌లుసాధించాడు. న్యూజిలాండ్‌నిర్ణీత 20 ఓవర్లలో మూడు వికెట్ల నష్టానికి 200 పరుగులుచేసింది. తర్వాత ఆసీస్‌పై టిమ్‌సౌథీ సాధించిన వికెట్లు ఆసీస్ బ్యాటర్లకు దడపుట్టించాయనడంలో సందేహంలేదు.



# వాణిజ్యం

# చెన్నై, నాథ్‌ద్వారాలో జియో 5జి సేవలు

**చెన్నై, అక్టోబరు 22:** ప్రముఖ టెలికం కంపెనీ రిలయన్స్ జియో దేశంలోని మరో రెండు నగరాల్లో 5జి పైలట్ బీటా ట్రయల్ సేవలను ప్రారంభించింది. రాజస్థాన్‌లోని నథాద్వారాతో పాటు, చెన్నైలోనూ 5జి డేటా సేవలను శనివారం నుంచి అందులోకి తీసుకొచ్చినట్లు జియో చైర్మన్ ఆకాశ్ అంబానీ శనివారం తెలిపారు. అలాగే దేశంలో 5జి వైఫై సేవలను తొలి సారిగా నథా ద్వారా నుంచి ప్రారంభించారు. అంతకు ముందు ఇక్కడి శ్రీనాథ్‌జీ ఆలయాన్ని ఆయన సందర్శించారు. 5జితో కూడిన వైఫై సేవలను దేశంలో తొలిసారి నథాద్వారా నుంచి ప్రారంభి స్తున్నట్లు ఆకాశ్ అంబానీ తెలిపారు. ఇప్పటికే ఢిల్లీ, ముంబై, కోల్‌కతా, వారణాశిలో 5జి బీటా ట్రయల్స్ అందుబాటులోకి రాగా, శనివారం నుంచి చెన్నై, నథాద్వారాలో కూడా అందుబాటులోకి తీసుకొచ్చినట్లు తెలిపారు. త్వరలోనే దేశవ్యాప్తంగా జియో ట్రూ 5జి సేవలను ప్రారం



భిస్తామని వెల్లడించారు. రిలయన్స్ జియో చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన తర్వాత ఆ హోదాలో తొలి ప్రకటన ఇదే కావడం విశేషం. జియో 5జి సేవలను మరింత విస్తరించడానికి కంపెనీ, అధిక సామర్థ్యంతో 5జి మాసివ్ ఎంఐఎంఒ యాంటెనాలు, వివిధ ఫ్రీక్వెన్సీ బ్యాండ్‌లు, నోకియా బేస్ స్టేషన్లకు సపోర్ట్ ఇవ్వడానికి నోకియాతో ఒప్పందం చేసుకుంది. అలాగే దేశంలో రేడియో యాక్సెస్ నెట్‌వర్క్ విస్తరణ కోసం జియో, ఎరిక్సన్ కంపెనీతో కూడా ఒప్పందం కుదుర్చుకుంది.

# వొడాఫోన్ ఐడియాకు ఊరట

**ముంబై, అక్టోబరు 22:** రిలయన్స్ జియో ఆరంగేట్రం నుంచి వరుస కష్టనష్టాలను ఎదుర్కొని నిలబడేందుకు ప్రయత్నిస్తోంది టెలికం దిగ్గజం వొడాఫోన్ ఐడియా. వేల కోట్లు నష్టాలు వస్తున్నా వెనకడుగు వేయకుండా కంపెనీని నిలబెట్టుకునేందుకు చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా కేంద్ర ప్రభుత్వానికి చెల్లించాల్సిన బకాయిల భారాన్ని తగ్గించుకునేందుకు తాజాగా సెబి అనుమతించింది. 1.92 బిలియన్ డాలర్ల బకాయిల భారాన్ని తగ్గించుకునేందుకు అవకాశం కల్పించింది. కేంద్రానికి ఉన్న బకాయిలను ఈక్విటీగా మార్చుకునేందుకు కేపిటల్ మార్కెట్ రెగ్యులేటర్ ఆమోదం తెలిపినట్లు ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. అప్పుల ఊబిలో కూరుకుపోయిన టెలికం కంపెనీల కోసం ఒక రెస్క్యూ ప్యాకేజీని గత సంవత్సరం భారత ప్రభుత్వం ఆమోదించింది. ఇది ప్రభుత్వానికి చెల్లించాల్సిన వాయిదా వేసిన సర్దుబాటు చేయబడిన స్థూల ఆదాయంపై వడ్డీని ఈక్విటీగా మార్చడానికి వీలు కల్పించింది. ఈ ప్యాకేజ్ దివాళా అంచున ఉన్న వొడాఫోన్ ఐడియా కంపెనీకి బెయిలౌట్‌గా భావించవచ్చు. కేంద్ర ప్రభుత్వం ఫైనాన్షియల్ ఇన్వెస్టర్‌గా రావాలన్న ప్రతిపాదనను సెబి ఆమోదం పొందింది. ఈ విషయం టెలికం మంత్రిత్వ శాఖకు తెలియజేయబడింది. ఈ కన్వర్షన్ తర్వాత వొడాఫోన్‌లో ప్రభుత్వ వాటా 30శాతం కంటే ఎక్కువగా ఉండనుంది. కంపెనీలో కేంద్ర ప్రభుత్వం అతిపెద్ద వాటా దారుగా అవతరించనుంది. కంపెనీ తిరిగి గాడిన పడిన తర్వాత ప్రభుత్వం తన వాటాలను విక్రయిస్తుందని ఒక అధికారి వెల్లడించారు. ప్రభుత్వ నిర్ణయానికి అనుమతి లభించడంతో వొడాఫోన్ ఐడియా ఇన్వెస్టర్లలో కొత్త ఉత్సాహం నెలకొంది. చాలా మంది రిటైలర్లు ఈ పెన్నీ స్టాక్‌లో భారీగా పెట్టుబడులు పెట్టారు. అయితే కంపెనీని కాపాడేందుకు కేంద్రం సహకరించడంతో వారి పెట్టుబడి విలువ రానున్న కాలంలో మరింత పెరుగుతుందని వారు భావిస్తున్నారు.



# బిగాస్ నుండి డి15 ఎలక్ట్రిక్ స్కూటర్

**ముంబై, అక్టోబరు 22:** బిగాస్ నుంచి డి15 ఎలక్ట్రిక్‌స్కూటర్‌ను మార్కెట్లోకి తీసుకు వచ్చింది. సుదూర ప్రయాణానికి ఇది సరైనదిగా కంపెనీ చెబుతోంది. బిజి డి15 యొక్క ప్రతి భాగం 100శాతం భారతదేశం కోసం తయారు చేయబడింది. ఇది మా మొదటి ఇన్ సెగ్మెంట్ అని, 16 అంగుళాల పెద్దఅలాయ్ వీల్స్, 115 కిలోమీటర్ల రేంజ్, విశాలమైన 77 సెంటీ మీటర్ల సీట్, 20 బ్యాటరీ సేఫ్టీ ఫీచర్లు మరియు అదనపు కంఫర్ట్, సెఫ్టీ కొరకు ఇండస్ట్రీ లీడింగ్ గ్రౌండ్ క్లియరెన్స్‌తో పాటుగా, అదనంగా కోల్ ఓవర్ సెన్సార్, డిస్టెన్స్ టు ఎంప్టీ, సైడ్ స్టాండ్ సెన్సార్, లింప్ హోమ్ ఫీచర్‌లు వంటి ఈ స్కూటర్‌లో ఉన్నాయని కంపెనీ వెల్లడించింది.

# ఫండ్స్‌కు రిటైల్ ఇన్వెస్టర్ల మద్దతు

**న్యూఢిల్లీ, అక్టోబరు 22:** మ్యూచువల్ ఫండ్స్ పథకా ల్లో సిస్టమ్యాటిక్ ఇన్వెస్ట్ మెంట్ ప్లాన్ (సిప్) రూపంలో పెట్టుబడులు పెట్టే విషయంలో రిటైల్ ఇన్వెస్టర్లు ఎంతో పరిణతి చూపిస్తున్నారు. ఇటీవలి కాలంలో మార్కెట్లలో అస్థిరతలతో సంబంధం లేకుండా ప్రతి నెలా నికర సిప్ పెట్టుబడులు క్రమంగా పెరుగుతూ ఉండడం దీన్నే సూచిస్తోంది. గత నాలుగు నెలలుగా నెలవారీ సిప్ పెట్టుబడుల రాక రూ.12వేల కోట్లకుపైనే నమోదవుతోంది. ఆగస్టులో సిప్ పెట్టుబడులు అత్యధికంగా రూ.12,693 కోట్లకు చేరాయి. ఒక నెలలో ఇదే గరిష్ట సిప్ పెట్టుబడులు ఇవి. ఈ యేడాది మే నెలకు రూ.12,286 కోట్లు, జూన్‌లో రూ.12,276 కోట్లు, జులైలో రూ.12,140 కోట్ల చొప్పున సిప్ ద్వారా మ్యూచువల్ ఫండ్స్ పథకాల్లో పెట్టుబడులు వచ్చాయి. ఈ యేడాది ఏప్రిల్‌లో వచ్చిన పెట్టుబడులు రూ.11,863 కోట్లుగా ఉన్నాయి. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మొదటి ఐదు నెలల్లో సిప్ పెట్టుబడులు రూ.61,258 కోట్లకు చేరాయి. ఇక గత ఆర్థిక సంవత్సరం మొత్తం మీద సిప్ పెట్టుబడులు రూ.1.24 లక్షల కోట్లుగా ఉన్నాయి. సిప్ ద్వారా ప్రతి నెలా పెట్టుబడులు పెట్టడంవల్ల మార్కెట్ల ర్యాలీల్లో పాల్గొనొచ్చు. అదే సమయంలో మార్కెట్లలో కరెక్షన్ సమయంలోనూ కొనుగోలుకు అవకాశం లభిస్తుంది. ఏకమొత్తంలో పెట్టుబడికి ఈ వెసులుబాటు ఉండదు. అందుకని సిప్ రూట్‌లో పెట్టుబడుల వల్ల దీర్ఘకాలంలో అస్థిరతలను సులభంగా అధిగమించి రాబడులు పొందేందుకు వీలుంటుంది. ఈ వెసులుబాటే సిప్‌కు ఆదరణ పెంచుతోంది. వేతన జీవులు ప్రతినెలా క్రమం తప్పకుండా సిప్ పెట్టుబడులకు ప్రాధాన్యం ఇస్తున్నారు. సిప్ అన్నది పొదుపు అలవాటును ప్రోత్సహిస్తుందని నిపుణులు చెబుతున్నారు. మొత్తం మ్యూచువల్ ఫండ్స్ సంస్థల నిర్వహణలోని సిప్ ఆస్తులు 2022 మార్చి చివరికి రూ.5.76 లక్షల కోట్లుగా ఉంటే, ఆగస్టు చివరికి రూ.6.4 లక్షల కోట్లకు వృద్ధి చెందాయి. వార్షికంగా సిప్ ఆస్తులు 30శాతం మేర పెరిగాయి. మ్యూచువల్ ఫండ్స్ సంస్థల నిర్వహణ ఆస్తుల వృద్ధి కంటే ఇది రెండు రెట్లు అధికంగా ఉంది. మ్యూచువల్ ఫండ్స్‌సంస్థల వద్ద నమోదైన మొత్తం సిప్ ఖాతాలు ఆగస్టు చివరికి 5.71 కోట్లుగా ఉన్నాయి. మ్యూచువల్ ఫండ్స్‌సంస్థలు ప్రధానంగా సిప్ పెట్టుబడులపైనే ఆధారపడి ఉన్నాయంటే అతిశయోక్తి కాదు. ఎందుకంటే 43 మ్యూచువల్ ఫండ్స్ సంస్థలు ఉమ్మడిగా ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మొదటి ఐదు నెలల్లో రూ.64,935 కోట్ల ఈక్విటీ పెట్టుబడులను ఆకర్షించగా, ఇందులో రూ.61,258 కోట్లు సిప్ రూపంలో రావడం దీన్నే తెలియచేస్తోంది., వచ్చే 18-24 నెలల్లో సిప్ ద్వారా ప్రతినెలా వచ్చే పెట్టుబడులు 20 వేల కోట్ల రూపాయలకు చేరతాయని భావిస్తున్నట్లు మార్కెట్ నిపుణులు వెల్లడించారు.



# అదానీ రూ.82 వేల కోట్ల రుణ సమీకరణ !

**న్యూఢిల్లీ, అక్టోబరు 22:** ఆసియా కుబేరుడు గౌతమ్ అదానీ నేతృత్వంలోని అదానీ గ్రూప్ వచ్చేయేడాది కాలంలో 10 బిలియన్ డాలర్ల కొత్త రుణాలు తీసుకునే యోచనలో ఉన్నట్లు తెలిసింది. ఇప్పటికే తీసుకున్న అప్పులను తిరిగి చెల్లించడంతో పాటు కొత్త ప్రాజెక్టులకు కావాల్సిన నిధులకు వీటిని ఉపయోగించుకోనున్నట్లు తెలుస్తోంది. విదేశీ కరెన్సీ రుణం, గ్రీన్‌బాండ్ల ద్వారా కొత్త రుణాలను సమీకరించనున్నట్లు విశ్వసనీయ వర్గాలను ఉటంకిస్తూ బ్లూమ్‌బర్గ్ తెలిపింది. 10 బిలియన్ డాలర్లలో 6 బిలియన్ డాలర్లకు ఇప్పటికే ఉన్న రుణాలను పునర్వ్యవస్థీకరించేందుకు అదానీ గ్రూప్ ఉపయోగించుకోనుంది. ఫలితంగా ప్రస్తుతం ఉన్న అధిక వడ్డీ రుణాలన్నీ తీరిపోతాయి. కొత్తగా తీసుకోబోయే రుణాలు తక్కువ వడ్డీరేటుకే సమకూర్చుకోనున్నట్లు సమాచారం. దీంతో సంస్థకు వాయిదాల చెల్లింపుల భారం తగ్గనుంది. మార్కెట్ పరిస్థితులకు అనుగుణంగా రుణ సమీకరణలో మార్పులు ఉండొచ్చని సమాచారం. మిగిలిన నాలుగు బిలియన్‌డాలర్లను కంపెనీ విస్తరణ, కొనుగోళ్లకు వినియోగించనున్నారు. సంస్థ ఇప్పటికే కొన్ని కంపెనీల నుంచి ఈక్విటీ పెట్టుబడులు సమీకరణకు ఒప్పందం కుదుర్చుకొంది.

# రికార్డుస్థాయిలో బైక్‌లు, కార్ల విక్రయాలు !

**న్యూఢిల్లీ, అక్టోబరు 22:** దీపావళి సందర్భంగా జరుపుకునే ధనత్రయోదశికి బైక్‌లు, కార్ల విక్రయాలు రికార్డుస్థాయిలో జరుగుతాయని ఆటోమొబైల్ డీలర్లు అంచనా వేస్తున్నారు. కరోనా మహమ్మారి తగ్గిన తర్వాత కొనుగోళ్లు పూర్తిస్థాయిలో పుంజుకున్నాయి. గతేడాదితో పోలిస్తే ఈ పండుగ సీజన్‌లో రిటైల్‌విక్రయాల్లో కనీసం 40శాతం వృద్ధిని అంచనా వేస్తున్నట్లు ఫెడరేషన్ ఆఫ్ ఆటోమొబైల్ డీలర్స్ అసోసియేషన్ (ఎఫ్ఎడిఎ) ప్రెసిడెంట్ మనీష్ రాజ్ సింఘానియా తెలిపారు. పట్టణ, సెమీ అర్బన్, గ్రామీణ ప్రాంతాల నుంచి వస్తున్న బలమైన డిమాండ్‌తో ద్విచక్ర వాహన విభాగంలో అమ్మకాలు పెరిగాయని తెలిపారు. దేశవ్యాప్తంగా ఇప్పటి వరకు కస్టమర్ల నుంచి 7-8 లక్షల యూనిట్ల బుకింగ్‌లు వచ్చాయి. ఈ పండుగ సీజన్‌లో దాదాపు 2 లక్షల వాహనాల యూనిట్లు రిటైల్ అవుతాయని ఎఫ్ఎడిఎ అంచనా వేస్తున్నట్లు సింఘానియా తెలిపారు. దేశవ్యాప్తంగా ఆటోమొబైల్ రిటైల్ అమ్మకాలు సెప్టెంబర్‌లో 11 శాతం పెరిగాయి. ప్యాసింజర్ వాహనాల టోకు అమ్మకాలు యేడాది క్రితంతో పోలిస్తే గత యేడాది 92శాతం పెరిగి 3,07,389 యూనిట్లకు చేరుకున్నాయి.



# సిఎల్ఎస్ఎస్ కస్టమర్ల సంఖ్య 3.13 లక్షలు



**ముంబై, అక్టోబరు 22:** క్రెడిట్ లింక్డ్ సబ్సిడీ స్కీమ్ (సిఎల్ఎస్ఎస్) వినియోగదార్ల సంఖ్య 3.13 లక్షలు దాటిందని గృహ రుణ రంగ సంస్థ హెచ్‌డిఎఫ్‌సి ప్రకటించింది. ప్రధాన మంత్రి అవాస యోజన (పిఎంఎవై) పథకం ప్రారంభమైన నాటి నుంచి ఇప్పటి వరకు సిఎల్ఎస్ఎస్ కస్టమర్లు 67వేల కోట్ల రూపాయల రుణాలను అందుకున్నట్లు సంస్థ ఎండి రేణు సూద్ కర్నాడ్ వెల్లడించారు. ప్రభుత్వం ఈ పథకం కింద సబ్సిడీ రూపంలో 48,250 కోట్ల రూపాయలు సమకూర్చింది. ఇందులో హెచ్‌డిఎఫ్‌సి కస్టమర్లు 15శాతానికిపైగా వాటాతో రూ.7,200 కోట్లు అందుకున్నారు. 92 శాతానికిపైగా కొత్త రుణ దరఖాస్తులు డిజిటల్ మార్గాల ద్వారా వచ్చాయి. మహమ్మారికి ముందు ఇది 20శాతం కంటే తక్కువగా ఉంది. గుజరాత్ నుంచి అత్యధిక వినియోగదార్లు ఉన్నారు. సిఎల్ఎస్ఎస్ కింద ఉత్తమ పనితీరు కనబర్చిన గృహ రుణ సంస్థగా అవార్డు పొందాం అని వివరించారు.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.